సాహితీ గత వారం సాహిత్యంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

2-9-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 213, పేజీలు : 10+4 వెల : 6.50

విశ్వాస పరీక్షలో నెగ్గిన కేజ్రీవాల్
5లో

వాణిజ్య ఎల్పీజి ధర తగ్గింపు

# ఆర్థిక వనరుల వృద్ధికి చర్యలు

- రాష్ట్రంలో ఎర్రచందనం విక్రయానికి అన్నిరకాల అనుమతులు
- అక్టోబరు- మార్చి నెలల మధ్య 2640 మెట్రిక్ టన్నుల విక్రయానికి ప్రణాళిక సిద్ధం
- వ్యూహాత్మకంగా నాటు సారా తయారీని నియంత్రించాలి
- వారికి ప్రత్యామ్నాయం స్వయం ఉపాధికల్పించాలి: సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ,అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని వేగవంతంగా నడిపేందుకు ఆర్థిక వనరుల వృద్ధి చేసుకోవాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో గురువారం ఆదాయపరంగా వివిధ శాఖలు,వాటి లక్ష్యాలను సమీక్షించారు. రాష్ట్రంలో ఎర్రచందనం విక్రయానికి అన్నిరకాల అనుమతులు వచ్చినందున అక్టోబరు- మార్చి నెలల మధ్య 2640 మెట్రిక్ టన్నుల విక్రయానికి సిద్దం చేసిన ప్రణాళికను పకడ్బందిగా అమలు చేయాలన్నారు. ఆదాయ వనరుల అభివృద్ధిలో లీకేజీలు లేకుండా,పారదర్శక విధానాలు అమలు చేయాలన్నారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్,రవాణా, భూగర్భ గనులు, అటవీ తదితర శాఖల అధికారులనుంచి ఈసమావేశంలో సిఎం జగన్ సమాచారాన్ని తీసుకున్నారు. ఆదాయ వృద్ధికి సంబంధించి అధికారులు పలు కీలకాదేశాలు జారీ చేసారు. ప్రొపెషనలిజం ద్వారా ఆదాయాలు వృద్ధి చేసుకోవాలన్నారు. ప్రభుత్వానికి రెవెన్యూ విషయంలో అధికారులు స్పష్టత వ్యవహరించాలన్నారు. ఆయా వనరుల నుంచి ఆదాయాన్ని వృద్ధి చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఆర్థికపరమైన ఇబ్బందులు అడ్డంకులు కాకుండా ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. మైనింగ్ శాఖకు సంబంధించి అన్ని రకాల అనుమతుల పొంది, లైసెన్స్‌లు తీసుకున్న వారు గనులు నిర్వహిస్తున్నారా లేదా అన్నది పరిశీలన చేయాలన్నారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని కలెక్టర్‌తో కలిసి లైసెన్స్ పొందిన చోట ఆపరేషన్స్ ఉండే విధంగా చూడాలన్నారు.

రాష్ట్రంలో మద్యం వినియోగం బాగా తగ్గిందన్నారు. 2018-19 పోలిస్తే లిక్కర్ అమ్మకాలు 384.31 లక్షల కేసులు కాగా, ఇప్పుడు 2021-22లో 278.5లక్షలకు తగ్గిందన్నారు. 2018-19లో బీరు అమ్మకాలు 227.10లక్షలు కేసులు కాగా,2021-22లో 82.6లక్షల కేసులకు తగ్గిందన్నారు. అధికారులందించిన సమాచారాన్ని అనుసరించే ఈ వివరాలను వెల్లడిచేస్తున్నట్లు తెలిపారు. బెల్టుషాపులు ఎత్తివేయడం, ధరలు విపరీతంగా పెంచడంతో వినియోగాన్ని బాగా నియంత్రించామన్నారు. గడిచిన ఆరునెలల అక్రమ మద్యం తయారీ, రవాణా, గంజాయిలకు సంబంధించి మొత్తంగా 20,127 కేసులు నమోదు చేసామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు.ఈ సందర్భంలో సీఎం జగన్ మాట్లాడుతూ నాటు సారాను వ్యూహత్మకంగా నియంత్రించాలన్నారు. నాటు సారా తయారీలో ఉన్న కుటుంబాలను ఆ విధానం నుంచి బయటపడేయాల న్నారు. ఆయా కుటుంబపరిస్థితులు మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.స్వయం ఉపాధి పెంచి,వారికి గౌరవ ప్రదమైన ఆదాయాలు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అక్టోబరు 2 నాటికి తొలివిడుతగా గ్రామాల్లో శాశ్వత భూహక్కు, భూరక్ష పత్రాలతో పాటు సంబంధిత సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటికే ≫7

## బస్‌స్టేషన్ల అభివృద్ధికి రూ. 100 కోట్లు



దసరాకు 4 వేల ప్రత్యేక బస్సులు

కార్గో ద్వారా రూ.122 కోట్ల ఆదాయం

డిసెంబర్ చివరకు కొత్తగా 1000 అద్దె బస్సులు

నూతనంగా జనతా గ్యారేజ్ పథకం

ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. సెప్టెంబర్ 1. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికుల మరియు వినియోగదారుల మన్ననలు పొందుతూ ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు అన్నారు. గురువారం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎండి తిరుమలరావు మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 72 శాతం ఓ.ఆర్ నమోదు అయిందన్నారు. 2021-22 సంవత్సరంలో కార్గో ద్వారా ఆర్టీసీకి రూ.122 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. 22-23 సంవత్సరంలో అధిక ఆదాయం సంపాదించుటకు కార్గో ప్రచార మాసోత్సవాలు నిర్వహించి 1,79,869 డోర్ డెలివరీలు బుకింగ్ చేయడం జరిగిందన్నారు. ప్రయాణికుల అభిరుచికి తగ్గట్టుగా కొత్త బస్సులను ప్రవేశపెట్టే యోచనలో భాగంగా 998 అద్దె బస్సులకు టెండర్లును కూడా ఆహ్వానించడం జరిగిందన్నారు. డిసెంబర్ నెలాఖరు లోపు మొత్తం 1000 కొత్త అద్దె బస్సులు తీసుకొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ≫7



సిఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న ఎస్ఎల్‌బీసీ ఛైర్మన్ నవనీత్‌కుమార్

## సిఎం జగన్‌తో ఎస్ఎల్‌బిసి ఛైర్మన్ భేటీ

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర స్ధాయి బ్యాంకర్లు కమిటీ (ఎస్ఎల్‌బీసీ)కి నూతన ఛైర్మన్ నవనీత్ కుమార్ గురువారం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఇటీవలే ఎస్ఎల్‌బీసీ ఛైర్మన్‌గా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్‌గా ఉన్న నవనీత్‌కుమార్ ఎన్నియ్యారు.సిఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో నవనీత్ కలుసుకున్నారు. నూతనంగా ఛైర్మన్ బాధ్యతలను చేపట్టినందుకు నవనీత్‌ను సిఎం జగన్ అభినందించారు. ఎస్ఎల్ బీసీ రాష్ట్రానికి వివిధ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఇస్తున్న సహకారం పట్ల సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళిక తయారీ, వ్యవసాయం సహా ఇతర రంగాలకు రుణాల విడుదలకు సంబంధించి ఎస్ఎల్‌బీసీ కీలక భూమిక పోషిస్తున్నది,మొత్తంగా రాష్ట్రాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎస్ఎల్‌బీసీ ఛైర్మన్‌గా ఎన్నికైన నవనీత్ నుంచి పూర్తి సహకారం లభిస్తోందన్న ఆకాంక్షను సీఎం జగన్ వ్యక్తం చేసారు.

## పక్కా ఇళ్లకు దిక్కు లేదా?



అన్నమయ్య ప్రాజెక్టు వరదబాధిత గ్రామం పులపత్తూరులో నిలిచిపోయిన పక్కా ఇళ్ల నిర్మాణం

అన్నమయ్య ప్రాజెక్టు వరదబాధిత గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం బంద్

ప్రత్యేక జిఓ జారీ చేసి 4 నెలలు

నిధుల మంజూరుకు ఇంకెన్ని నెలలో?

చేతులెత్తేసిన జిల్లా అధికార యంత్రాంగం

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ గత యేడాది నవంబరు 19న వచ్చిన భారీ వరదలతో కొట్టుకుపోయింది. వరద భీభత్సానికి మండలంలోని పులపత్తూరు, తొగురుపేట, రామచంద్రాపురం గ్రామాల్లో 448 ఇళ్లు నామరూపాలు లేకుండా పోయాయి. ఇదేనెలలో సిఎం వరదబాధిత గ్రామాల్లో పర్యటించి రెండు నెలల్లో పరిస్థితులను చక్కదిద్దుతామని హామీ ఇచ్చారు. దీంతో వరదబాధిత గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకొన్నారు. అయితే పక్కాఇళ్లు నిర్మించేందుకు ఆయా గ్రామాల్లో ఎంపిక చేసిన స్థలం కొండ ప్రాంతం కావడంతో ప్రభుత్వం ఇచ్చే 1.85 లక్షల సొమ్ము సరిపోదని కడప ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలు సిఎంను కలిసి వివరించారు. వరదబాధిత గ్రామాల ప్రజలను ప్రత్యేకంగా పరిగణించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుర్ఘటన జరిగిన ఐదు నెలల తర్వాత ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ఐదు సెంట్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఒక్కో బాధితునికి ఇళ్లు నిర్మించేందుకు 5 లక్షల సొమ్ము మంజూరు చేస్తూ ఈ యేడాది ఏప్రిల్ 13న ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరి అజయ్‌జైన్ జిఓ ఆర్‌టి నంబరు 21న జారీ చేశారు. ప్రభుత్వమే ఇళ్లు నిర్మిస్తుందని వరదబాధితులు భావించారు.

అయితే గృహనిర్మాణశాఖ చేతులెత్తడంతో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఓ కాంట్రాక్టర్‌ను బతిమలాడి పనులు అప్పగించారు. ఈ మేరకు జులై నెలలో పులపత్తూరు దళితవాడలో 100 ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టారు. పునాదుల వరకు పనులు చేశారు. అయితే ఒక్క పైసా కూడ నిధులు విడుదల కాకపోవడంతో పనులు చేసిన కాంట్రాక్టర్ కూడ చేతులెత్తారు. దీంతో పక్కాఇళ్ల నిర్మాణం నిలిచిపోయింది. కాంట్రాక్టర్ నిధులు మంజూరు చేసేంతవరకు పనులు చేయలేనని వరద బాధితులకు తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లు జిల్లా కలెక్టర్ గిరీషా దృష్టికి, సిఎంఒ దృష్టికి తీసుకెళ్లారు. అయినా కూడ ప్రయోజనం లేకపోవడంతో లబోదిబోమంటున్నారు. నిధులు విడుదల కాకపోవడానికి ప్రధాన కారణంగా గృహనిర్మాణశాఖ మంజూరు చేస్తున్న ఇళ్లకు 1.85లక్షలు మంజూరవుతోంది. ఈనిధులను విడతలవారిగా చెల్లించేలా సాఫ్ట్‌వేర్ ఏర్పాటుచేసిఉన్నారు. అయితే ప్రభుత్వంయూనిట్ కాస్ట్ ≫2



గురువారం వేల్పుల గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న సిఎం జగన్

## ఆదర్శం.. వేల్పుల సచివాలయం

ప్రారంభించిన సిఎం జగన్

జాతిపిత, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ

**పులివెందుల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** వేల్పుల గ్రామంలో అధునాత హంగులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయం రాష్ట్రానికే స్ఫూర్తిదాయకంగా నిలిచిందని సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం కడప నుండి రోడ్డు మార్గాన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాయంత్రం వేల్పులకు చేరుకున్నారు. వేల్పుల సచివాలయం వద్ద కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, వేముల జడ్పీటీసీ సభ్యుడు బయపురెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు సిఎం జగన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ రూ.3.22 కోట్ల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా ≫2




గేట్లు ఎత్తడంతో నీటి పరవళ్ల దృశ్యం

## 18 గేట్ల ద్వారా కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ జలాశయానికి నీటి వరద కొనసాగుతుండడంతో శుక్రవారం 18 గేట్ల ద్వారా 1,58,796 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణ డెల్టాకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను 589.60 అడుగులుగా ఉంది. టీంఎంసిలలో 310.8498 లకు సమానం కుడికాలువకు 7,371 క్యూసెక్కులు ఎడమ కాల్వకు 6,634 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,602 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి 1800 వరద కాలువ ద్వారా 400 వ క్యూసెక్కులు నీరు విడుదల అవుతుంది. పూర్తి నీటి విడుదల 2,07,613 క్యూసెక్కులుగా ఉంది

## 'అనంత' ఎస్పీ పక్కీరప్పపై ఎస్సీ, ఎస్టీ కేసు



మీడియాతో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు

విచారణకు వచ్చిన పలమనేరు డిఎస్పీ గంగయ్య

ఆగస్టు 24న సర్వీస్ నుంచి డిస్మిస్ అయిన ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్

ప్రకాష్ ఆరోపణలు అవాస్తవమన్న అడిషనల్ ఎఆర్ ఎస్పీ హనుమంతు

**అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్ (ఎఆర్‌పిసి 980) ఏకంగా అనంతపురం ఎస్పి పక్కీరప్ప, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎ.హనుమంతులపై ఎస్సీ, అనంతపురం సిసిఆర్ డిఎస్పీ ఎస్. మహబూబ్ బాషాపై అనంతపురం 2 టౌన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం చర్చనీయాంశమైంది. టూటౌన్ పోలీసులు ఆ కేసును నమోదు చేసిన నేపథ్యంలో ఏఆర్ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసేందుకు చిత్తూరు జిల్లా పలమనేరు డిఎస్పీ సిఎం గంగయ్యను నియమిస్తూ అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. డిఐజి ఆదేశాల మేరకు విచారణ అధికారిగా డిఎస్పీ గంగయ్య గురువారం అనంతపురంకు వచ్చి విచారణ చేయడం, విలేకర్లతో మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.


ఇదే సమయంలో అనంతపురం జిల్లా అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి అనంతపురం ఏఆర్ కానిస్టేబుల్ ఎ.ప్రకాష్‌పై మొదటి నుంచి వివాదాస్పందంగా ఉన్నాడని, పలు కేసులు ఉన్నాయని పూర్తి వివరాలు వెల్లడించారు. వివిధ స్టేషన్లలో క్రైం నెంబర్లతో సహా కేసు నమోదు వివరాలను పలు సందర్భాలలో సస్పెండ్ చేసిన సంఘటనలను అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు ప్రకాష్‌కు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించారు. దాదాపు 10 కేసులతోపాటు శాఖాపరమైన చర్యలను పరిశీలించిన తర్వాత ఈ సంవత్సరం ఆగస్టు 24వ తేదిన ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్‌ను సర్వీసు నుంచి డిస్మిస్ చేస్తూ జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఎంక్వైరీ రిపోర్టులన్నీ పక్కాగా ఉన్నాయని, డిస్మిస్ అయిన ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాస్ ఫిర్యాదులో వాస్తవం లేదని అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు స్పష్టంచేస్తున్నాడు. ఏది ఏమైనా ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్‌ను సర్వీస్ నుంచి డిస్మిస్‌కు గురికావడం, ఈ సంఘటన జరిగిన వారం రోజుల్లోనే ఏఆర్ కానిస్టేబుల్ ఎస్పీ, అడిషనల్ ఎస్పీ ≫7



మృతిచెందిన తల్లి, ఇద్దరు చిన్నారులు (ఫైల్)

## ఇద్దరు చిన్నారులతో కలిసి తల్లి ఆత్మహత్య

**వింజమూరు(నెల్లూరు), సెప్టెంబర్1, ప్రభాత వార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని వింజమూరు పంచాయతీ పరిధిలోని జైభీం నగర్‌లో నివాసముంటున్న ఒక వివాహిత తన ఇద్దరు పిల్లలతో కలిసి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాదం వెంకట్రావ్ సుమారు 12సంవత్సరాల క్రితం చెర్లోయడవల్లికి చెందిన డోలా నర్సింహులు-సరస్వతిల చిన్న కుమార్తెను డోలా గీతను ఇచ్చి వివాహం చేశారు. కొద్దిరోజులు సజావుగా సాగినవారి సంసారం చిన్నపాటి మనస్పర్ధలతో గత కొన్ని నెలలుగా కాపురంలో ఒడిదుడుకులు ఉండడంతో గీత అన్నదమ్ములు, బంధువులు సర్దిచెప్పి సంసారం చేసుకోమన్నారు. గత నెలలోకూడా గీత తన కుటుంబ ≫2



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.83 కోట్లు |
| మరణాలు | 64.96 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 7946 |
| మరణాలు | 37 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 159 |
| మృతులు | 0 |

## సోవియట్ సంస్కరణల రూపశిల్పి మిఖాయిల్ గోర్బచెవ్ కన్నుమూత
5లో



కేంద్రమంత్రి పీయూష్ గోయల్ నివాసంలో గణపతి పూజలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఫ్రంట్ నాయకత్వంపై ఎన్నికలలో నిర్ణయం

## బీహార్‌లో తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు1:** కేంద్రంలోని బిజెపి సర్కార్‌ను సాగనం పాల్సి ఉందని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. బిహార్ పర్యటనలో భాగంగా పట్నాలో సిఎం నితీశ్‌కుమార్‌తో కలిసి కెసిఆర్ మీడియాతో మాట్లాడారు.8 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశం పూర్తిగా నష్టపోయిందని విమర్శించారు. భారత్ ఏ రంగంలోనూ ప్రగతి సాధించలేదని... డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దారుణంగా పతనమైంద న్నారు. రూపాయి విలువ ఈ స్థాయిలో ఎన్నడూ పతనం కాలేదని చెప్పారు. దేశంలోని రైతులు, పేదలు, మహిళలు... ఇలా ఏ ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వం చేసేందేమీ లేదన్నారు. 'దేశంలోని నదుల్లో 70వేల టిఎంసీల నీరు అందుబాటులో ఉందని, సమృద్ధిగా జలాలు ఉన్నా జల యుద్ధాలు అగడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, ధరలు పెరిగి పేదల ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. దేశంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని, దేశ ప్రజలకు కనీసం తాగునీళ్లు ఇవ్వడం లేదన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోనూ తాగునీరు, విద్యుత్ సమస్యను పరిష్కరించలేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల హామీ ఏమైందన్నారు. సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, దేశంలో వనరులు సమృద్ధిగా ఉన్నా... వినియోగించు కోవడం లేదన్నారు. బేటీబచావో... బేటీ పడావో... నినాదం ఉన్నా.... అత్యాచారాలు ఆగడం లేదన్నారు. దేశాన్ని ఏం చేయాలనుకుంటు న్నారు? అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం మంచి చేస్తే రైతులు ఎందుకు ఉద్యమిస్తారు? మంచి దేశాన్ని నాశనం చేస్తున్నారని దుయ్య బట్టారు. బిజెపి వ్యతిరేక శక్తులు ఏకం కావాలని, రొటీన్ ప్రభుత్వాలు వద్దని, భారత్‌ను మార్చే ప్రభుత్వం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో దేశం తీవ్రంగా నష్టపోయిందని,అబద్దాలతో పాలన సాగిస్తున్నారని,విపక్షాలను ఏకం చేసే విషయమై నీతీశ్‌తో చర్చించానని, విద్వేషాలు సృష్టించే శక్తులు దేశానికి క్షేమకరం కాదన్నారు. చైనాతో పోలిస్తే, మనం ఎక్కడ ఉన్నాం,విద్వేషం పెరిగితే దేశానికి నష్టమని చెప్పారు. ప్రతిష్ఠాత్మక సంస్థ ఎల్ఐసీని ప్రైవేటీకరణచేస్తారా? రైల్వే ఎయిర్‌పోర్టులు... ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తున్నారని రైతుల ఆదాయం రెట్టింపుచేస్తామన్నారు...చేశారా?నితీశ్‌కూడా బిజెపి ముక్త్ భారత్ కోరుకుంటున్నారు'అని చెప్పారు. బిజెపికి వ్యతిరేకంగాఅందరం ఏక తాటిపై ఉన్నామని, ఎవరు నాయకత్వం వహిస్తా రనేది ఎన్నికల వేళ నిర్ణయిస్తామని,విస్తృత చర్చల ద్వారా నాయకత్వంపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

# దిక్కు లేదా?

≫ 5 లక్షలు చేయడంతో సాఫ్ట్‌వేర్ మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రక్రియ జరిగేందుకు ఎంతకాలం పడుతుందో తెలియని పరిస్థితి ఏర్ప డింది. ఉన్నతస్థాయి అధికారులతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ పలుమార్లు చర్చించినట్లు తెలుస్తోంది. అయినా కూడ సమస్య పరిష్కారం కాలేదు. ఇంతలోపే పులపత్తూరులోని మరో లేఅవుట్ బాధితులు, తొగురుపేట, రామచంద్రాపురం బాధి తులు కూడ రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డిని కలిసి తమగోడును వెలిబుచ్చారు. సమస్యను ఎమ్మెల్యే మేడా దృష్టికి కూడ తీసుకుపోయామని గృహనిర్మాణశాఖకు ఆదేశాలు వచ్చేంతవరకు ఆగాలని కోరారు. తమ గ్రామాల్లో అసలు పనులే ప్రారంభించలేదని చెప్పారు. నిధులు కేటాయించే తవరకు ఓపిక పట్టాలని ఆర్‌డిఒ సర్దిచెప్పారు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రస్తుతం కడప జిల్లా పర్యటనకు వచ్చి ఉన్నారు. ఆర్థికశాఖ క్లియరెన్స్ కూడ ఇంకా లభిం చలేదనితెలుస్తోంది.

# ఇటలీలో సోనియా తల్లి కన్నుమూత



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ తల్లి పావోలా మైయినో ఇటలీలోని ఆమె స్వగృహంలోనే కన్నుమూసారు. గత శని వారం రోజునే తుదిశ్వాస విడిచిన ఆమెకు మంగళవారం అంత్యక్రియలునిర్వహించారు. గతనెల 23వ తేదీనే సోనియా ఇటలీకి వెళ్లి అస్వస్థతతో ఉన్న తన తల్లిని పరిమారించారు. ప్రస్తుతం 90వ ఏట ప్రవేశించిన సోనియా తల్లి గత కొంతకాలంగా వయోభారంతో వృద్ధాప్య సమస్యలతో సతమతం అవుతున్నారు. విదేశాలకు వెళ్లిన సోనియా ఆమెకుమారుడు రాహుల్; కుమార్తెప్రియాంకగాంధీ వాద్రాలుకూడా తమ అమ్మమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.




గురువారం న్యూఢిల్లీలో 'స్మార్ట్ సొల్యూషన్స్' అవార్డును బహూకరిస్తున్న కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ

# సచివాలయం

≫ కేంద్రం, డిజిటల్ లైబ్రరీ, వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం, పోస్టాఫీసు, బస్‌షెల్టర్, వెయిటింగ్‌హాల్, ఓవర్‌హెడ్ ట్యాంకు, కమ్యూనిటీ టాయిలెట్స్ భవనం, తదితర వాటికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ భవనాలతో పాటు సచివాలయ ఆవరణలో అత్యంత నాణ్యతతో జీవకళ ఉట్టిపడేలా జాతిపిత మహాత్మాగాంధీ, మహానేత దివంగత వైఎస్‌ఆర్ విగ్రహాలను సిఎం జగన్ ఆవిష్కరించారు. పూలు చల్లి నివాళులర్పించారు. నూతన కార్యాలయాల్లో ఉన్న ఫర్నీచర్ ఏర్పాటు, ఇతర సదుపాయాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న సిబ్బంది సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఫోటోలు దిగారు. డిజిటల్ లైబ్రరీలోని రిజిష్టరులో సిఎం జగన్ సంతకం చేశారు. అక్కడ ఉన్న నాయకులు, ప్రజలను సిఎం జగన్ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉషారాణి, సర్పంచి నిర్మల, వేల్పుల రామలింగారెడ్డి, నాగేళ్ల సాంబశివారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ రోడ్డు మార్గాన రాత్రి 7.00గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్‌కు బయలుదేరి 7.40గంటలకు ఇడుపులపాయలోని అతిథి గృహానికి చేరుకున్నారు.

# తల్లి ఆత్మహత్య

≫ సభ్యులకు తాను ఇక్కడ ఇబ్బందులు పడుతున్నానని తెలపడంతో తన అన్న త్వరలో వచ్చి సమస్యను పరిష్కరిస్తానని చెప్పాడన్నారు. ఈనేపథ్యంలో గురువారం భర్త వెంకట్రావ్ గ్యాస్ ఏజెన్సీలో ఉద్యోగానికి పోగా మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రావడంతో ఇంట్లో దంతులకు చీరతో గీత (32), కుమారుడు వెంకట్ (10), కుమార్తె చరిష్మ (5) ఉరేసుకొని మృతిచెందారు. ఈఘటనను చూసిన భర్త కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు వచ్చి మృతిచెందిన వారిని కిందికి దించి చూడగా అప్పటికే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని తెలిపారు. దాంతో చుట్టుప్రక్కల నివాసాలవారు ఆ తల్లికి ఏం కష్టం వచ్చిందో బిడ్డలతో కలిసి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందో నని ఆవేదన చెందారు.ఈ విషయం తెలుసుకున్న కలిగిరి సిఐ సాంబశివరావ్, ఎస్ఐ జంపానికుమార్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించి మృతురాలి భర్త వెంకటరమణను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మృతురాలు గీత ఆత్మహత్య చేసుకున్న గల కారణాలపై విచారణ సాగిస్తున్నామని, మృతురాలి తల్లికి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**2-9-2022 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
షష్ఠి ఉ.11-09; విశాఖ రా.10-13
వర్జ్యం రా.2-01 ల 3-32
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్త్రాభరణాలు కొను గోలు. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు.

**వృషభం:** క్రయ-విక్రయాలు లాభదా యకం. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** వృథా ఖర్చులను నియంత్రి స్తారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** ప్రముఖులతో పరిచయం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** విలువైన వస్తువులు సమకూర్చుకుం టారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచ నలు. భూ వివాదాలు తీరుతాయి.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**ధనుస్సు:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచ క్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**మకరం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరి చయం. క్రయ-విక్రయాల్లో లాభం.

**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:31/08/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 248664
2nd Prize Rs.7000/- 79485
3rd Prize Rs.3500/-
10658 18024 27383 37341 59978
62908 67056 69621 83608 87365
4th Prize Rs.200/-
0895 4124 4134 4693 4880 5526 7107
7527 7793 9608
5th Prize Rs.100/-
1044 1946 2653 3086 4538 4600 5503
7461 8885 9757
6th Prize Rs.50/-
0011 1324 2337 4148 5589 7512 9173
0039 1341 2459 4184 5657 7634 9248
0079 1369 2462 4230 5709 7689 9449
0118 1388 2483 4241 5800 7901 9501
0254 1394 2539 4340 5928 8022 9562
0299 1415 2646 4400 6145 8027 9669
0328 1450 2702 4431 6199 8151 9745
0372 1654 2739 4883 6421 8159 9778
0451 1956 2961 4976 6444 8247 9961
0497 1988 3135 4990 6479 8433 9996
0578 2024 3207 5175 6662 8475
0763 2055 3230 5274 6816 8480
0819 2164 3255 5379 6862 8943
0835 2175 3307 5409 6865 9068
1047 2291 3755 5470 7349 9090

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 331495
2nd Prize Rs.7000/- 89155
3rd Prize Rs.3500/-
06590 12125 25475 35754 45910
57010 61790 73950 88450 92945
4th Prize Rs.200/-
0417 1017 1748 1902 3305 3867 4754
5214 5476 7755
5th Prize Rs.100/-
1828 2409 3502 4824 6923 7167 7480
8040 9078 9224
6th Prize Rs.50/-
0148 1514 3057 4507 6381 7626 8949
0341 1642 3167 4884 6412 7778 8972
0350 1712 3357 5227 6501 7835 8977
0476 1764 3443 5420 6713 7927 9008
0577 1841 3453 5424 6869 7951 9253
0579 2053 3457 5448 6884 8084 9328
0581 2254 3625 5677 6905 8357 9411
0622 2408 3713 5682 6942 8400 9840
0896 2426 3737 5749 7089 8426 9871
1124 2429 3756 5897 7106 8495 9882
1168 2532 3933 5903 7117 8533
1303 2535 3957 6014 7163 8590
1411 2545 4034 6250 7225 8643
1458 2650 4103 6306 7229 8816
1479 2813 4232 6358 7294 8895

**ROSA DEER PEARL WEDNESDAY**
DrawDate on:31/08/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 847119
2nd Prize Rs.7000/- 33874
3rd Prize Rs.3500/-
04670 04779 11765 16376 16909
29242 40296 52057 63910 89272
4th Prize Rs.200/-
0381 0392 2912 3069 3589 4146 5226
6732 9340 9608
5th Prize Rs.100/-
0946 1118 1281 2924 3434 3870 5501
8165 8720 9267
6th Prize Rs.50/-
0042 0954 2356 3982 5020 6366 8217
0090 1059 2549 4204 5029 6730 8442
0198 1219 2586 4255 5115 7349 8448
0270 1255 2789 4271 5130 7376 8750
0327 1440 2836 4318 5270 7385 8781
0460 1566 3093 4461 5398 7413 8919
0517 1583 3105 4483 5641 7498 8930
0565 1588 3156 4502 5755 7624 9058
0567 1738 3179 4513 5865 7671 9070
0696 1762 3238 4618 5883 7705 9920
0786 1891 3566 4656 5886 7723
0816 2035 3691 4740 6055 7963
0831 2081 3730 4837 6195 8114
0886 2224 3912 4867 6249 8134
0894 2292 3963 4934 6293 8163

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 185912
2nd Prize Rs.7000/- 87380
3rd Prize Rs.3500/-
11631 20433 23139 27409 29654
43574 45478 45911 75545 97664
4th Prize Rs.200/-
0817 3369 3604 4750 4895 6600 8183
8860 9167 9662
5th Prize Rs.100/-
0245 0891 0941 4090 5176 5358 6641
8433 8545 9606
6th Prize Rs.50/-
0079 2217 3507 4243 5161 7194 9088
0142 2493 3514 4267 5195 7238 9134
0192 2495 3520 4291 5312 7488 9159
0496 2619 3554 4466 5501 7662 9367
0685 2642 3589 4519 5885 7667 9627
0901 2652 3618 4533 5997 7697 9748
0920 2695 3621 4601 6198 7735 9807
1357 2759 3696 4663 6202 7817 9853
1432 2822 3830 4785 6238 7852 9867
1525 2835 3973 4796 6319 7961 9980
1785 2903 4048 4813 6509 8486
1817 2913 4054 5023 6611 8710
1849 2918 4072 5062 6778 8744
1937 3022 4131 5110 6957 8949
2102 3404 4209 5132 6995 9026

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:01/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 224675
2nd Prize Rs.7000/- 54605
3rd Prize Rs.3500/-
01005 07886 30934 32121 40591
54729 65033 66634 79199 86079
4th Prize Rs.200/-
0166 2543 3289 6144 6161 7601 7897
8178 8965 8999
5th Prize Rs.100/-
0061 0404 0922 1123 1237 2120 3370
3420 6246 9037
6th Prize Rs.50/-
0042 1182 2758 4091 5742 7164 8737
0175 1592 2778 4139 6104 7251 8800
0184 1599 2827 4197 6130 7280 8905
0216 1681 3020 4243 6268 7754 9092
0377 1706 3135 4276 6348 7778 9129
0530 1811 3445 4419 6404 8021 9201
0536 1844 3597 4462 6438 8030 9538
0614 1945 3684 4629 6439 8187 9591
0650 2005 3699 4866 6486 8221 9721
0692 2084 3807 4930 6539 8327 9794
0764 2359 3853 4934 6637 8353
0865 2361 3987 5299 6784 8358
0975 2438 4041 5366 6930 8401
0985 2462 4052 5446 6992 8638
1108 2731 4070 5556 7045 8668

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 146743
2nd Prize Rs.7000/- 85095
3rd Prize Rs.3500/-
21474 39440 62472 65006 65227
69487 72807 84328 89556 93500
4th Prize Rs.200/-
0451 0825 1113 3235 3505 4766 5241
5310 7713 8894
5th Prize Rs.100/-
3256 3453 4237 4751 5875 6186 6292
6523 8797 9935
6th Prize Rs.50/-
0152 1254 2248 3609 5468 7101 8717
0241 1255 2357 3828 5632 7143 8824
0243 1263 2364 3927 5757 7223 8915
0254 1268 2484 3952 5813 7373 9005
0271 1401 2512 3990 5959 7560 9272
0383 1436 2564 4353 6056 7603 9422
0528 1599 2674 4390 6106 7767 9449
0579 1900 2896 4565 6121 7854 9509
0646 1925 3010 4653 6154 7873 9657
0805 1943 3105 4666 6240 7890 9734
0846 2046 3131 5024 6575 8266
0854 2054 3169 5046 6607 8452
0934 2114 3366 5119 6630 8528
1013 2192 3405 5209 6753 8671
1208 2229 3429 5237 7036 8685

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:01/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 924276
2nd Prize Rs.7000/- 57639
3rd Prize Rs.3500/-
06485 26146 34488 37643 39485
44016 72586 80729 83484 87588
4th Prize Rs.200/-
0431 0509 1012 4130 6543 6841 7301
8219 8822 9082
5th Prize Rs.100/-
0314 0457 0555 1188 1360 2511 2962
3706 8001 8172
6th Prize Rs.50/-
0082 1216 3349 4630 6364 7654 9176
0098 1246 3455 4721 6534 7772 9256
0272 1252 3686 4750 6568 7833 9446
0341 1259 3734 4787 6741 7994 9593
0462 1484 3850 4812 6813 8049 9632
0476 1619 3877 5408 6859 8166 9663
0544 1756 3968 5476 6875 8357 9666
0567 1793 4036 5493 6943 8417 9783
0761 1998 4068 5664 6954 8539 9900
0772 2410 4114 5682 7075 8787 9937
0781 2575 4235 5821 7241 8841
0966 2698 4314 6056 7270 8912
1040 2756 4372 6210 7273 8938
1068 3106 4530 6256 7283 9084
1103 3245 4552 6337 7619 9122

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 316438
2nd Prize Rs.7000/- 47347
3rd Prize Rs.3500/-
07412 13911 23080 24226 25107
31369 38950 55292 74040 90111
4th Prize Rs.200/-
1992 2213 2235 3400 4627 4942 7040
7854 8674 8914
5th Prize Rs.100/-
0227 3302 4814 5071 5546 6981 7521
8464 9009 9752
6th Prize Rs.50/-
0234 2199 3316 4518 5354 6587 8381
0430 2247 3381 4545 5389 6617 8456
1160 2365 3429 4565 5413 6834 8752
1174 2443 3520 4614 5437 6858 8767
1190 2465 3568 4662 5498 7186 8815
1362 2516 3572 4737 5761 7224 9449
1536 2588 3592 4764 5825 7345 9477
1669 2597 3593 4826 5857 7435 9755
1707 2640 3738 4873 5947 7514 9793
1862 2728 3825 5000 5994 7837 9803
1884 2785 4041 5036 5997 7853
1886 2800 4183 5085 6113 7898
1897 2899 4213 5143 6116 8067
2132 2909 4429 5290 6241 8141
2163 3272 4439 5304 6580 8322

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:31/08/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 682653
2nd Prize Rs.7000/- 16873
3rd Prize Rs.3500/-
09870 17881 44756 45412 52707
55283 66638 75506 75627 95725
4th Prize Rs.200/-
2178 3185 3838 3954 4772 7833 8230
8237 8915 9300
5th Prize Rs.100/-
0015 2009 2829 2874 6204 8474 8597
8836 8940 9017
6th Prize Rs.50/-
0018 1337 2860 3751 5308 7173 9155
0060 1426 2924 3953 5513 7246 9288
0149 1440 2943 4045 5565 7542 9318
0216 1501 2999 4054 5607 7559 9393
0218 1529 3006 4081 6219 7601 9513
0417 1671 3038 4151 6306 7753 9607
0431 1792 3094 4360 6382 7787 9688
0478 1799 3106 4562 6411 8099 9741
0697 1938 3156 4702 6489 8286 9746
0731 1979 3332 4730 6659 8300 9899
0813 1981 3448 4737 6679 8315
1144 2180 3487 5015 6702 8466
1176 2196 3616 5147 6727 8830
1185 2505 3660 5233 6816 8891
1246 2616 3669 5275 7001 8989

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 717849
2nd Prize Rs.7000/- 46809
3rd Prize Rs.3500/-
03603 03824 12107 23847 24507
42827 58450 79050 79641 97467
4th Prize Rs.200/-
1042 1157 1256 2366 4685 4751 6616
6637 8266 9644
5th Prize Rs.100/-
0248 0315 0546 2174 5473 6134 6303
8372 8707 9745
6th Prize Rs.50/-
0037 1930 2525 4129 6150 7715 9086
0181 1949 2582 4149 6196 7900 9186
0225 1968 2665 4405 6281 7963 9239
0325 2193 2720 4434 6472 8043 9519
0551 2209 2779 4438 6633 8055 9552
0667 2235 2917 4474 6655 8147 9615
0705 2240 2930 4796 6665 8235 9624
1014 2306 3046 4806 6720 8436 9654
1189 2338 3189 5172 6731 8499 9860
1226 2367 3344 5367 6754 8547 9892
1379 2394 3736 5479 6834 8591
1566 2497 3748 5811 6856 8800
1641 2502 3944 5816 7035 8990
1789 2512 4055 5911 7340 9022
1856 2515 4057 6024 7620 9036

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:31/08/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 419965
2nd Prize Rs.7000/- 90061
3rd Prize Rs.3500/-
10068 32156 37582 45241 48673
51236 70472 75434 84096 84900
4th Prize Rs.200/-
1921 4004 4008 4188 4589 5043 5631
6197 6887 9707
5th Prize Rs.100/-
0455 0593 1009 1312 1596 2311 5081
5730 8689 8704
6th Prize Rs.50/-
0109 1573 2714 3603 5346 7207 8982
0175 1661 2874 3949 5432 7266 9043
0309 1662 2894 3971 5636 7281 9251
0321 1704 2899 4157 5832 7418 9277
0442 1709 2910 4218 5957 7481 9296
0492 1787 2949 4297 6074 7837 9360
0583 1851 2976 4463 6099 7983 9478
0860 1999 3080 4470 6357 8060 9825
0881 2097 3128 4479 6385 8271 9841
0950 2266 3224 4733 6498 8502 9879
0999 2306 3284 4734 6522 8540
1013 2372 3362 4774 6818 8558
1080 2451 3461 5113 6930 8615
1101 2481 3506 5151 6936 8649
1418 2607 3592 5304 7115 8678

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 435170
2nd Prize Rs.7000/- 03416
3rd Prize Rs.3500/-
06467 26309 37441 41772 48306
51806 53569 73231 87344 90548
4th Prize Rs.200/-
2563 3428 3680 4782 5384 6015 6712
7928 8120 8853
5th Prize Rs.100/-
0175 0860 1343 1498 5959 6194 6302
6622 8869 9425
6th Prize Rs.50/-
0139 1023 2580 4188 5647 7356 9085
0143 1099 2591 4249 5773 7399 9100
0187 1124 2770 4279 5838 7418 9314
0234 1304 3159 4357 5855 7567 9356
0474 1348 3341 4403 5885 7580 9389
0496 1377 3398 4523 5901 7956 9434
0606 1392 3475 4557 6267 8043 9515
0783 1676 3568 4810 6295 8373 9625
0796 1777 3595 4843 6364 8392 9642
0857 1816 3598 4927 6369 8493 9982
0864 1891 3717 5123 6509 8683
0916 1933 3821 5368 6687 8688
0975 1994 4022 5474 6706 8737
1013 2201 4039 5481 6841 8811
1020 2418 4048 5646 6894 8997

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:01/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 486251
2nd Prize Rs.7000/- 61890
3rd Prize Rs.3500/-
34268 37544 60004 61559 68132
68749 85069 89440 91778 98862
4th Prize Rs.200/-
0086 1785 1803 2466 3371 4889 6607
7200 7317 7810
5th Prize Rs.100/-
0001 0713 0939 1468 2249 2990 5411
6801 6906 7641
6th Prize Rs.50/-
0019 1465 3339 4784 6160 7907 9077
0324 1678 3388 4853 6258 8047 9213
0447 1896 3729 4901 6383 8169 9416
0575 1928 3937 4967 6419 8201 9451
0612 2237 4185 4970 6439 8247 9468
0836 2302 4290 4973 6663 8275 9560
0866 2410 4340 5089 6673 8334 9636
0918 2670 4347 5113 6731 8337 9649
0926 2673 4364 5426 6986 8389 9680
0931 2718 4367 5442 6990 8533 9951
0997 2919 4488 5642 7187 8713
1042 2992 4500 5755 7438 8799
1043 3039 4521 5776 7564 8839
1107 3072 4539 5994 7599 8971
1172 3089 4764 6093 7900 9029

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 395869
2nd Prize Rs.7000/- 89714
3rd Prize Rs.3500/-
14653 20862 37649 43516 57195
57686 68631 75732 86203 95929
4th Prize Rs.200/-
0108 1969 2323 3460 4733 4829 5125
6489 8360 8947
5th Prize Rs.100/-
1900 3452 3543 4372 7252 7413 8534
9455 9516 9866
6th Prize Rs.50/-
0022 1199 3054 5296 6337 7721 9142
0144 1249 3391 5336 6430 7906 9194
0246 1288 3521 5347 6504 7913 9292
0303 1488 3523 5421 6543 8007 9305
0307 1588 4032 5611 6573 8132 9316
0431 1694 4056 5645 6626 8201 9419
0564 1920 4327 5667 6684 8225 9421
0710 2136 4338 5714 6690 8251 9475
0749 2146 4480 5759 6726 8311 9486
0847 2317 4570 5797 6943 8353 9774
0888 2362 4925 5971 7079 8369
0915 2473 4964 6001 7272 8377
0959 2662 5126 6229 7499 8752
1070 2823 5177 6290 7624 8868
1166 2874 5223 6310 7706 9014

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:01/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 217287
2nd Prize Rs.7000/- 43095
3rd Prize Rs.3500/-
31476 32826 33091 55885 57738
60491 65980 67044 72608 95900
4th Prize Rs.200/-
1193 1601 1849 2724 3759 4264 4803
8594 8721 9429
5th Prize Rs.100/-
0615 2846 2875 4398 5966 7053 8657
9041 9659 9843
6th Prize Rs.50/-
0533 1937 3412 5293 6052 7429 9451
0549 2039 3511 5399 6077 7619 9480
0566 2562 3682 5517 6086 7931 9535
0597 2564 3943 5530 6194 8001 9556
0619 2592 3997 5562 6582 8049 9572
0709 2707 4059 5610 6865 8122 9580
0754 2940 4109 5611 6982 8163 9707
1095 2978 4249 5759 7038 8208 9801
1276 2988 4257 5918 7118 8286 9807
1288 3142 4350 5932 7124 8611 9923
1336 3161 4561 5948 7196 8617
1486 3188 4642 5967 7221 8621
1619 3290 4744 6025 7309 8655
1652 3313 4847 6045 7343 8865
1696 3367 5034 6047 7398 9262

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 514604
2nd Prize Rs.7000/- 25453
3rd Prize Rs.3500/-
00316 06228 14328 37844 43243
68993 82032 83591 94108 99803
4th Prize Rs.200/-
1249 2007 2068 3818 4179 7444 7652
7829 7956 9604
5th Prize Rs.100/-
0110 0132 0680 3082 3977 4917 5191
6709 8417 9421
6th Prize Rs.50/-
0141 1835 2966 5201 6645 8098 9222
0173 1890 3099 5377 6725 8123 9230
0269 2140 3224 5414 6786 8151 9455
0357 2169 3393 5681 6799 8153 9566
0416 2242 3496 5695 6843 8312 9697
0603 2392 3703 5874 6952 8371 9705
0746 2443 3786 5904 7145 8618 9810
0986 2523 4189 5909 7340 8624 9891
1100 2545 4364 5918 7520 8662 9917
1189 2548 4404 5959 7632 8727 9988
1287 2602 4541 5972 7637 8799
1398 2738 4571 6013 7692 8897
1436 2749 4890 6107 7707 8988
1688 2862 4981 6134 7929 9052
1761 2937 5076 6587 8043 9111

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:31/08/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 736281
2nd Prize Rs.7000/- 42598
3rd Prize Rs.3500/-
11637 28831 28937 30167 40829
47080 50171 79249 95580 96372
4th Prize Rs.200/-
0178 1394 2372 2898 3564 5184 5197
5479 6543 8575
5th Prize Rs.100/-
1006 1096 1719 3227 4534 5389 5686
6750 7188 9611
6th Prize Rs.50/-
0084 1288 2287 3852 5788 6968 9204
0134 1312 2312 4024 5807 6982 9254
0204 1427 2380 4177 5865 7215 9286
0213 1441 2430 4511 5911 7312 9387
0306 1445 2678 4602 6041 7889 9429
0363 1457 2852 4704 6121 7957 9452
0372 1458 3159 4779 6125 8073 9507
0389 1537 3187 4889 6157 8093 9624
0434 1649 3460 5061 6330 8097 9712
0819 1708 3598 5062 6355 8249 9760
0886 1746 3635 5356 6382 8586
0989 1915 3649 5395 6539 8980
1133 2017 3700 5420 6807 9025
1193 2192 3715 5578 6856 9120
1228 2255 3851 5768 6875 9150

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 635386
2nd Prize Rs.7000/- 52776
3rd Prize Rs.3500/-
11971 16909 18219 33487 38239
41745 46293 55569 62561 62873
4th Prize Rs.200/-
0626 0957 0967 1455 1774 4147 4242
4596 6568 7996
5th Prize Rs.100/-
0438 1637 1789 2852 3398 3798 4422
7456 7977 8425
6th Prize Rs.50/-
0042 2257 3350 5379 6581 7845 9076
0263 2307 3425 5516 6656 7885 9112
0548 2465 3809 5551 6852 7952 9145
0603 2495 4377 5691 7004 8040 9266
0654 2531 4388 5792 7024 8063 9414
0655 2532 4475 5879 7042 8075 9428
0780 2732 4478 5889 7097 8282 9440
0991 2805 4549 5913 7098 8283 9749
1094 2924 4602 5950 7141 8392 9843
1253 3080 4846 6211 7295 8429 9854
1408 3136 4884 6228 7417 8615
1852 3239 5002 6234 7455 8752
2003 3256 5006 6274 7490 8876
2203 3298 5124 6463 7708 8994
2227 3335 5229 6526 7818 9012

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:31/08/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 843840
2nd Prize Rs.7000/- 76162
3rd Prize Rs.3500/-
19220 21547 32802 43132 54475
65336 76405 87533 87938 98342
4th Prize Rs.200/-
2312 2603 3954 4285 4459 4981 5069
5220 7342 9985
5th Prize Rs.100/-
1428 1697 3648 4128 4854 5616 5824
6044 6557 7676
6th Prize Rs.50/-
0037 1918 2983 4335 5715 7590 8971
0082 1963 2994 4356 5862 7664 9025
0301 1987 3036 4638 5947 7672 9188
0405 2021 3542 4804 6074 7871 9388
0528 2055 3547 4812 6091 7876 9458
0584 2118 3554 5137 6424 7961 9561
0691 2166 3689 5263 6676 8034 9661
0704 2259 3755 5267 6720 8250 9752
0964 2265 3781 5375 6805 8266 9781
1059 2462 3964 5444 6890 8382 9967
1118 2521 3968 5479 6909 8426
1228 2529 4027 5550 6977 8488
1359 2875 4193 5584 7322 8761
1657 2895 4224 5627 7359 8805
1897 2902 4258 5633 7553 8854

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 929527
2nd Prize Rs.7000/- 64383
3rd Prize Rs.3500/-
18705 29647 31542 42395 53257
64194 75185 75890 86636 97855
4th Prize Rs.200/-
0349 0570 2843 4101 5574 6026 6210
8467 8533 9992
5th Prize Rs.100/-
0164 1006 2309 2681 3798 5151 6540
7123 8501 8884
6th Prize Rs.50/-
0007 1377 2866 5207 6233 7665 9155
0042 1434 3122 5303 6465 7724 9250
0106 1622 3173 5412 6570 7809 9264
0133 1658 3176 5488 6610 7876 9278
0194 1739 3335 5531 6717 7925 9355
0260 1842 3349 5544 6786 8109 9520
0434 1857 3360 5550 6908 8347 9575
0794 1987 3379 5604 6922 8723 9659
0844 1998 3868 5679 6965 8730 9713
1046 2041 3872 5792 6996 8824 9766
1081 2057 3932 5911 7091 8844
1147 2161 4267 5953 7165 8890
1206 2221 4448 6109 7492 8978
1262 2366 4907 6148 7615 9015
1303 2864 4937 6166 7634 9145

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:01/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 734656
2nd Prize Rs.7000/- 55561
3rd Prize Rs.3500/-
13007 30000 41184 43466 73018
73302 83200 84277 93948 99917
4th Prize Rs.200/-
0357 1776 2731 3852 6340 6865 7805
9079 9496 9615
5th Prize Rs.100/-
0296 0475 1518 1763 2032 3328 6031
6638 7438 8510
6th Prize Rs.50/-
0009 1751 3349 5062 6145 7642 9410
0044 1832 3447 5066 6269 7696 9483
0347 1948 3581 5159 6385 7824 9531
0426 1970 3783 5165 6646 7867 9577
0486 2200 3793 5184 6777 8065 9617
0698 2233 3885 5241 6855 8137 9640
0822 2499 4134 5550 7016 8167 9683
1132 2525 4177 5612 7097 8532 9849
1175 2817 4325 5700 7111 8559 9896
1314 2833 4381 5744 7125 8748 9978
1330 3017 4720 5863 7299 8853
1409 3080 4771 5883 7318 9060
1420 3106 4884 5975 7465 9077
1563 3111 4910 6020 7556 9214
1743 3218 4942 6049 7595 9270

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 532947
2nd Prize Rs.7000/- 82813
3rd Prize Rs.3500/-
04428 18643 25220 29354 37009
52773 70373 71382 72569 90829
4th Prize Rs.200/-
0989 1782 2186 3004 3219 6398 6624
6945 7998 9845
5th Prize Rs.100/-
0436 0945 2399 2807 3632 4449 5208
6971 7150 9551
6th Prize Rs.50/-
0015 1181 2367 3998 5569 6970 8932
0028 1228 2452 4179 5877 7246 9165
0228 1259 2494 4378 5881 7467 9267
0240 1291 2733 4461 5950 7549 9529
0283 1338 2918 4637 6086 7705 9610
0300 1543 2966 4649 6087 7818 9658
0410 1563 3178 4689 6095 7844 9756
0421 1574 3186 4740 6181 7911 9869
0538 1619 3231 4777 6358 7945 9962
0663 1632 3316 4828 6414 8298 9981
0707 1715 3387 5067 6635 8553
0731 1755 3442 5118 6703 8745
0910 1975 3596 5195 6712 8804
0937 2183 3732 5409 6734 8907
1132 2265 3780 5547 6750 8908

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:01/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 468306
2nd Prize Rs.7000/- 79449
3rd Prize Rs.3500/-
13357 24125 24734 35505 46532
57336 68737 79918 81915 92221
4th Prize Rs.200/-
1758 2074 2236 2956 3311 4151 4376
4807 5022 7168
5th Prize Rs.100/-
0127 0232 0259 0986 1894 4221 4551
6963 7768 7779
6th Prize Rs.50/-
0025 1190 2676 4615 6408 7619 8950
0105 1272 2692 4672 6567 7623 8952
0150 1343 2708 4870 6639 7706 9260
0163 1377 2944 4949 6715 7764 9280
0177 1586 2951 5291 6730 7840 9305
0243 1588 3485 5510 6736 7961 9366
0257 1639 3500 5668 6839 7986 9718
0285 1728 3581 5694 6920 7993 9724
0324 1777 3638 5719 7029 8246 9886
0449 2071 4003 5751 7065 8257 9960
0467 2181 4036 5789 7081 8428
0634 2193 4064 5839 7409 8547
0800 2233 4088 5851 7444 8568
1079 2315 4154 6051 7476 8786
1136 2471 4436 6244 7544 8812

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 178617
2nd Prize Rs.7000/- 67993
3rd Prize Rs.3500/-
12816 23711 34439 45283 45919
56265 67504 78520 89112 91109
4th Prize Rs.200/-
1837 1892 2740 3449 5522 7336 7565
9050 9182 9871
5th Prize Rs.100/-
0370 0497 1749 3165 4256 5247 5420
5482 6481 7623
6th Prize Rs.50/-
0094 2064 3703 5168 6505 8530 9281
0113 2450 3758 5230 6635 8574 9383
0443 2496 3769 5340 6723 8579 9471
0556 2660 3824 5388 7004 8637 9578
0615 2707 3845 5426 7014 8656 9752
0780 2785 3907 5467 7236 8764 9773
0878 2938 3925 5502 7288 8855 9809
1007 2992 4016 5509 7465 8897 9955
1126 3015 4089 5528 7502 8980 9958
1168 3100 4169 5531 7711 9021 9961
1181 3103 4537 5783 7869 9086
1446 3336 4986 5850 8185 9098
1535 3554 5061 5865 8257 9156
1603 3579 5064 6015 8448 9157
1840 3631 5145 6298 8526 9217

# అంచనాలకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం

## ఆగస్టునెల కానుకల రాబడి రూ.140.14కోట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రెండేళ్ల తరువాత కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకు రెట్టింపుగా, స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. జులైనెలలో తిరుమలకు చేరుకున్న భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించిన కానుకలు 139.45కోట్లు రూపాయలు కాగా గడచిన ఆగస్టునెలలో 140.14కోట్లు రూపాయలు ఆదాయం లభించడం టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఆరు నెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. ఈ ఏడాది మార్చినెలనుంచి ఆగస్టువరకు వడ్డీకాసులవెంకన్నకు చేకూరిన ఆదాయం వరుసగా పరిశీలిస్తే కోట్లాది మంది హిందుభక్తులు దేశవిదేశాల్లో స్థిరపడి వున్న వాళ్లంతా ఏడుకొండలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకోవడం అర్థమవుతుంది.

ఈ ఏడాది మార్చిలో వెంకన్న హుండీద్వారా ఖజానాకు 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌లో 127.50కోట్లు, మేనెలలో 130.5 కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు రూపాయలు, జులైనెలలో 139.45కోట్లు రూపాయలు ఇలా వరుసగా ఐదునెలలు వందకోట్లురూపాయలు పైగానే దాటి రికార్డుస్థాయిలో నమోదైంది. తాజాగా ఆగస్టు నెలలో కూడా 22.82లక్షలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకోగా కానుకల ద్వారా హుండీకి ఆదాయం 140.14కోట్లు రూపాయలు లభించడం ప్రత్యేకత. గడచిన ఆగస్టు నెలలో 22రోజుల హుండీ ఆదాయమే 100.1కోట్ల రూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఆగస్టునెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే 27వతేదీ హుండీ ఆదాయం 5.14కోట్లు రూపాయలు, 3వ తేదీ హుండీ ద్వారా 5కోట్లు రూపాయలు, 9వతేదీ 5.15కోట్లు రూపాయలు, 15న 5.30కోట్లు, 17న 5.86కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 5కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరింది. 29వతేదీ 4.74కోట్లు, 26వతేదీ 4.59కోట్లు రూపాయలు హుండీ ద్వారా ఆదాయం లభించింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 25లక్షలమంది వరకు ఉంటుండగా, ఆ భక్తులు సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. ప్రస్తుత సెప్టెంబర్‌మాసంలో కూడా దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో భక్తులు భారీగా చేరుకునే అవకాశం వుంది. హుండీ కానుకలు మరింత రెట్టింపయ్యే అవకాశం ఉందని టిటిడి వర్గాలు అంచనావేస్తున్నాయి.

**రెట్టింపవుతున్న శ్రీవారి భక్తులు :**

కలియుగప్రత్యక్షదైవమ్, కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పుగా కీర్తింపబడుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు సరాసరి నెలవారీగా 25లక్షలమందివరకు భక్తులు వస్తున్నారు. రోజు రోజుకూ భక్తులసంఖ్య రెట్టింపవుతూ దాని ప్రభావం హుండీపై కూడా గణనీయంగా చూపుతోంది. సాధారణరోజులు, వారాంతపు తేడా లేకుండా సరాసరి 70వేలమందిపైగా భక్తులు తిరుమలకు వస్తున్నారు.

రోజువారీగా భక్తుల సంఖ్యను గమనిస్తే 27వతేదీ 80,312మంది భక్తులు, 24న 74,748మంది భక్తులు, 13వతేదీ 92,328మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 14న 87,692మందికి, 16న 83,880మందికి, 6వతేదీ 81,903మంది భక్తులకు, 5వతేదీ 79,525మందికి, 21న 81,523మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో 70వేలమందిపైగా దేవదేవున్ని దర్శనం చేసుకున్నారు.

గత ఐదునెలలుగా ఊహించని రీతిలో 120-140కోట్ల రూపాయలు పైగానే వెంకన్నకు హుండీ ఆదాయం చేకూరుతుండటంతో 2022-23 వార్షిక బడ్జెట్ మార్పులు (అంచనా వేసింది 2,800కోట్ల వరకు)ఉంటుందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక బడ్జెట్ అంచనాలు 3400కోట్లు రూపాయల వరకు రూపొందించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒక్క హుండీద్వారానే ఆదాయం 1500కోట్లు రూపాయలు పైమాటే దాటే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.



# డిసెంబర్ ఆఖరుకు శ్రీనివాససేతు పూర్తి

## ఈనెల 25వ తేదీకి అప్రోచ్‌మార్గం పనులు పూర్తిచేయాలి : టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, సెప్టెంబర్ 1ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో నిర్మితమవుతున్న శ్రీనివాససేతు పనులను ఈ ఏడాది డిసెంబర్ ఆఖరుకు పూర్తి చేయాలని, లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గంలో నిర్మిస్తున్న సేతు అప్రోచ్‌మార్గాన్ని ఈనెల 25వతేదీకి పూర్తిచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులు, ఆప్కాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. నగరంలో శ్రీనివాససేతు మొదటిదశ పనుల్లో బాగంగా పూర్తయి వినియోగంలో ఉన్న శ్రీనివాసం వసతిసముదాయం-కపిలతీర్థం వరకు వాహనాలు తిరుమలకు సాఫీగా చేరుకోవడం, తిరిగి వెళ్ళడం జరుగుతోందన్నారు. ఇదే రీతిలో లీలామహల్ కూడలి నుంచి జరుగుతున్న అప్రోచ్ పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇంకా రామానుజకూడలి నుంచి ఔటర్‌రింగ్ మార్గాన్ని నవంబర్ 30నాటికి పూర్తిచేయాలన్నారు. శ్రీనివాససేతు పనులకు టిటిడి నుంచి చెల్లించాల్సిన మొత్తాన్ని జాప్యం లేకుండా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని ఇఒ ధర్మారెడ్డి పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, నగరపాలకసంస్థ, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్, ఆప్కాన్ సంస్థప్రతినిధులతో సమీక్షనిర్వహిస్తారన్నారు.

గురువారం జరిగిన ఈ సమీక్షలో తిరుపతి నగరపాలకసంస్థ కమినర్ అనుపమ అంజలి, టిటిడి ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, నగరపాలకసంస్థ ఎస్ఇ మోహన్, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ జిఎం చంద్రమౌళి, ఆప్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగించాలి

### ఘాట్‌రోడ్లపై వేడుకగా వినాయకుని పూజలు

**తిరుమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** విఘ్నాలకు అధిపతి వినాయకుడు అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగించి, మంచి జరిగేలా చూడాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆకాంక్షించారు. తిరుమల మొదటి, రెండోఘాట్ రోడ్డులోని వినాయకస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘాట్‌రోడ్లపై వినాయకస్వామి ఆశీస్సులతో భక్తులు, ఉద్యోగులు, స్థానికులు సురక్షితంగా కనుమరోడ్లలో ప్రయాణిస్తున్నారనిచెప్పారు. భక్తులు సురక్షిత ప్రయాణినికి ప్రతి సంవత్సరం టిటిడి రవాణావిభాగంఆధ్వర్యంలో వినాయకునికి పూజలు జరిపించడం సంప్రదాయంగా వస్తోందన్నారు.

# భక్తుల భద్రతే లక్ష్యంగా విధులు

## తిరుమల ఘాట్‌రోడ్లను జల్లెడపట్టండి

### బ్రహ్మోత్సవాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు :తిరుమలలో డిఐజి రవిప్రకాష్



**తిరుమల, సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో మరో ఇరవైరోజుల్లో ఆరంభంకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటూ, భక్తులకు భద్రత పరంగా ఎక్కడా రాజీలేని ధోరణితో విధులు నిర్వహించాలని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలవీక్షణతోబాటు స్వామివారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల వాహనాల పార్కింగ్, వాహనసేవల వీక్షణకు మాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పాటు, ప్రవేశనిష్క్రమణ మార్గాలు సాఫీగా వుండాలన్నారు. దొంగతనాలు జరగకుండా చూడాలని, చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. అవసరమైన అదనపు సిసికెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం అణువణువూ నిశితంగా పర్యవేక్షించాలన్నారు. గురువారం ఉదయం అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, టిటిడి విజిఓ బాలిరెడ్డితో కలసి ఆలయం పరిసరాలు, మాఢవీధులు, క్యూలైన్ల నిర్వహణ, కమాండ్ కంట్రోల్ కేంద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు 27వతేదీ నుంచి మొదలుకానున్నాయని, ఈ బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించేందుకు తిరుమలకు వస్తున్నందున మరింత గట్టి భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. గరుడసేవరోజు భక్తుల తాకిడి మరింతగా రెట్టింపవుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాద కార్యకలాపాలకు అవకాశం లేకుండా మరింత లోతుగా నిఘా వుంచాలని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. తిరుమలకు వచ్చే భక్తులతోబాటు బ్రహ్మోత్సవాల్లో అదనంగా విచ్చేసే భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని డిఐజి రవిప్రకాష్ కోరారు.



# భక్తులకు సాఫీగా గదుల కేటాయింపు

## ఎస్ఎంసి ఆధునీకరించిన విచారణ కార్యాలయం ప్రారంభం

**తిరుమల, సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు రోడ్డుమార్గంలో,కాలినడకన చేరుకునే భక్తులకు సాఫీగా గదులు కేటాయించేందుకు వీలుగా శంఖుమిట్టప్రాంతంలో విచారణ కార్యాలయం ప్రారంభించడం జరిగిందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇక్కడ ఉప విచారణ కార్యాలయాన్ని ఆధునీకరించి గదులు కేటాయింపుకు మూడు కౌంటర్లు, 25మంది యాత్రికులు కూర్చునే విధంగా ఏర్పాట్లు జరిగాయి. భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే రీతిలో దేవతా చిత్రాలు, శ్రీనివాసకల్యాణం భారీ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. తిరుమలలోని 19 ఉప విచారణ కార్యాలయాలను ఇదేవిధంగా ఆధునీకరించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయం ఇక్కడ ఉపవిచారణ కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఇఒ ఏవి ధర్మారెడ్డి తొలుత భక్తులకు గదుల కేటాయించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ (ఆర్ 2)భాస్కర్, ఇఇలు సురేందర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, విజిఓలు బాలిరెడ్డి , మనోహర్, రిసెప్షన్ ఎఇఓ రాజేంద్ర పాల్గొన్నారు.

## ఉద్యోగులపై కేసులు ఉపసంహరించుకోవాలి

### ఎన్‌జిఓ డిమాండ్

**సచివాలయం సెప్టెంబరు1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీ ఎన్‌జీవో సంఘం డిమాండ్ చేసింది. గురువారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ఉద్యోగులకు బెదిరింపులు, వేధింపులు బైండోవర్ చేయడం లాంటి విషయాలు విరమించుకోవాలని కోరారు. సెప్టెంబరు 1వ తేదీని విద్రోహ దినంగా పాటిస్తామని స్పష్టం చేశారు. సీఎం జగన్ ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని విరమించుకున్నా అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తామన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌కు అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే ఉద్యమం కొనసాగిస్తామని ఎన్‌జీవో నేతలు హెచ్చరించారు. ఉద్యోగులు తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమం సెప్టెంబర్11కు వాయిదా వేయడం జరిగిందన్నారు.

# తమ్ముడిని హతమార్చిన అన్న అరెస్ట్

## తమ్ముడిని పాతిపెట్టిన ప్రదేశాన్ని చూపించిన అన్న

## మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు

**పాడేరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** హుకుంపేట మండలం సుకూరు పంచాయితీ చట్రాయిపుట్టు గ్రామానికి చెందిన కిల్లో కొండమ్మ తన భర్త కిల్లో జయరాం (38) కనిపించడం లేదని ఆగస్టు 30న హుకుంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో హుకుంపేట పోలీసు వెంటనే కేసు నమోదు చేసి రంగశీల గ్రామంలో సదరు జయరాం ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా సదరు జయరాంకు స్వయాన అన్నయ్య అయన రంగశీల గ్రామానికి చెందిన కిల్లో కృష్ణ (48) తన తమ్ముడైన జయరాంకు గతంలో ఆర్థికపరంగా గొడవలు ఉండగా ఎప్పటిలాగానే ఆగస్టు 2న జయరాం తనకు ఇవ్వాల్సిన రూ.5000 తన అన్నయ్య అయిన కృష్ణను తన ఇంటి సమీపంలో ఉన్న వరిపొలం వద్ద అడగడం జరిగిందని అయితే ఈ క్రమంలో వారిద్దరి మధ్య గొడవ జరగడంతో సదరు కృష్ణ తన తమ్ముడిని చంపి అడ్డు తొలగించుకోవాలని, తన తమ్ముని కంఠం మీద పలుమార్లు పిడిగుద్దులు గుద్దడంతో సదరు జయరాం అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో కృష్ణ ఈ విషయం గ్రామస్తులకు తెలిస్తే తనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని భయపడి తన తమ్ముడు మృతదేహాన్ని అన్న కృష్ణ ఒక్కడే మోసుకుని వెళ్లి కొంత దూరంలో ఉన్న తన పొలంలో గొయ్యి తీసి అదే రోజు పాతిపెట్టాడు. అనంతరం తన ఇంటికి వెళ్లిపోయాడు. కొన్ని రోజులు గడిచాక ఆగస్టు 30న మృతుడు భార్య అయిన కొండమ్మ హుకుంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలుసుకున్న అన్న కిల్లో కృష్ణ తనను పోలీసులు ఎలాగైనా పట్టుకుని జైల్లో పెడతారని భావించి ఆగస్టు 31న రంగశీల విఆర్ఓ పాడి కొండమ్మ వద్దకు వెళ్లి తమ్ముడును హత్య చేసిన ఘటన జరిగిన విషయం చెప్పి ఆమె ద్వారా హుకుంపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం పాడేరు సిఐ బి.సుధాకర్ హుకుంపేట మండల తహాశీల్దారు బి.రాజ్యలక్ష్మికి పై విషయాన్ని తెలియజేసి ఆమె ద్వారా పాడేరు జిల్లా ఆసుపత్రిలో టీమ్ ఆఫ్ డాక్టర్స్‌ను రప్పించి హుకుంపేట ఎస్సై కె.పాపినాయుడు, వారి సిబ్బందితో కలిసి, రంగశీల గ్రామంలో సంఘటనా స్థలం వద్ద ముద్దాయిచే చూపించబడిన స్థలంలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం హత్యకు పాల్పడిన కిల్లో కృష్ణ నిందితుని పాడేరు కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ సుధాకర్ తెలిపారు.



## కనకదుర్గమ్మ ఆలయానికి బంగారు కలశాలు బహూకరణ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారి ఆలయానికి ఈ నెల 4,5నమహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ మెడికల్ షాప్ అరుణమెడికల్స్ అధినేత తజ్బుల రాము గుప్తా వారి కుటుంబసభ్యులు ఆలయ గోపురంపై ఏర్పాటు చేసే కలశాలను విరాళంగా బహూకరించారు. గోపురం పై మూడు కలశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల అభ్యర్థన మేరకు రాము గుప్తా బంగారు తాపటం కలశాలను తయారు చేయించి గురువారం అందించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమునస్వామి స్థపతి కుమార్, అకౌంటెంట్ యుగంధర్, బాలాజి వైఎస్సార్సీ నాయకులు కొళ్ళూరు హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి సహకరించాలి : ఎస్పీ

## ఏలూరులో ఎస్ఇబి టోల్‌ఫ్రీ గోడపత్రిక విడుదల




ఏలూరులోని డిపిఓ కార్యాలయంలో ఎస్ఇబి టోల్‌ఫ్రీ నెంబర్ గోడపత్రికను విడుదల చేస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, ఏఎస్పీ చక్రవర్తి, ఏసిలు

**ప్రభాతవార్త-ఏలూరు:** మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, నిషేధిక పదార్థాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్ దేవ్ శర్మ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం అమలులోకి తీసుకువస్తున్న వాటిని సద్వినియోగం చేసుకుని జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను కూకటి వేళ్ళతో అణచివేసేందుకు పోలీసు శాఖతో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. గురువారం ఏలూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో టోల్‌ఫ్రీ 14500 నెంబర్ గోడపత్రికను అదనపు ఎస్పీ, ఎస్ఇబి ఇన్‌ఛార్జి ఏఎస్పీ చక్రవర్తితో కలిసి ఎస్పీ శర్మ విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం, జూదం, ఇసుక, నాటుసారా, గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన ఫిర్యాదులుగాని, సమాచారంగాని తెలిస్తే పైన తెలిపిన టోల్‌ఫ్రీ నెంబర్‌కు తెలపాలన్నారు. సమాచారం, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా వుంచబడతా యన్నారు.

జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం రవాణా, గంజాయి నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు వద్ద ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీలు చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నుండి నిషేధిత మాదకద్రవ్యాలు రవాణాను అడ్డుకట్ట వేసేందుకు నిఘా వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. జిల్లాలో వున్న 26 పోలీసు స్టేషన్ల పరిధిలో ఇప్పటి వరకు రూ.2 కోట్ల 17 లక్షలు విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 123 గ్రామాల్లో నాటుసారా తయారీ జవనోపాధిగా ఎంచుకున్న వారిని పరివర్తన కార్యక్రమం ద్వారా వారిలో మార్పు తీసుకువచ్చి 88 గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. నాటుసారా తయారీ, విక్రయం వల్ల కలిగే నష్టాలను ఆయా గ్రామాల్లో ప్రజలకు వివరిచడం వల్ల అనేక మందిలో సమూల మార్పులు వచ్చాయన్నారు. ఇలా మార్పు చెందిన వారందరికీ చేతివృత్తుల్లో శిక్షణ ఇచ్చి ప్రత్యామ్నాయ జీవనోపాధి వైపు అడుగులు వేయించడం జరిగిందన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా నాటుసారా తయారీపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. అదే విధంగా అనేకసార్లు నాటుసారా తయారీ చేసి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పిడి యాక్ట్ కూడా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ కుమారి, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ధనరాజు, జిల్లాలోని ఎస్ఇబి సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో మోసం

## పోలీసులకు విజిలెన్స్ ఫిర్యాదు

**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ దర్శనార్థం సామాన్య భక్తులు భారీగా విచ్చేస్తుండటంతో కొందరు భక్తులను సులభంగా నమ్మించి సొమ్ముచేసుకుంటున్న దళారులు పట్టుబడుతున్నారు. తాజాగా కర్నాటక బెంగుళూరుకు చెందిన సిద్దలింగప్ప కుటుంబ సభ్యులకు దళారులు రవి, వేణుగోపాల్ పరిచయమై విఐపి బ్రేక్ దర్శనం చేయిస్తామని నమ్మించారు. ఆరుమంది భక్తులకు 24వేల రూపాయలు విఐపి బ్రేక్ దర్శనాలకు వసూలుచేశారు. అయితే గురువారం భక్తులకు దర్శనాలు కల్పించక పోగా టిక్కెట్లు సమాచారం ఇవ్వకపోవడంతో భక్తులు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు తిరుమల పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేశారు. కాగా దళారీలు ఏ ప్రాంతంవారనేది పోలీసులు విచారణ చేస్తున్నారు.


**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**

Regd. Office : 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063
Email : stars.mpcsl@starsmcsl.in, Regd. No. MSCS/CR/940/2014

**NOTICE**

**The 9th Annual General Meeting of the members of Stars Multipurpose Co-operative Society Limited is scheduled to be held on 27th day of September, 2022 on Tuesday at 11:00 A.M. at its registered office at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.**

**BUSINESS ITEMS ON AGENDA**

1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2021-22.
3. To consider and approve the Auditor's Report and Annual Report for the Financial Year 2021-22.
4. To consider the creation of specific reserve and other funds.
5. To consider the disposal of net profit.
6. To approve the annual budget for the Financial Year 2023-24.
7. To approve the annual action plan for the Financial Year 2023-24.
8. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2022-23.
9. To consider the list of employees who are relatives of members of the Board or of the Managing Director.
10. To consider and approve amendments in the bye-laws of the Society.
11. Any other item, if any, with the permission of Chairman.

By order of the Board
**For Stars Multipurpose Co-operative Society Limited**
Sd/-
Managing Director

**Place :** Hyderabad
**Date :** 27th August, 2022

**Note :**

1. In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 11:30 a.m. on the same day i.e. 27/09/2022 and that no quorum shall be necessary in the adjourned meeting.
2. Members are requested to strictly follow the guidelines issued by the Government of India, for Covid-19 pandemic.

వార్త

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.

–సెనెకా

# చేయూత చేతల్లో ఇవ్వాలి!


'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా'అంటూ రైతులను ఉద్దేశించి ఒక పాట రాస్తూ పల్లెటూళ్లలో చెల్లని వాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు ప్రజాసేవ అని అరిచేవాళ్లు, ఓట్లు గుజించి నిను మరిచేవాళ్లే, పదవులు స్థిరమని భ్రమసేవాళ్లు నీవే దిక్కని ఒత్తురుపదవోయ్...రోజులు మారాయ్ అంటూ ఆరు దశాబ్దాల క్రితమే ఓ సినీకవి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆ రోజులు మారి ఆ కవి కల నిజమయ్యే కోసం ఇంతకాలంగా రైతులు ఆశతో ఎదురుచూస్తూనే ఉన్నారు. ఆశ, నిరాశాలమధ్య నిస్పృహాలతో నీరసించి దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు, పాల్పడుతున్నారు. గత యేడాది దేశవ్యాప్తంగా నాలుగు వేల ఎనిమిదివందలకుపైగా రైతులు ఐదువేల నూటఇరవై ఒక్క మందికిపైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇక రైతుకూలీలు మరో ఐదువేల ఐదువందల అరవై మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. గత రెండున్నర దశాబ్దాలలో దాదాపు నాలుగు లక్షలమందికిపైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేస్తున్నది. ఇక లెక్కల్లోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని పాలకులు ఎంతగా చెప్పుకుంటున్నారో వ్యవసాయరంగం అంత కుదేలైపోతున్నదనేందుకు ఈ ఆత్మహత్యలు అద్దం పడుతున్నాయి. రోజురోజుకు వ్యవసాయం పట్ల మరింత గౌరవం తగ్గుతున్నది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతులకు సంబంధించి సమస్యలు జటిలమైపోతున్నాయి. విత్తేనాటి నుండి పంట అమ్ముకునే వరకు అడుగడుగునా కష్టాలే. తలతాకట్టుపెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తి, మిర్చి, ఇలా ఒకటేమిటి ప్రతి పంట రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఉండి నాగలిపట్టి మడిలో తేలిన కుటుంబాల నుంచి వచ్చిన పెద్దలే చట్టసభలకు ఎక్కగానే పుట్టిపెరిగిన వ్యవసాయానికి తిలోదకాలు ఇస్తున్నారు. రంగుల హరివిల్లు లాంటి రాజకీయ రంగంలో కాలుమోపగానే తమదర్భాన్ని మరుస్తున్నారు. కర్తవ్యాన్ని విస్మరిస్తున్నారు. ఇలాంటి దురదృష్టపు పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రైతుబంధు లాంటి పథకాలు రైతులకు కొంతలో కొంత ఊరట కల్పిస్తున్నాయి. అయితే రైతుల రుణాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అంతగా అమలు కావడంలేదు. కొందరు బ్యాంకు అధికారుల హస్తలాగవంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకు నిర్వహణ ఖర్చులు అంటున్నారు, వడ్డీలంటున్నారు, ఇన్సూరెన్స్ అంటున్నారు ఇలా కనపడని, కనపడే ఖర్చులు రాస్తూ అక్కడికక్కడే బుక్ అడ్జెస్‌మెంట్ చేస్తున్నారనే విమర్శలున్నాయి. అందుకే ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తాము విడుదల చేస్తున్న డబ్బు వాస్తవంగా రైతులకు ఏమేరకు చేరింది? అందులో ఎంత వడ్డీకి పోయింది? తదితర వివరాలు అన్నీ ఆడిట్ చేయిస్తే రైతులకు కొంతమేలు జరిగే అవకాశం ఉంది. ప్రకృతి చేస్తున్న బీభత్సంతోపాటు తోటిమానవుడు చేస్తున్న దగాతో రైతులు కుదేలవుతున్నారు. గత మూడు నెలలుగా కురుస్తున్న ముసుర్లు, వర్షాలు, వరదలతో లక్షలాది ఎకరాల్లోని మెట్టపంటపూర్తిగా దెబ్బతిన్నది. ముఖ్యంగా పత్తిరైతులు కోలుకోలేకపోతున్నారు. ఇక కళ్లముందు నాసిరకం విత్తనాల్లో పురుగుమందులతో రైతులను దోపిడీ చేస్తున్నా పాలకులు అంతగా పట్టించుకోవడం లేదు. అందిన చోటల్లా అప్పులు చేసి తీరా పంటచేతికి అందే సమయంలో విత్తనాలు నాసిరకమనో, నకిలీవనో తేలడంతో రోగానికి కొట్టిన పురుగుమందులు బోగస్ కావడంతో రైతు కుప్పకూలిపోతున్నాడు. ఈ యేడాది కూడా నకిలీ రకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు రైతులను నిలువునా ముంచాయి. ఎప్పటికప్పుడు ఈనకిలీ, నాసిరకం వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని, చట్టాన్నిమరింత కఠినతరం చేస్తామని చెప్తున్నారే తప్ప అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. రెండు తెలుగురాష్ట్రాల్లోనే నకిలీ, నాసిరకం క్రిమిసంహారక మందులు, ఎరువులు, విత్తనాల వ్యాపారం దాదాపు ఐదారు వందల కోట్లరూపాయల వరకు ఉంటుందని అనధికార అంచనా. విత్తన చట్టం రైతులకంటే వ్యాపారస్తులకు ప్రయోజనకరంగా ఉంది. దీనిని మార్చాలని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మోసపోకుండా పటిష్టమైన చట్టాన్ని చేయాలని ప్రతిపాదనలు దశాబ్దాల తరబడి కేంద్రప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయి. మొత్తం వ్యవసాయరంగం అస్తవ్యస్తంగా ఉంది. ఈ తరుణంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఇరవైఆరురాష్ట్రాలకు చెందిన రైతు నాయకులు, రైతు ప్రతినిధులతో హైదరాబాద్‌లో సమావేశమై వారి సమస్యలపై రెండు రోజులపాటు సుదీర్ఘంగా చర్చించారు. దేశవ్యాప్తంగా రైతు ఐక్యవేదికను రూపొందించి తద్వారా సమస్యల పరిష్కారానికి, పోరాటం చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు ఇచ్చిన సంకేతాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. ఏదిఏమైనా రైతులను ఆత్మహత్యల బాట నుంచి మళ్లించేందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నాలు జరగాలి. వారు నమ్ముకున్న భూమి వెనుక నేటి సమాజం, ప్రభుత్వం, సాంకేతిక పరిజ్ఞానం తమ వెంట ఉన్నాయనే విశ్వాసాన్ని వారిలో కలిగించాలి. రైతుల్లో విశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. చేపట్టే కార్యక్రమాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రకృతి సహాయనిరాకరణతోపాటు మానవ వంచనకు గురై కృంగికృశించిపోతున్న రైతన్నలకు అభయహస్తం అందించాలి. చేయూత చేతల్లో ఇవ్వాలి.

కట్టెలు కొట్టేవాడు వచ్చినా చెట్టు తన నీడను ఇచ్చినట్లే, మీ ఇంటికి శత్రువు వచ్చినా అతిథ్యం ఇవ్వాలి.



ఫిలిప్స్

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్స్‌పియర్

## ప్రజావాక్కు

### మౌలిక వసతులు కల్పించాలి

జగనన్న కాలనీల్లో పక్కా గృహనిర్మాణం వేగం పుంజుకోవడం లేదు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తొలి విడతలో 68,948 ఇళ్లను మంజూరు చేయగా వీటిల్లో 6894 మంది వివరాలు ఆన్‌లైన్‌లో ఇంకా నమోదు కాలేదు. 600ఇళ్లను ఇంకా మంజూరు చేయలేదు. గుంటూరు నగరంలోని60వేలమంది లబ్ధిదారులకు పేరేచర్ల,కొర్నెపాడు, లాం, దామరపల్లిలో లేఅవుట్‌లు వేసినా ఆశించిన పురోగతి లేదు. ఇసుక ఉచితంగా,సిమెంటు,ఇనుము ఇతర మెటీరియల్ తక్కువధరకు సరఫరాచేస్తామని అధికారులు ప్రకటించినా మెటీరియల్ సకాలంలో అందడం లేదు. కొన్ని కాలనీల్లో ఇప్పటికీ మౌలికసదుపాయాలు కల్పించలేదు. తెనాలి నియోజవర్గంలోని వివిధ కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చాలా మందగమనంగా సాగుతోంది. మౌలిక సదుపాయాలు కల్పించేలోగా వర్షాలు రావడం, నీరు నిల్వ ఉండిపోవడం, పనులు ముందుకు సాగకలబ్ధిదారులు కూడా కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి కనబర్చడం లేదు. ముందు నీరు సౌకర్యాలు కల్పించండి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### దర్యాప్తు సంస్థలపనితీరు మెరుగుపడాలి!

రాష్ట్రంలో అవినీతి కేసుల దర్యాప్తు నత్తనడకన సాగటంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం ఇది తొలిసారి కాదు. కేంద్ర దర్యాప్తు సంస్థ పనితీరు కూడా పేలవంగా ఉంది. సిబ్బంది కొరత,ఆధునికసాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా వినియోగించుకునే పరిస్థితి లేదు. సిసి కెమెరాలు అమర్చరు, అమర్చినా అవి పని చేయవు. పాలకులే అవినీతిపరులై చట్టాలలో లొసుగులను ఆసరాగా చేసుకొని వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. ఇది ఒక విష వలయం. న్యాయమూర్తులు ఈ కోణంలో పరిశీలించి తగు ఆదేశాలు ఇవ్వాలి. ముఖ్యంగా ఆర్థిక నేరగాళ్లకు సత్వరం శిక్షలు పడేలా వ్యవస్థను బలోపేతం చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వైఖరి మారాలి

ఇంజినీరింగు, వైద్యవిద్యలను మాతృభాషలలోనే బోధిస్తామంటున్న ప్రభుత్వాలు, ప్రాథమికస్థాయి బడుల్లో మాతృభాష లో బోధనకు మాత్రం చొరవ తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వాల వైఖరి మారాలి. కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపాలి. అంటే ప్రభుత్వ పాలన అంతా మాతృభాషలోనే జరిగితేనే ఇంజినీరింగ్, వైద్యవిద్యలు కూడా మాతృభాషలో బోధన జరుగుతుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి నూటడెబ్బై వారాలు గడిచినా అమలు చేయకపోవడంతో సెప్టెంబరు మొదటి తేదీన మిలియన్ మార్చ్‌తో ఆందోళనకు దిగిన ఉద్యోగులకు నోటీసులు, బైండోవర్ కేసులు, అక్రమఅరెస్టులతో వేధింపులకు గురిచేయడంసరికాదు. ఇలాంటి చర్యలతో ఉద్యోగులు మనోభావాలు దెబ్బతిని మానసిక ఆందోళనకు గురై సక్రమంగా విధులు నిర్వర్తించలేరు. ఫలితంగా ప్రజాసమస్యలపై దృష్టి సారించకపోవడంతో కక్షిదారులు దస్త్రాలు పేరుకుపోయి అసమానతలు తలెత్తే ప్రమాదం ఉంది. అసలే సిబ్బంది కొరత ఉన్నా అదనపు సమయం పనిచేసి ప్రభుత్వం చేపడుతున్న కొంగొత్త పథకాలనూ ప్రజలకు చేరువ చేస్తున్న పనితీరు మరువరాదు. కావున ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సిపిఎస్ రద్దు చేయాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### తండ్రికి తగని తనయుడు

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికోసం తండ్రి వై.ఎస్సార్ సేవ చేసిన పార్టీకి ద్రోహం చేశారు. వేరు కుంపటి పెట్టుకుని ఓదార్పు యాత్ర చేశారు. కాంగ్రెస్ పార్టీ తనకి అన్యాయం చేసిందని ప్రజల వద్దఏడ్చుకున్నారు. వారు సానుభూతి పొంది ముఖ్యమంత్రి కాగలిగారు. పదవి కోసం అధికారం కోసం తాను ఎంతకైనా తెగిస్తానని నిరూపించుకున్నారు. కొడుకు జగన్‌కి విరుద్ధమైన మనస్తత్వం కలవారు వె.ఎస్సార్. ఆయన తన రాజకీయ జీవితంలో ఏనాడు పదవుల కోసం పాకులాడలేదు. పదవులు ఇచ్చినా ఇవ్వకపోయినా కడవరకు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారు. నమ్మకానికి, సేవాగుణానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్సార్.

-మిథునం, హైదరాబాద్

### పెంచుడేనా! తగ్గింపు లేదా?

దేశంలో నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచుడే గాని తగ్గింపు లేదు. సిలిండర్, పెట్రోల్, డీజిల్, బంగారు, వజ్రాలు, వెండి, కూరగాయలు, వస్తువులు, ఆహార పదార్థాలపై జిఎస్టీ, వస్త్రాలు,వాహనాల ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు, బ్యాంక్ రుణాల వడ్డీ రేట్లు ఒకటేమిటి అన్నీ పెరిగి సామాన్యుడు, మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడుతున్నారు. పెరుగుతున్న ధరలతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. ఒకపూట భోజనం కూడా చేయలేకపోతున్నారు. కావున ప్రభుత్వంధరల నియం త్రణ మార్గం వెతకాలి. సామాన్యులకు ఊరట కల్పించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తెలంగాణ అభివృద్ధే బిజెపి లక్ష్యం

*రాష్ట్రం ఏ రీతిన అభివృద్ధి జరగాలన్నదే బిజెపి తపన. ప్రజాసంక్షేమం కోసమే కెసిఆర్‌పై కొట్లాట. కానీ అభివృద్ధి ఊసెత్తని కెసిఆర్ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలలో తెలంగాణ వాటా కోసం తెలంగాణ గొంతెత్తిన మొదటిపార్టీ బిజెపి. గోదావరి జలాలతో తెలంగాణ సుభిక్షం కావాలని పాదయాత్రచేసిన పార్టీ బిజెపి. న్యాయంగా తెలంగాణకు దక్కాల్సిన 575టిఎంసిల లో 299 టిఎంసిలే చాలని తెలుగుదేశం నేతలతో ఒప్పందం చేసుకున్న ఘనుడు కెసిఆర్. ఇంతకంటే తెలంగాణకు జరిగిన అన్యాయం, దగా మరొకటి ఉండదు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతాల మధ్య అసమానతల గురించి పోరాడాం. కాని స్వరాష్ట్రంలో ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి మధ్య జిల్లా,జిల్లాలకు మధ్య అసమానతలు పెరగడానికి, అభివృద్ధిలో సమతుల్యత దెబ్బ తినడానికి కెసిఆర్ అసమర్థ విధానాలే కారణం కాదని ఏ తెలంగాణ బిడ్డ అయినా అనగలడా?*



బండి సంజయ్‌కుమార్

'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతాం- ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేస్తం' అని 1969లో ప్రజా సమితి సదస్సులో తెలంగాణ వైతాళికుడు, మహాకవి కాళోజీ అన్నారు. వలసలు పోయే దీనావస్థ పోవాలని, తెలంగాణ రాష్ట్రంలోనే కొలువులు కావాలని, నీళ్లు, నిధులు సొంత రాష్ట్రం ఉంటేనే సాకారం అవుతాయని కొట్లాడి తెలంగాణ సాధించుకున్నాం. మరి ఈ ఎనిమిదేళ్లలో మన గతిఏమైంది. మన బిడ్డలకు కొలువులు వచ్చినయా, మన బీడు భూములు పచ్చగైనయా, ధనికరాష్ట్రంగా ఉన్నతెలంగాణ నిధులు మన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడినాయా అన్నది మనమందరం ఆలోచించాలి. నేను లేకపోతే తెలంగాణ ఆగమవుతుందని కెసిఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారు. అసలు మీరు అధికారం చేపట్టాక సాధించిన ఘనత ఏమిటో శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ఉందా? 'ఆడలేక మద్దెలు ఓడి అన్నట్లు' మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వంపై నిందలు మోపేందుకు చేయని ప్రయత్నం లేదు. అభివృద్ధే ధ్యేయంగా దూసుకుపోతున్న నరేంద్ర మోడీపై మీరు చేసే విమర్శలు 'సూర్యుడిపై ఉమ్మివేసినట్టే' అనే విషయం తెలంగాణ ప్రజలకు ఇప్పటికే అర్థం అయింది. గతంలో నిధులన్నీ చిత్తూరుజిల్లాకు తరలించుకుపోతున్నారని ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో మీ ఎమ్మెల్యే బల్లగుద్ది ప్రశ్నించారు. ఈ విషయంపై ఆనాడు తెలంగాణ శాసనసభ్యులు ఒకరు కోర్టులో కేసు కూడా వేశారు. ఇప్పుడు స్వరాష్ట్రంలో జరుగుతున్నదేమిటో జగమెరిగిన సత్యం. గజ్వేలు, సిరిసిల్ల, సిద్ధిపేట మినహా రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల అభివృద్ధిపై కెసిఆర్ ప్రభుత్వం చర్చించగలదా? ఈరోజు ఎంపిటిసి మొదలు ఎమ్మెల్యే,ఎంపి వరకు తమ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే అధికారపక్షం గూటికి చేరాల్సిందేనని పరిస్థితి కల్పించారు. 2018లో కాంగ్రెస్ పార్టీ బిఫారమ్‌పై గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలను టిఆర్‌ఎస్ ఎల్పీలో విలీనం చేసుకుని కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారు. 2014లో తెలుగుదేశం నుండి గెలిచిన ఎమ్మెల్యేల విషయంలోనూ టిఆర్‌ఎస్ ఇదే అప్రజాస్వామిక వైఖరిని ప్రదర్శించింది. మరి అధికార పార్టీలోకి మారిన తరువాత వారి నియోజకవర్గాలలో జరిగిన అభివృద్ధి ఏమిటో ఆ ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు నాతోనే తెలంగాణలో ప్రజాస్వామ్యం నిలబడిందని సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. ప్రజాప్రతినిధులు రాజీనామా చేస్తే తప్ప వారు ప్రాతినిధ్యం వహించే ప్రాంతాలు అభివృద్ధి కావనే పరిస్థితి కెసిఆర్ తీసుకువచ్చారు. ప్రతిపక్ష పార్టీలో చేరి కూడా నియోజకవర్గం అభివృద్ధి సాధించవచ్చని రాజగోపాల్‌రెడ్డి నిరూపించారు. ఏళ్లతరబడి నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలన్నింటికీ రాజగోపాల్‌రెడ్డి రాజీనామా తరువాత మోక్షం లభిస్తుంది. అసలు కెసిఆర్ దృష్టిలో తెలంగాణ ఆగం కావడమంటే ఏమిటి? ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి కాకుండా వారి దైనందిన జీవితాలు అతలాకుతలం కావడమా? తమ పిల్లలకు నైపుణ్యమైన విద్య, ఏదైనా జబ్బు చేస్తే ఆధునికమైన వైద్యం అందించు కోగలడమా? ఈ రెండు విషయాలోల కెసిఆర్ తన హామీలను అమలు చేయ గలిగారా అన్నది తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. కేజీ టూ పిజి ఉచిత విద్య,ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ప్రతి మండల కేంద్రంలో నలుగురు డాక్టర్లతో 30 పడకల దవఖానా, ప్రతి నియోజకవర్గంలో వంద పడకలతో ఏరియా హాస్పిటల్ ఇవి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో హామీలు. తాను ఇచ్చిన ఏ హామీని కెసిఆర్ అమలు చేయలేదు. ఈ హామీలపై మాట్లాడేందుకు కెసిఆర్ నోరువిప్పకపోవడం వెనుక మతలబు ఏంటో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రాష్ట్రంలో 50 శాతానికి పైగాఉన్న బిసిలపట్ల కూడా కెసిఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బిసి విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.3,500 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో సర్పంచ్‌లు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. దళిత బంధు తరహాలోనే బిసిబంధు ప్రకటిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. ఇప్పుడు ఆఊసే ఎత్తడం లేదు. సబ్సిడీ రుణాల కోసం బిసి కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకున్న 5.50 లక్షల మంది గతనాలుగేళ్లుగా పడిగాపులు పడుతున్నారు. ఎంబిసి కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయిస్తామని చెప్పి ఆర్భాటం చేసి చివరకు మొండి చేయిచూపారు. నాయీ బ్రాహ్మణులు, రజకులు వంటి వృత్తిదారులకు సైతం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేయని మోసకారి ప్రభుత్వం కెసిఆర్‌ది. రాష్ట్రం ఏరీతిన అభివృద్ధి జరగాలన్నదే బిజెపి తపన. ప్రజాసంక్షేమం కోసమే కెసిఆర్‌పై కొట్లాట. కానీ అభివృద్ధి ఊసెత్తని కెసిఆర్ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలలో తెలంగాణ వాటాకోసం తెలంగాణ గొంతెత్తిన మొదటి పార్టీ బిజెపి. గోదావరి జలాలతో తెలంగాణ సుభిక్షం కావాలని పాదయాత్రచేసిన పార్టీ బిజెపి. న్యాయంగా తెలంగాణకు దక్కాల్సిన 575టిఎంసిల లో 299 టిఎంసిలే చాలని తెలుగుదేశం నేతలతో ఒప్పందం చేసుకున్న ఘనుడు కెసిఆర్. ఇంతకంటే తెలంగాణకు జరిగిన అన్యాయం, దగా మరొకటి ఉండదు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతాలమధ్య అసమానతల గురించిపోరాడాం. కాని స్వరాష్ట్రంలో ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి మధ్యజిల్లా, జిల్లాలకు మధ్య అసమానతలు పెరగడానికి, అభివృద్ధిలో సమతుల్యత దెబ్బతినడానికి కెసిఆర్ అసమర్థ విధానాలే కారణం కాదని ఏ తెలంగాణ బిడ్డ అయినా అనగలడా? రుణమాఫీ అమలు కాలేదు. కౌలు రైతులకు రక్షణ లేదు. గొర్రెల పంపిణీ ఆగిపోయింది. గిరిజనుల పోడుభూములకు పట్టాల సమస్య అటకెక్కింది. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదు. సొంత జాగా ఉన్నవాళ్లకు రూ.3 లక్షల సాయం అమలు కాలేదు. దళితబంధు అర్హులందరికీ అమలు చేస్తామన్న మాట మరిచారు. గిరిజనులకు ఆర్డినెన్సు తెచ్చి 10శాతం రిజర్వేషన్ ఇచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ఉద్యోగులు, పెన్షన్ దారులకు కనీసం సక్రమంగా వేతనాలు ఇవ్వలేని దుస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టివేశారు. విఆర్‌ఎలకు పేస్కేల్ ఇస్తామన్న హామీగాలిలో కలిసిపోయింది. ఈ రకంగా కెసిఆర్ పాలన వల్ల అన్ని రకాలుగా తెలంగాణ ఇప్పటికే ఆగమైంది. 'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా' అన్నట్లుంది కెసిఆర్ పాలన. ఎనిమిదేండ్ల తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై ఎక్కడలేని అక్కసు వెళ్లగక్కుతున్నారు కెసిఆర్. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి ఆ నెపం బిజెపిపై నెట్టాలనే కెసిఆర్ ఎత్తులను తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మరు. అసలు కెసిఆర్‌నే నమ్మేస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు. కెసిఆర్ కుటుంబ, నియంతృత్వ పాలనలో ఆగమైన తెలంగాణను రక్షించుకోవడమే తెలంగాణ ప్రజల తక్షణ కర్తవ్యం. తెలంగాణ ప్రజల ఈతక్షణ కర్తవ్యాన్ని నెరవేర్చే దిశలో బిజెపి అండదండగా ఉంటుంది. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అన్నారు మహాకవి దాశరథి అటువంటి భవ్యతెలంగాణ కోసమే బిజెపి పోరాడుతుంది. దీనికి యావత్ తెలంగాణ సమాజం అండగా నిలవాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాం. ●




(రచయిత: పార్లమెంటు సభ్యులు)

# కష్టాల కడలిలో కాంగ్రెస్ పార్టీ

డా.డి.వి.జి.శంకరరావు

కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల తరబడి పదవులు అనుభవించ ఇటీవల పార్టీని వీడిన గులాం నబీ ఆజాద్ ఆ పార్టీలో లోటుపాట్లను ఎత్తిచూపిస్తున్నారు. అందరికీ అవి తెలిసినవే అయినా ఆయన చెప్పడం కొంత విశేషం. ఆయన ఏమంటారంటే అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు స్పెషలిస్ట్ వైద్యం అవసరం. కానీ అదిప్పుడు కాంపౌండర్ల మీద ఆధారపడి ఉంది అని నిజమే. కానీ అది ఎలా ఉందంటే కన్నతల్లి బాగున్నంత సేపూ సేవలు పొంది, ఆవిడ అనారోగ్యం పాలైనప్పుడు వదిలిపారిపోతూ, ఈవిడనెవరికైనా చూపించండ్రా అంటూ సలహాలిచ్చిన కొడుకు వరుసలాగుంది. గులాం నబీ ఆజాద్ కాంగ్రెస్‌పార్టీకి అందించిన సేవలకన్నా ఆ పార్టీ ఆయనకిచ్చిన పదవులే ఎక్కువ. అయితే కాంగ్రెస్ పార్టీ గురించి ఆయన చెప్పింది వాస్తవదూరం కాదు, కానీ ఆయన చెప్పడమే అనౌచిత్యం. కాంగ్రెస్ కష్టాలు అకస్మాత్తుగా వచ్చినవి కావు. అలాగే బిజెపి కాంగ్రెస్‌ముక్త్ భారత్ ప్రతిజ్ఞవల్ల వచ్చినవీ కావు. స్వయంకృతం. దీర్ఘకాలికం. హైకమాండ్ భజనపరుల్ని నమ్మి, బలమైన నేతల్ని వదులుకుని ఊహల్లో బతకడం. రాష్ట్రాల వారీగా బలమైన నేతలుండేవారు. వాళ్లున్నంతవరకూ హస్తినలో పైరవీకారులకు ఊపిరి ఆడేది కాదు. వాళ్లని బలహీనపర్చడమో, వదిలించుకోవడమో ముఖ్యకార్యక్రమంఅయ్యేది. అక్కడే విచక్షణ ఉపయోగించాల్సిన అధ్యక్షులు ఆ పనిమాత్రం చేసేవారు కాదు. అహంకారంతో కొందరిని,నిర్లక్ష్యంతో కొందరిని అలా అలా వదులుకుంటూ వెళ్లారు. ఇప్పుడీ స్థాయికి చేరుకున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. చరిత్ర నుండి అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోగలిగితే రానున్న ఉపద్రవం చూడగలిగితే, అందుకు చేయాల్సింది అన్యమనస్కంతో ఉన్నరాహుల్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాలని ఒత్తిడి తేరాదు. అధ్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. మళ్లీ అభ్యర్థుల్లో కొందరికి గాంధీకుటుంబపు ప్రత్యేక ఆశీస్సులు ఉండరాదు. శశిథరూర్ లాంటివాళ్లు పోటీకి ముందుకు వస్తున్నప్పుడు సరేనని చెప్పగలగాలి. అదే పద్ధతిరాష్ట్రాల్లో కూడా అమలవ్వాలి. కాంగ్రెస్ ముందుగా తాను జాతీయపార్టీని అన్న సంగతి పక్కన పెట్టాలి. ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంలో ఎదగానికిప్రయత్నించాలి. అక్కడి నాయకత్వంపై పెత్తనం మాని, సహకారం అందించాలి. స్థానిక సమస్యల్ని నెత్తికెత్తుకుని, కొన్ని ప్రాంతీయ పార్టీల సమాఖ్యంగా ముందుబలపడాలి. అదే సమయంలో జాతీయసమస్యలపై తనదైన భిన్నవైఖరి ప్రదర్శించాలి. ఇప్పటికీ దేశంలో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్‌అంటే తెలిసిన వారు అంతో ఇంతో ఉన్నారు కాబట్టి అదేపునాదిగా మళ్లీ ఎదిగే ప్రయత్నాలు చేయాలి. బలమైన అధికారపక్షమే కాదు బలమైన ప్రతిపక్షం ఉండడం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరం. ●



# పౌష్టికాహార లోపాన్ని జయించలేమా?

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నది. కానీ చిన్నారులు పొత్తి కడుపుల్లోనే చిదిమిపోతున్నారనే నిజం చాలా మందికి తెలియదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో పోషకాహార లోపం సమస్యగా ఉంది. కానీ ఈ సమస్య తీవ్రత అన్ని దేశాల కంటే మనదేశంలో అధికంగా ఉంది. ఉండవలసిన బరువు కంటే తక్కువ బరువున్న పిల్లలు 40శాతం ఇండియాలోనే ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ప్రతి యేటా మనదేశంలో సగంవరకూ శిశుమరణాలు పౌష్టికాహార లోపంవల్లే సంభవిస్తున్నాయి. మహిళల్లో కూడా పౌష్టికాహార లోపం సమస్య తీవ్రంగాఉంది. 56 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు సర్వేలు తెలియచేశాయి. దీనికి కారణం పేదరికం, నిరక్షరాస్యత, ఎక్కువగా ఉన్న కుటుంబాల పిల్లల్లో పౌష్టికాహారం లోపాలు ఎక్కువగా ఉన్నాయి. పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఐసిడిఎస్, గర్భిణీల, బాలల ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతున్నాయి. మనదేశంలో1982 నుంచి పౌష్టికాహార వారోత్సవాలు జరుపుకుంటున్నాము. ప్రజల్లో పౌష్టికాహారంపై అవగాహన తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. యూనెసెఫ్ 2022 నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక భయానక నిజాలను బయటపెట్టింది. పౌష్టికాహార లోపంతో ఆరు నుంచి 36 నెలల్లోపు పిల్లలు 47శాతం మంది ఉండగా, ఆరు నుంచి ఎనిమిది నెలల్లోపు 52శాతం మంది పిల్లలు చనిపోతున్నారని వెల్లడించింది. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 33.23 లక్షల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని పోషక ట్రాక్‌యాప్‌లో పొందుపరచిన సమాచారం. అంతేకాకుండా గర్భస్థ శిశువుతోపాటు తల్లుల మరణాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మూడు పూటలు పిల్లలకు సరిపడ తిండిలేక న్యూమోనియాతో బాధపడుతూ 28.9 శాతం పిల్లలు ప్రతియేటా చనిపోతున్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార లోపంతో శరీరంలో కాల్షియం, ఐరన్ లోపం వల్ల ప్రసవం కాకుండానే 32శాతం మంది చనిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిరుపేదలు పిట్టల్లా రాలిపోతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పేదలను పూర్తిస్థాయిలో ఆదుకోవడం లేదని తెలుస్తోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రంలో రూపాయికే కిలో బియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ఆకలి చావులను నివారించవచ్చనని ప్రభుత్వంచెబుతున్నది. కానీ రూపాయి కిలోబియ్యం పంపిణీ చేసినప్పటికీ వాటికితోడు నిత్యావసర వస్తువులు అందుబాటులో లేవు. పైగా రాష్ట్రవ్యాప్తంగా 49 శాతం మంది కుటుంబాలకు మూడుపూటల తిండి దొరకడం లేదని సమాచారం. ఒకవేళ దొరికినా అన్నం కారంపొడి వేసుకొని తింటున్నారని పలు అధ్యయన నివేదికల్లో బయటపడింది. దీంతో ఆయా కుటుంబాలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకు సరైన పోషక విలువలున్న ఆహారం అందించడం లేదని తేలింది. చాలావరకూ అంగన్‌వాడీ కేంద్రాలు పెద్దగా నడవడం లేదని, ఈ కేంద్రాలకు సరఫరా చేసే ఆహారంలో నాణ్యత లేదని పలువురు ఆరోపించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులో మితిమీరిన అవినీతి ఉండడం వల్ల గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందక మృత్యువాతపడుతున్నారని తెలిసింది. ఇదిలా ఉండగా ఆకలిచావులు, వలసల నివారణకు యూపిఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ



ఉపాధి హామీ పథకాన్ని 2005 సంవత్సరంలో ప్రవేశపెట్టింది. ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంత కూలీల వలసల నివారణ జరిగినప్పటికీ 100 రోజుల పనులతో పేదరిక నిర్మూలనను రూపుమాపడం కష్టమని తెలుస్తుంది. 100రోజులు పని కల్పించినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మిగతా 100 రోజులు ఖాళీగా ఉండే పరిస్థితులున్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండకపోవడంతో గ్రామీణ కూలీలకు పనులు దొరకడం లేదు. దీంతో మరింత పేదరికంలోకి వెళ్లుతున్నట్లు పలు అధ్యయన సంస్థలు వెల్లడించాయి. దీన్నిబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలనకు పెద్దగా ఉపయోగకరంగా లేవని అర్థమవుతుంది. దీంతో ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు మెరుగైన ఉపాధి అవకాశాలతోపాటు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని పలువురు నిపుణులు చెబుతున్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది అక్షరసత్యం. ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం. రాష్ట్రం, దేశం బాగుంటుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారమే ప్రధానపాత్ర పోషిస్తోంది. పోషకాహారం, ఆహారం ఈ రెండూ కవల పిల్లల వంటివి. శరీరం విధులు నిర్వహించేందుకు కావాల్సిన శక్తిని అందిస్తూ ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి అవసరమైన శక్తిని అందించేదే నిజమైన పోషకాహారం. ఎదిగే వయసులో తగినంత పోషకాహారం లభించకపోతే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుంది. పిల్లల్లో శరీర పెరుగుదల చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక వారి ఆహారం పట్ల శ్రద్ధ పెట్టాలి. పోషకాహార లోపం గల పిల్లలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలి. బడికి వెళ్లే వయసుకంటే ముందున్న దశలోనే పిల్లలు ఎక్కువగా పోషకాహార లోపం, అనారోగ్యానికి గురయ్యే అవకాశాలుంటాయి. వీరిలో పోషకాహారలేమి, అంటువ్యాధులను ఆకర్షిస్తాయి. బియ్యం, గోధుమలు, జొన్నలు, రాగులు, నూనె మొదలగునవి శక్తినిచ్చే ఆహార పదార్థాలైతే, పప్పుధాన్యాలు, సోయాచిక్కుడు, పాలు,మాంసం, గుడ్లు, మొదలగునవి పెరుగుదలకు తోడ్పడే ఆహారపదార్థాలు. ఆకుకూరలు, పండ్లు మొదలగునవి శరీర రక్షణకుతోడ్పడే ఆహార పదార్థాలు. కానీదేశంలో 80శాతం మంది ప్రజలు పోషకాహార లోపంతోబాధపడుతున్నారు. దీనికి కారణాలు అనేకం. ఈ సమస్య తీవ్రతను గుర్తించి భారత ప్రభుత్వం సెప్టెంబరు 1 నుండి 7వరకు పోషకాహార వారోత్సవాలు నిర్వహిస్తోంది. 'మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యానికి పునాది' వాటిలో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్,విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలన్నీ ఉండాలి. మనిషి మానసికంగా శారీరకంగా ఎదిగేందుకు ఎంతోఉపకరిస్తాయి. ఈ రకమైన సమతులఆహారాన్ని తీసుకోలేనిస్థితే పోషకాహార లోపానికి దారితీస్తుంది. పోషకాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యక్తి, కుటుంబం, సమాజంపైనా ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. ఈ లోపాలు అధికోత్పత్తిని దెబ్బతీసి పేదరికాన్ని పెంచుతుంది. అందుకే ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఐసిడిఎస్, ఆరోగ్యశాఖలు కీలకంగా కృషి చేస్తున్నాయి. దాదాపు రెండున్నర దశాబ్దాల కాలంలో సరైన పోషకాహారం కరవై రక్తహీనత వల్లఎన్నో అనర్థాలు దాపురించాయని ఇదివరకే కేంద్ర ఆరోగ్య పరిశోధన నివేదిక వెల్లడించింది. తెలుగురాష్ట్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు అందించే ఆహార లోపభూయిష్టంగా ఉందనీ, అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లు, బియ్యం, సరఫరా అవుతున్నాయని ఆరోపణలున్నాయి. నేటిబాలలే రేపటి పౌరులు. అటువంటి పౌరులు ఉత్పాదక శక్తి కలిగి వుంటే వారిని మించిన పెట్టుబడి మరొకటి లేదు. శాస్త్రీయ ఆహార అలవాట్లు, పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం, ఆహారం పై శ్రద్ధ వహించాలి. ప్రజలను ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్యవంతులను చేయాలి. ●

# సోవియట్ సంస్కరణల రూపశిల్పి మిఖాయిల్ గోర్బచేవ్ కన్నుమూత



**మాస్కో, సెప్టెంబరు 1:** సోవియట్ యూనియన్ చిట్టచివరినేత మిఖాయిల్ గోర్బచేవ్ 91వ ఏట పరమపదించారు. ఇటీవలికాలంలో ఆయనసుదీర్ఘకాలం పాటు అస్వస్థతకు లోనయ్యారు. వయోభారం మీదపడుతుండటంతో ఆయన తరచూ ఆసుపత్రికి వెళ్లివస్తున్నారు. మూత్రపిండాలకు సంబంధించిన సమస్యతో బాధపడుతూ ఆయన మళ్లీ ఆసుపత్రిలో చేరినట్లు గడచిన జూన్‌నెలలోనే మీడియా ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఆయన మృతికి అసలు కారణం మాత్రమే ఇప్పటిక ఈప్రకటించలేదు. రష్యా ప్రముఖ నేతల అంత్యక్రియలునిర్వహించే నోవోదెవిచి స్మశాన వాటికలోనే ఆయన్ను కూడా సమాధిచేస్తారని ఆయన సన్నిహితులు తెలిపారు. అయితే ఆయనకు ప్రభుత్వ లాంఛనాలతో అత్యంతక్రియలు జరుగుతాయా లేదా అన్నది కూడా స్పష్టంకాలేదు. 1985నుంచి సోవియట్ అద్యక్షునిగా బాద్యతలునిర్వహించిన గోర్బచేవ్ మంది దౌత్యబంధాలనను కొనసాగించారు. రష్యా బయట ప్రపంచంలో ఆయన్ను అత్యున్నతస్థాయిలో గౌరవాన్నిచ్చేవారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జెనరల్ ఆంటోనియో గ్యుటరెస్ మాట్లాడుతూ ప్రపంచం ఒక దిగ్గజనాయకుడిని కోల్పోయిందని, శాంతికోసం నిర్విరామంగా కృషిచేసిన యోధుడని కొనియాడారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అస్వస్థతతోనే ఆయన చనిపోయినట్లు ఆయన చికిత్స పొందిన మాస్కో ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత అద్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు గోర్బచేవ్‌కు అభిప్రాయబేధాలున్నాయి. పుతిన్ చివరిసారిగా 2006లో గోర్బచేవ్‌ను కలుసుకున్నారు. ఉక్రెయిన్‌పై పుతిన్ దండయాత్రపట్ల గోర్బచేవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం. బ్రిటన్‌ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్; అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయేన్‌లు గోర్బచేవ్‌మృతికి సంతాపం ప్రకటిస్తూ ప్రపంచదేశాల్లో శాంతిస్థాపనకు అవిరళకృషిచేసిన నేత గోర్బచేవ్ అని నివాళి అర్పించారు. సోవియట్‌యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగాపనిచేసిన గోర్బచేవ్ తదనంతరం ఆ పార్టీకి డిఫ్యాక్టోనేతగా ఎదిగారు. 54 ఏళ్లవయసులోనే ఆయన అధికార మండలికి అతిపిన్న వయసు నేతగా వచ్చారు. ఆయనకు ముందు కొన్‌స్టాంటిన్ చెర్నెంకో 73 ఏళ్లవయసులో చనిపోయారు. ఆతర్వాత గోర్బచేవ్ ఆపదవిని చేపట్టారు. ప్రభుత్వ వ్యవస్థల్లో పెరిస్ట్రోయికా విధానాలను తీసుకువచ్చినతర్వాత మార్కెట సంస్కరణలను గోర్బచేవ్‌ప్రవేశపెట్టారు. అమెరికా వంటి దేశాలతో ఆయుధ నియంత్రణ ఒప్పందాలు కూడాచేసుకున్నారు. అయితే తూర్పు యూరోపియన్ దేశాల్లోని కమ్యూనిస్టు నేతలకు వ్యతిరేకంగా జోక్యానికి మాత్రం తిరస్కరించారు. 1979నుంచి ఆఫ్ఘనిస్తాన్‌పై సోవియట్‌కొనసాగించిన దాడికి ముగింపుపలికారు. తన కొత్తవిధానం గ్లాస్‌నోస్త్ ద్వారా ప్రజలు ప్రభుత్వంపై బహిరంగంగానే విమర్శలు చేసేందుకు సరళీకృతంచేసారు. 1991లో కొన్ని శక్తులు తిరుగుబాటుకు యత్నించి విఫలం అయ్యాయి.

## శ్రీలంకకు ఐఎంఎఫ్ 2.9 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం

**కొలంబో, సెప్టెంబరు 1:** ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకతో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) సిబ్బంది స్థాయి ఒప్పందానికి వచ్చింది. ఆ దేశంలోని రుణదాతలు నుంచి వచ్చే హామీల మేరకు శ్రీలంకకు 2.9 బిలియన్ డాలర్ల నిధుల సౌలభ్యతను పొడిగించే అవకాశాలున్నాయి. ఎక్స్ టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ (ఇఎఫ్ఎఫ్) కింద దాదాపు 2.9 బిలియన్ డాలర్లను రెండేళ్లల్లో తిరిగి చెల్లించేలా శ్రీలంక ఆర్థిక విధానాలకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ఐఎంఎఫ్ సిబ్బంది, శ్రీలంక అధికారులు సిబ్బంది స్థాయిలో ఒప్పందం జరిగిందని ఐఎంఎఫ్ మిషన్ శ్రీలంకలో తన పర్యటన ముగింపు సందర్భంగా గురువారం ప్రకటించింది. ఐఎంఎఫ్ నుంచి తనకు అందనున్న నూతన ఆర్థిక మద్దతు కార్యక్రమం కింద శ్రీలంక కొన్ని లక్ష్యాలను ఏర్పచుకుందని ఐఎంఎఫ్ పేర్కొన్నది. అందులో భాగంగా దేశ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని, రుణ స్థిరత్వాన్ని పునరుద్ధరిం చడంతోపాటు ఆర్థిక స్థిరత్వాన్ని గాడిలో పెట్టడమే కాకుండా దేశంలోని అట్టడుగు వర్గాలను రక్షించడం వంటివి ఉన్నాయని వెల్లడించింది. అలాగే దేశ పురోగతికి ఎదురవుతున్న అడ్డంకులను తొలంగించుకోవడమే కాకుండా దేశంలో అవినీతిని అంతమొందించ డానికి నిర్మాణాత్మక సంస్కర ణలను శ్రీలంక లక్ష్యంగా పెట్టుకున్నదని ఐఎం ఎఫ్ వెల్లడించింది.

## వాణిజ్య ఎల్పీజి ధర తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వాణిజ్య అవసరాల కోసం వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ రేటు తగ్గింది. ఒక్కో గ్యాస్ కనెక్షన్‌పై రూ.91.50 పైసల మేర తగించాయి చమురు కంపెనీలు. గురువారం తెల్లవారు జామున నుంచి ఈ ధరలు అమల్లోకి వచ్చాయి. వాణిజ్య అవసరాల కోసం వినియోగించే 19 కేజీల బరువు ఉండే వంటగ్యాస్ సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం ఇదివరకు వరుసగా పలు మార్లు రేట్లను పెంచింది. గతయేడాది నవంబర్, డిసెంబర్‌లో ఈ కేటగిరీకి చెందిన వంటగ్యాస్ సిలిండర్లపై మోపిన భారం రూ.369.50పైసలు. నవంబర్‌లో 266 రూపాయలు, డిసెంబర్‌లో రూ.103.50 పైసలను పెంచింది. ఫలితంగా దేశవ్యాప్తంగా కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల ధరలు ఆకాశాన్నంటాయి.



రూ.2వేలను దాటేశాయి. ఈ యేడాది కూడా రెండుసార్లు వాటిపై భారాన్ని మోపింది. మార్చి 1వ తేదీన 105 రూపాయలు, ఏప్రిల్ 1వ తేదీన ఏకంగా 250 రూపాయలను పెంచింది కేంద్ర ప్రభుత్వం. మే 1వతేదీన రూ.100 భారాన్ని అధికంగా మోపింది. పలు నగరాల్లో వాణిజ్య సిలిండర్ల ధర రూ.2400లను దాటేసింది. ఈ పెంపు పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. హోటళ్ల మనుగడ తలకిందులైంది. కమర్షియల్ వంటగ్యాస్‌ను వినియోగించే చిరు వ్యాపారులు ఇప్పటికే అనేక ఇక్కట్ల బారినపడ్డారు. దీనికితోడు హోటళ్లలో వినియోగించే సిలిండర్ల ధర పెరగడం వల్ల వ్యాపార కార్యకలాపాలు మరింత దెబ్బతిన్నాయి. వారికి ఊరట కలిగించేలా, ఇదివరకు కమర్షియల్ ఎల్పీజీ వంటగ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించింది కేంద్రం.

## ప్రపంచదేశాల్లో మళ్లీ పెరుగుతున్న వైరస్ 60.83 కోట్లకు వైరస్ బాధితులు, 64.96 లక్షలమంది మృతి

**జెనీవా, సెప్టెంబరు 1:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ విజృంభిస్తోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు కొత్తవి బయటపడుతున్నాయి. పదిలక్షల జనాభాలో 78 వేలమంది కరోనాబారినపడుతుంటే 833 మంది చనిపోతున్నారు. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 60.83 కోట్లమందికి వైరస్‌సోకి 64.96 లక్షలమంది చనిపోయారు. మరో 42,995 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.18 కోట్లమందికి వైరసక్షసోకి 19.03 లక్షలమంది చనిపోయారు. మరో 9182 మందిపరిస్థితిఆందోళనగా ఉంది. రికవరీలు 21.55 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 43.04 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.43 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.24 లక్షలమంది చనిపోయారు. మరో 9387 మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 10.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.37 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.67 లక్షలమంది చనిపోయారు. మరో 12,746 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## మీ ఆఫీసునుంచే బిజెపికి లీకులు వెళుతున్నాయ్ జార్ఖండ్ గవర్నర్‌తో మహాకూటమి నేతల భేటీ

**రాంచి, సెప్టెంబరు 1:** రాష్ట్రంలోని మహాకూటమి ప్రభుత్వాన్ని నిర్వీర్యంచేసేందుకు చేస్తున్న కుట్రలపై కూటమి నేతలు ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ నాయకత్వంలోరాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్‌ను కలిసి చర్చలుజరిపారు. గవర్నర్ కార్యాలయం నుంచి వస్తున్న లీకులే ఈ అలజడికి కారణం అవుతున్నాయని నాయకులు ముఖ్య మంత్రి గవర్నర్‌కు ఫిర్యాదుచేసారు. మీ కార్యా లయం నుంచి వస్తున్న లీకులు కారణంగానే అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో అలజడికి కారణం అయిందని, అంతే కాకుండా పాలనా యంత్రాంగాన్ని సైతం పక్క దోవ పట్టించేదిగా ఉందని, సుపరిపాలనను విచ్ఛిన్నం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభు త్వాలను నిస్తేజ పరిచేందుకు ఇలాంటి లీకులు విచ్ఛిన్నకర శక్తులుగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి సోరెన్ ఎమ్మెల్యేగా అనర్హతవేటు ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపించదని, సోరెన్



కాకుంటే మరో జెఎం ఎం నేత ఎన్నికవుతారని గవర్నర్ వెంటనే ఎన్నికల సంఘంనుంచి వచ్చిన ప్రతిపాదనలను వెల్లడించాలని వారు డిమాండ్ చేసారు. కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ బంధు టిర్కే మాట్లాడుతూ గవర్నర్ తమ కార్యా లయం నుంచి ఎలాంటి లీకులు రాలేదని రెండు రోజుల్లో ఈ అనర్హత అన్న అంశంపై స్పష్టత ఇస్తామన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7,946 మృతులు 37 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,33,762

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,946కేసులు నమోదయ్యాయి. 37మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,33,762కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,45,680మంది కోలుకోగా 60,171 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# ఢిల్లీలో ఆపరేషన్ లోటస్ విఫలం - విశ్వాస పరీక్షలో నెగ్గిన కేజ్రీవాల్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఢిల్లీ అసెంబ్లీలో గురువారం జరిగిన విశ్వాస పరీక్షలో సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం నెగ్గింది. విశ్వాస పరీక్షలో కేజ్రీవాల్‌కు మద్దతుగా 58 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. ఢిల్లీ అసెంబ్లీలో 70స్థానాలు ఉన్నాయి. ఇందులో 62 మంది ఆప్ ఎమ్మెల్యేలు ఉండగా, బిజెపికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నాయి. విశ్వాస పరీక్షలో నెగ్గిన అనంతరం కేజ్రీవాల్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రతిపక్ష బిజెపి పన్నిన ఆపరేషన్ కమలం విఫలమైందన్నారు. ఢిల్లీలో ఒక ఆప్ ఎమ్మెల్యేను కొనుగోలు చేయడంలో కూడా బిజెపి విజయం సాధించలేదన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు నిజాయితీపరులని, ఒక్క ఎమ్మెల్యే కూడా అమ్ముడుపోలేదని స్పష్టం చేశారు. తమకు అసెంబ్లీలో 62 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, ఇద్దరు విదేశాల్లో ఉన్నారని, ఓ సభ్యుడు జైల్లో ఉన్నాడని అన్నారు. మరో సభ్యుడు శాసన సభ స్పీకర్ అని తెలిపారు. కాగా ఢిల్లీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆ రాష్ట్ర సిఎం అరవింద్ కేజ్రీవాల్ గత కొంత కాలంగా ఆరోపిస్తున్న



విషయం విదితమే. ఇతరరాష్ట్రాల్లో పనిచేసిన ఆపరేషన్ లోటస్ ఢిల్లీలో పని చేయదని, తమ ఎమ్మెల్యేలు నిజాయిగతీ పరులని కంకరణబద్ధులని పార్టీపై అత్యంత విశ్వాసంతో ఉన్నవారని అందుకే బిజెపి వేసే బిస్కెట్లను తృణప్రాయంగా త్యజిస్తారని ఆయన అన్నారు. ఆప్‌ను వీడి బిజెపిలో చేరితో ఒక్కో ఎమ్మెల్యేకు రూ.20 కోట్లు ఆఫర్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ అసెంబ్లీ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి, సొంత ప్రభుత్వంపైనే సిఎం కేజ్రీవాల్ విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఢిల్లీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా ఇంటిపై సోదాలు, దాడులు జరిగిన తర్వాత గుజరాత్ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓట్లశాతం నాలుగుశాతంపెరిగిందని, సిసోడియాకనుక అరెస్టు అయితే మోడీ,అమిత్‌షాల రాష్ట్రంలో ప్రజల ఓట్ల ఆదరణ ఆరుశాతానికిపైబడి ఉంటుందన్నారు.

## డాక్టర్ల నిర్లక్ష్యం.. ఆసుపత్రి ఎదుటే ప్రాణాలు విడిచిన పసికందు

**భోపాల్, సెప్టెంబరు 1:** వైద్యుల నిర్లక్ష్యం లోకం తెలియని ఓ పసివాడి నిండుప్రాణాన్ని బలి తీసుకుంది. ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు పట్టించుకోకపోవడంతో ఓ ఐదేళ్ల చిన్నారికి తల్లి ఒడిలోనే నూరేళ్లు నిండిపోయాయి. గుండెల్ని పిండేసే ఈ అమానవీయ ఘటన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో చోటు చేసుకుంది. జబల్‌పూర్‌కు చెందిన సంజయ్ పాండ్రే దంపతుల ఐదేళ్ల కుమారుడు రిషి అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో అతడిని స్థానిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రానికి తీసుకొచ్చారు. అయితే వైద్యులెవరూ అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రి బయటే కూర్చున్నారు. గంటలకొద్దీ ఎదురుచూసినా అనారోగ్యంతో బాధపడుతున్న ఆ బాలుడికి వైద్యం అందించేందుకు డాక్టర్‌గానీ, ఆసుపత్రి సిబ్బందిగానీ రాలేదు. దీంతో తల్లి ఒడిలోనే ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఘటనపై సదరు ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వర్తిస్తోన్న డ్యూటీ డాక్టర్‌ను వివరణ కోరగా ఆయన చెప్పిన సమాధానం విని అంతా అవాక్కయ్యారు. ముందు రోజు తన భార్య ఉపవాసం చేసిందని, అందుకే తాను ఆరోగ్యకేంద్రానికి ఆలస్యంగా వచ్చానని ఆయన చెప్పడం గమనార్హం. ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో ఆరోగ్యవ్యవస్థలోని లోపాలు ఈ ఘటనతో మరోసారి బయటపడ్డాయి. కొద్ది రోజుల క్రితమే జబల్‌పూర్‌లోని మరో ఆరోగ్యకేంద్రంలో ఆర్థిక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఓ వైద్య దంపతులు 70 మంది ఆయుష్మాన్ భారత్ కార్డుదారులను ఆసుపత్రికి బదులుగా హోటల్‌కు చేర్పించి చికిత్స అందించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి.

# ఢిల్లీ విశ్వాస తీర్మానంపై బహిష్కృత ఎమ్మెల్యేల డిమాండ్‌కు స్పీకర్ నో

**న్యూఢిల్లీ, సెప్టెంబర్1:** ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలంతా తనతో పాటే ఉన్నారని, ఒక్కరు కూడా బిజెపికి అమ్ముడుపోరని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశం జరుగుతున్న సందర్భంలో వ్యతిరేక నినాదాలు చేస్తూ సభకు ఆటంకం కలిగిస్తున్నారని ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేలను స్పీకర్ మార్షల్స్‌తో బయటకు పంపించారు. విశ్వాస తీర్మానం ప్రతిపక్ష సభ్యులు లేకుండా ప్రవేశపెట్టారని, తమ ప్రమేయం లేకుండా చేశారని అసెంబ్లీ నుండి బయటికి పంపించిన ముగ్గురు బిజెపి సభ్యులు ప్రశ్నించగా అందుకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఆ విషయం గురించి వాగ్వాదానికి దిగవద్దని డిప్యూటీ స్పీకర్ రాః బిర్లా తిరస్కరించారు. ఆప్ ఉపముఖ్యమంత్రి సిసోడియా ఇల్లు, కార్యాలయాలపై సిబిఐ దాడులకు ఆదేశించిన బిజెపి ఆ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను డబ్బు ఆశ చూపి తమ వైపు తిప్పుకోవాలని చూశారని అయినప్పటికీ ఒక్క ఎమ్మెల్యే కూడా ఆపరేషన్ లోటస్ ఒత్తిడికి లోను కాలేదని, వారి ఆటలు సాగలేదని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అసెంబ్లీలో బిజెపిని ఎద్దేవా చేశారు. తీ ర్మానం



తిరిగి ప్రవేశ పెట్టాలన్న బిజెపి సభ్యుల డిమాండ్ ను డిప్యూటీ స్పీకర్ బిర్లా ఖండిం చారు. తీర్మానంపై తిరిగి చర్చ కుదరదని ఆ విష యంపై నిర్ధారణ వ్రార్తుంయందని వివరించారు. మంచినీటి కొరత, ప్రపంచంలోనే అత్యంత కాలుష్యంతో ఉన్న దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యల వంటి అంశాలు అసెంబ్లీలో చర్చించాల్సి ఉండగా ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తనకు 62 మంది ఆప్ ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ బలపరీక్ష చేస్తూ డ్రామా ప్రదర్శించారని ప్రతిపక్ష నేత రామ్‌విర్ సింగ్ బిధూరి నిరసన తెలిపారు. దేశంలోని బిజెపియేతర ప్రభుత్వాల్లో ఏం జరుగుతుందో తెలిసేందుకు బలపరీక్ష అవసరముందని బిర్లా స్పష్టం చేశారు. ప్రతిపక్షం ఏం చేయాలనుకుందో విశ్వాసతీర్మానంలో ఒకేసారి తేలిపోయిందన్నారు. అసెంబ్లీ నుండి బయటికి పంపిన బిజెపి ఎమ్మెల్యేలు విజేంద్ర గుప్తా, అభయ్ వర్మ, మోహన్‌సింగ్ బిష్ట్‌లకు ఎటువంటి పశ్చాత్తాపం లేదని బిర్లా పేర్కొన్నారు. బిధూరి సమక్షంలో జరిగిన తీర్మానం రోజు బిజెపి ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశమివ్వలేదని బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అసెంబ్లీలో కేజ్రీవాల్ బలపరీక్ష అనంతరం ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి నివాసం ముందు నిరసనకు దిగారు. అవినీతికి పాల్పడుతున్న కేజ్రీవాల్ ప్రభుత్వం అసెంబ్లీలో తన బలాన్ని నిరూ పించుకుంటూ ప్రతిపక్షాల గొంతు నొక్కు తున్నదని బిజెపి ఎమ్మెల్యే విజేందర్ గుప్తా దుయ్యబట్టారు.

## ఆస్ట్రేలియా రోడ్డుప్రమాదంలో పంజాబీ గాయకుడు మృతి



**కాన్‌బెర్రా, సెప్టెంబరు 1:** ఆస్ట్రేలియాలో జరిగిన రోడ్డుప్రమాదంలో పంజాబీ గాయకుడు నిర్వాయిర్‌సింగ్‌చనిపోయాడు. మూడు వాహనాలు ఢీకొన్న సంఘటనలో మెల్‌బోర్న్‌ప్రమాదంలో ఈ గాయకుడు చనిపోయినట్లు పోలీసులు ధృవీకరించారు. కియా సెడాన్‌పై అతివేగంగా వెళుతు వాహనాలు ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. డిగ్గర్స్ రెస్ట్‌వద్ద బుల్లా డిగ్గర్స్ రోడ్డులో మధ్యాహ్నంఈప్రమాదంచోటుచేసుకుందని తెలిపారు. 23ఏళ్ల కియాసెడాన్ డ్రైవర్‌ను అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. 42 ఏళ్ల సింగ్ తన ఉద్యోగం ఉన్న సైట్‌కు వెళుతుండగా ఈసంఘటన చోటుచేసుకుంది. కియా వాహనం అదుపుతప్పి మరో రెండు వాహనాలను ఢీకొనడంతోపాటు ఒక జీప్‌ను కూడా ఢీకొన్నది. డిగ్గర్స్ రెస్ట్‌వద్ద జరిగిన ఈప్రమాదంలోనే గాయకుడు చనిపోయాడు. జీప్‌లో ఉన్న ఒక మహిళకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

## కర్ణాటకను అవినీతికి రాజధానిగా మార్చేసిన బిజెపి

### పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ధ్వజం

**బెంగళూరు, సెప్టెంబరు 1:** బిజెపిపై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బిజెపి పాలనలో దేశ అవినీతి రాజధానిగా కర్ణాటక తయారైందని, దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే హిజాబ్, హలాల్, ఈద్గా వంటి సమస్యను బిజెపి తెరపైకి తెస్తోందని ఆయన అన్నారు. విద్యాసంస్థల్లో హిజాబ్‌ను ధరించడం అనేది గత యేడాది కర్ణాటకలో ఉద్రిక్తతలకు దారితీసిన సంగతి విదితమే. ఇప్పుడు బెంగళూరులోని ఈద్గా మైదానంలో గణేశ్ చతుర్థి వేడులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినివ్వడం, దాన్ని హైకోర్టు సమర్థించడం, ఆ తర్వాత ప్రభుత్వ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించడం జరిగింది. వీటన్నింటి నేపథ్యంలో డికె స్పందించారు. రాష్ట్రంలో జరుగుతున్న అంతులేని అవినీతిపై ప్రధాని మోడీకి కాంట్రాక్టర్ల అసోసియేషన్ లేఖ రాసిందని, లేఖ రాయాల్సిన పరిస్థితి వారికెందుకు దాపురించిందని డికె ప్రశ్నించారు. తాను తినను, ఎవరినీ తిననివ్వనని ప్రధాని మోడీ అంటుంటారని, అలాంటప్పుడు కర్ణాటకలో ఏం జరుగుతోందంటూ ప్రధానిని కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఎందుకు ప్రశ్నించిందని అడిగారు. కర్ణాటకలోని అవినీతి గురించి ప్రధానికి కాంట్రాక్టర్ల అసోసియేషన్ లేఖ రాయడం ఇది రెండోసారని చెప్పారు. ప్రాజెక్టు విలువలో 40శాతాన్ని ప్రభుత్వ అధికారులకు లంచాలుగా ఇవ్వాల్సి వస్తోందని కాంట్రాక్టర్లు వాపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 10 శాతం మాత్రమే లంచాలుగా ఇచ్చేవారమని ప్రధానికి రాసిన లేఖలో కాంట్రాక్టర్లు పేర్కొన్నారని, రాష్ట్రం ఎటు పోతోందని ప్రధానిని వారు ప్రశ్నించారని తెలిపారు. విద్యావ్యవస్థలో కూడా అంతులేని అవినీతి ఉందని డికె చెప్పారు. సర్టిఫికెట్ల రెన్యువల్స్‌కు, ఫైర్, సేఫ్టీ క్లియరెన్స్‌కు అధికారులకు భారీగా లంచాలను ఇవ్వాల్సి వస్తోందని మోడీకి రెండు స్కూల్స్ అసోసియేషన్ల లేఖలు రాశాయని తెలిపారు. వీకర్ సెక్షన్ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను పొందాలన్నా లంచాలు ఇవ్వాల్సి వస్తోందని లేఖలో వారు పేర్కొన్నారని చెప్పారు.

# ఆప్ ఎమ్మెల్యేలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ పరువునష్టం దావా!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాపై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు చేసిన అవినీతి ఆరోపణలు కొత్త వివాదానికి దారి తీశాయి. దీంతో ఈ పరిణామాలపై ఎల్‌జి తీవ్రంగా స్పందించారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసి, తన పరువుకు భంగం కలిగించినందుకు గాను ఆప్ నేతలపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఆప్ ఎమ్మెల్యేలు ఆతిషి, సౌరభ్ భరద్వాజ్, దుర్గేశ్ పాఠక్ సహా పలువురు నేతలపై పరువునష్టం దావా వేయాలని నిర్ణయించుకున్నట్లు సక్సేనా వెల్లడించారు. లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాపై ఇటీవల ఆప్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2016లో జరిగిన నోట్ల రద్దు సమయంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్‌గా ఉన్న సక్సేనా తన ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి రూ.1400 కోట్ల విలువైన పాత నోట్లను మార్పిడి చేయించారని ఆప్ ఎమ్మెల్యే



దుర్గేశ్ పాఠక్ అసెంబ్లీ వేదికగా ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరపాలని ఆప్ డిమాండ్ చేస్తోంది. ఆప్ ఆరోపణలను సక్సేనా తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. తప్పుడు ఆరోపణలపై అరవడం, నిజాల కోసం ఒత్తిడి చేసినప్పుడు క్షమాపణలు చెప్పడం కేజ్రీవాల్ అండ్ కంపెనీకి అలవాటే. ఆప్ నేతలు చేస్తోన్న అవాస్తవ, పరువు నష్టం కలిగించే తప్పుదోవ పట్టించే ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. వారిపై న్యాయపరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించుకున్నాం అని సక్సేనా వెల్లడించారు. నోట్ల రద్దు సమయంలో ఖాదీ గ్రామోద్యోగ్ భవన్ ఖాతాలో రద్దయిన నోట్లు జమ అయిన విషయం తెలియగానే విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు ఎల్‌జి కార్యాలయం ఈ సందర్భంగా వెల్లడించింది. నలుగురు ఉద్యోగులను కూడా విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు చెప్పారు. సిబిఐ విచారణలో రూ.17.07 లక్షల రద్దయిన నోట్లు జమ అయినట్లు తేలిందని ప్రస్తుతం ఈ కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని తెలిపింది. కేవలం రూ.17 లక్షలకు సంబంధించిన ఈ వ్యవహారాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ రూ.1400 కోట్లుగా పేర్కొంటూ తప్పుడు ఆరోపణలు చేస్తోందని సక్సేనా దుయ్య బట్టారు. ఇవి కేవలం కల్పిత ఆరోపణలేనని, అబద్ధాలకోరులు తప్ప కుండా పర్యవసనాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు.

## అయిదో పెళ్లికి సిద్ధపడ్డ తండ్రి తన్ని తిక్క కుదిర్చిన పిల్లలు

**లక్నో, సెప్టెంబరు 1:** ఆ వ్యక్తికి అప్పటికే నాలుగు పెళ్లిళ్లు అయ్యాయి. ఏడుగురు పిల్లలున్నారు. అయినప్పటికీ మరో వివాహానికి సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలిసి అతడి రెండో భార్య, ఏడుగురు పిల్లలు, బంధువులు వివాహాన్ని అడ్డుకున్నారు. భార్య, పిల్లలు పెళ్లి కుమారుడిగా ముస్తాబైన అతడిపై దాడి చేసి కొట్టారు. ఈ ఘటనతో ఒక్కసారిగా షాక్‌కు గురైన వధువు అక్కడి నుంచి భయపడి పారిపోయింది. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లాలో జరిగింది. యూపిలోని మొహల్లా పటియాకు చెందిన 55 యేళ్ల ఓ వ్యక్తి రోడ్డు కాంట్రాక్టర్. అతడిని గతంలోనే నాలుగు పెళ్లిళ్ల అయ్యాయి. మొదటి భార్యకు విడాకులు ఇచ్చి రెండో వివాహం చేసుకున్నాడు. రెండో భార్యకు ఏడుగురు సంతానం. అయితే గత ఆరునెలల నుంచి రెండో భార్యకు దూరంగా ఉంటున్న అతడు ఆమెకు సైతం విడాకులు ఇచ్చాడు. అనంతరం రహస్యంగా మరో రెండు పెళ్లిళ్ల చేసుకున్నాడు. ఈ విషయాన్ని ఆయన కూతురు తెలిపింది. అయితే రహస్యంగా మరో పెళ్లి చేసుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. ఇంతలో ఈ సమాచారం తన రెండో భార్య, పిల్లల చెవిన పడడంతో వారు పెళ్లి జరుగుతున్న ప్రాంతానికి బంధువులతో సహా వచ్చి అడ్డుపడ్డారు. అతడిపై దాడి చేసి కొట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## పోర్చుగల్‌లో భారతీయ గర్భిణి మృతి ఆ దేశ ఆరోగ్యమంత్రి రాజీనామా



లిస్బన్, సెప్టెంబరు 1: పోర్చుగల్‌లో సరైన సమయంలో వైద్యం అందక భారతదేశానికి చెందిన ఓ గర్భిణి మృతి చెందడంతో ఆ దేశ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పోర్చుగల్ ఆరోగ్యశాఖ మంత్రి మార్టా టెమిడో తన పదవికి రాజీనామా చేశారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా టీకా వేయించడంతో మార్టా విజయం సాధించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే గర్భంతో ఉన్న భారత పర్యాటకురాలు సరైన వైద్యం అందక గుండెపోటులో మృతి చెందడంతో నైతిక బాధ్యతవహిస్తూ ఆరోగ్యమంత్రి మార్టా టెమిడో తన పదవికి రాజీనామా చేశారు. రాజధాని నగరం లిస్బన్‌లోని శాంటియా మారియా ఆసుపత్రిలో నియోనాటాలాజీ విభాగం కిక్కిరిసిపోవడంతో 34యేళ్ల భారతీయ గర్భిణిని అక్కడి నుంచి అంబులెన్స్‌లో మరో ఆస్పత్రికి తరలించారు. అలా పలు ఆస్పత్రుల చుట్టూ తిప్పుతుండగా, ఆమె గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. దీంతో అత్యవసరంగా సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీశారు. లిస్బన్‌లో జరిగిన ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ, భారత పర్యాటకురాలి మృతిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆరోగ్య మంత్రి మార్టా తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. టెమిడో తన పదవికి రాజీనామా చేస్తూ ఇకపై షరతులు లేవు అని వెల్లడించారు. ఆమె రాజీనామాను ప్రధాని అంటోనియా కోస్టా ఆమోదించింది. ఈ విషయాన్ని పోర్చుగల్ నేషనల్ పబ్లిక్ బ్రాడక్ కాస్టర్ ఆర్టీపీ న్యూస్ కథనంలో వెల్లడించింది.

## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ - ఇద్దరు జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, సెప్టెంబరు 1:** జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ప్రచ్ఛన్నయుద్ధం కొనసాగుతూనే ఉంది. గత కొంతకాలంగా ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడడం కోసం ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో వారిని అడ్డగించడం కోసం, అలాగే ఉగ్రవాదులను మట్టుబెట్టడం కోసం భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఇక ప్రస్తుతం కూడా కొనసాగుతున్న ఆపరేషన్లో భాగంగా జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా సోపోర్ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి భద్రతా దళాలకు ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్ జరిగింది. సోపోర్ ప్రాంతంలో ఇద్దరు జైషే మొహ్మద్ ఉగ్రవాదులు హతమయ్యారని పోలీసులు గురువారం తెలిపారు. భద్రతా బలగాలు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత బుధవారం రాత్రి సోపోర్ పట్టణంలోని బొమై ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసు అధికారి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో భద్రతా సిబ్బంది ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చారని చెప్పారు. ఉగ్రవాదులు సామాన్యులను టార్గెట్ చేసి దాడికి పాల్పడే అవకాశం ఉందన్న సమాచారం మేరకు పోలీసులు ఎన్‌కౌంటర్‌లో వారిని మట్టుబెట్టారు.



## ఫుట్‌బోర్డుప్రయాణం ప్రాణాలకు ప్రమాదం

### చెన్నై విద్యార్థి ఉదంతం సోషల్ మీడియాలో వైరల్

**చెన్నై, సెప్టెంబరు 1:** అత్యంత రద్దీగా ఉన్న బస్సులో వెళ్లేందుకు ప్రయత్నించిన ఒక స్కూలు విద్యార్థి తన పట్టును కోల్పోయి రోడ్డుపై పడిపోయిన సంఘటన అందరినీ కలవరపరిచింది. తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో ఈసంఘటన చోటుచేసుకుంది. బస్సు డోరువద్దనే ప్రయాణీకులు వేలాడుతూ వెళుతుండటంతో వారిలోనే ఉన్న ఒక విద్యార్థి పట్టుతప్పి రోడ్డుపై పడిపోయిన సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ అయింది. సెంథిల్‌కుమార్ అనే ట్విట్టర్‌యూజర్ ఈ విడియోను పోస్టుచేసాడు. ఏమరుపాటుతో ఉంటే బస్సు వెనుక చక్రాల కింద పడిపోయేవాడని ట్విట్టర్ యూజర్ తన పోస్టులో వెల్లడించాడు. కిందపడిన తర్వాత ఆ విద్యార్థి గాయాలయ్యాయేమో తడుముకోవడం కనిపించింది. అయితే ప్రమాదంలో ఆతడికి ఎలాంటి గాయాలు కలగలేదు. ట్విట్టర్‌లో పోస్టు చేయగానే ఈ విడియో అనేక సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపైకి వెళ్లింది. సుమారు 4.88 లక్షలమంది ఈ విడియోనుచూసారు. ఒక యూజర్ అయితే దేవుడా ఈ సంఘటన తన చిన్ననాటి స్కూలు రోజులను గుర్తుకు తెచ్చిందని రాసాడు.

# మహిళపై చేయిచేసుకున్న ఎంఎన్ఎస్ నేత

**ముంబయి, సెప్టెంబరు 1:** మహారాష్ట్రలో రాజ్‌థాకరే ఆధ్వర్యంలోని నవ్‌నిర్మాణ్‌సేన స్థానిక నాయకుడు వీధిలో ఒక స్తంభాన్ని ఏర్పాటుచేసే వివాదంలో మహిళను కొట్టి తోసివేసిన సంఘటన ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గతనెల 28వ తేదీ జరిగిన ఈ సంఘటనపై ఆమహిళ 31వ తేదీ పోలీసులకు ఫిర్యాదుచేసింది. వైద్యపరీక్షలు చేయించినతర్వాత నిందితులపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేసామని, తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. స్థానిక ఎంఎన్ఎస్ నాయకుడు వినోద్ అర్గిలే ఈ దాడికి పాల్పడినట్లు విడియోలో స్పష్టం అయింది. తన మందులషాపు ముందు స్తంభం ఏర్పాటుచేయవద్దని ఆమహిళ ప్రతిఘటించి, ఎదురు తిరిగిందన్న కోపంలో వినోద్ ఆమెను తోసివేయడమేకాకుండా ఆమెపై చేయిచేసుకున్న వైనం విడియోలో స్పష్టంగా కనిపించింది. 80 సెకన్ల



నిడివి ఉన్న విడియోలో వినోద్ మహిలపైచేయిచేసుకున్న వైనం, ఆపై ఆమెను తోసివేసిన వైనం కూడా కనిపించడంతో పోలీసులు కేసులు నమోదు చేసారు. ముంబా దేవి ప్రాంతంలో వెదురుస్తంభాలు ఏర్పాటు చేసే విషయంలోనే ఈ ఘర్షణ చోటు చేసుకుంది. ఆమహిళ ప్రకాష్‌దేవి తన షాపుముందు స్తంభం వేయవద్దని పదేపదే కోరింది. ఎంఎన్ఎస్ నాయకులు తనపై దాడిచేశాడన్నారు.



పట్టణంలోని నవసంధి వినాయకులకు సారె అందించటానికి వెలుతున్న ఎంఎల్ఏ, ధర్మకర్తల మండలి చైర్మెన్

# పండుగలు సంప్రదాయాలకు నిలయాలు: ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పండగలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనమని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.వినాయక చవితి సందర్భంగా దేవస్థానం సారె అందించే కార్యక్రమాల్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసారు.పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన పట్టణంలో సుమారు 20వేల మట్టి వినాయక ప్రతిమలు అందించారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయకులకు సారె అందించే కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా నవసంధి వినాయకులకు సంప్రదాయబద్ధంగా సారె అందించే కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయంలోని అలంకార మండపం వద్ద ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు, ప్రత్యేకాహ్వానితుల పర్యవేక్షణలో వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్‌లు వెంటరాగా సారె ప్రారంభించారు. ఈసందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడుతూ నేడు పాశ్చాత్య మోజులో యువత మన సంప్రదాయాల్ని, సంస్కృతిని మరచి వ్యవహారిస్తున్నారన్నారు. మన సంప్రదాయాలు ఎంతో మహోన్నతమైనవన్నారు.కానీ మన గొప్పతనాన్ని మనం గుర్తించుకోలేకపోతున్నాము. ఈ సమయంలో పండగలు సంప్రదాయాలకు నిలయమన్నారు.ఇఓతో పాటు డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్సె పెక్టర్లు శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసులు రాజు, అయ్యన్న, దేవాలయం సిబ్బంది వైకాపాకు చెందిన కార్యకర్తలు హాజరు కాగా వేదమంత్రాలతో మేళ తాళాలు మంగళవాయిద్యాలతో సారెను నాలుగుమాడావీధుల్లోని వినాయక ఆలయాల వద్ద సమర్పించారు. **ఆకాశవినాయకునికి ప్రత్యేకాభిషేకాలు** శ్రీకాళహస్తీశ్వరాలయం సర్వదేవతలకు నిలయం. ఆలయంలో ప్రవేశిస్తే అందరు దేవుళ్ళను దర్శించుకోవచ్చును. ప్రతి రోజూ ప్రతి నెలా పండగలే. ఉత్సవాలే. ఈనేపథ్యంలో వినాయక చవితి సందర్భంగా ఆలయంలోని ఆకాశ వినాయకుని ఆలయం వద్ద భారీ ఎత్తున కార్యక్రమాలు చేపట్టారు. ఆలయం ఎదురుగా కలశ స్థాపన గావించారు. వేదపండితులు అర్ధగిరి, ప్రసాదశర్మలు వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఉత్సవ మూర్తికి షోడషాభిషేకాలు జరిపించారు.ఆలంకార గురుకుల్ రాజేష్ శాస్త్రోక్తంగా హోమాలు జరిపారు. ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్, సంబంధంలు పాల్గొన్నారు. ఇఓ వికెసాగర్‌బాబుతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. . ఉదయం పట్టణంలో వినాయకుని విగ్రహాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. **శ్రీకాళహస్తిలో ప్రత్యేక ఆకర్షణగా మీనరాశి' గణపతి:** విఘ్నాలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏ కార్యక్రమమైన ప్రారంభించడం మన సాంప్రదాయం. అందుకే ప్రతి ఒక్కరు చేపట్టే శుభకార్యాలు శుభప్రదంగా జరగాలని మొదటి పండుగ వినాయకుని చవితి ఉత్సవాన్ని దేశావ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్నారు. అయితే రూపాన్ని వివిధ ఆకృతుల్లో వైవిద్యంగా తయారుచేసి అనేక చోట్ల యువకులు చలువ పందిళ్ల వేసి ప్రతిష్టించి పూజలు జరుపుతున్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కూడా యువకులు పోటీలు పడి వినాయచవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈఏడాది శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ రూపాల్లో గణపతి కొలువుదీరనున్నాడు. పర్యావరణానికి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన బొమ్మలు వద్దు మట్టివినాయకులే ముద్దు అని కొన్ని సంస్థలు ర్యాలీలు కూడా నిర్వహిస్తున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన పోలస్వామి.స్వర్ణమూర్తి రిటైర్డ్ అయిన తరువాత కూడా ధార్మిక కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది వివిధ రూపాలతో వైవిధ్యంగా గణపతిని రూపొందించి పెండ్లిమండపం వద్ద ప్రతిష్టించే నేపథ్యంలో ఈఏడాది గురువు మేష రాశి నుంచి "మీనరాశి"లోకి ప్రవేశించినందువల్ల గణపతిని మీనరాశి గణపతిగా రూపొందించారు. దీన్ని ముత్యాలమ్మగుడివీధిలోని చక్రేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా వున్న పోలస్వామి లేన్‌లో ప్రతిష్టించి మూడు రోజుల పాటు ఉంచి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు.

# దసరా నవరాత్రుల క్యూలైన్లు ఏర్పాటుకు భూమి పూజ



దసరా నవరాత్రుల మీటింగ్‌లో మాట్లాడుతున్న ఆలయ ఈవో, స్థానాచార్యులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం 6వ అంతస్థులో నవరాత్రుల ఏర్పాట్లపై ఆలయ వైదిక కమిటీ, స్థానాచార్యులు, ఆలయ అధికారులతో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ దసరా నవరాత్రుల గురించి తీసుకున్న ఏర్పాట్లను గురించి ఈ విధంగా ప్రసంగించారు. - కరోనా అనంతరం 2022 నవరాత్రుల్లో సుమారు భక్తులు 10 లక్షల మందిదాకా వస్తారని అంచనా. - విఐపి బ్రేక్ దర్శనం వచ్చే సమన్వయ కమిటీలో తుది నిర్ణయం. - తిరుమల లడ్డూ మాదిరిగా లడ్డూ నాణ్యతపై ప్రత్యేక ఏర్పాట్లు. ఇది ఈ నవరాత్రులకు ముందే జరగడానికి ఏర్పాట్లు చేస్తాం. - నవరాత్రుల్లో భక్తుల రద్దీ దృష్ట్యా భవానీలు ఇరుముళ్ళు ఎవరి ప్రాంతాల్లో వారు, విరమణ ఏర్పాట్లు చేసుకోవలెను. తదుపరి సమన్వయ అధికారుల కమిటీ అనంతరం వసతి తదితర ఏర్పాట్లపై తుది నిర్ణయం ఉంటుంది. - మహారాజశ్రీ మండపం క్రింద ప్రసాదం పోటు ఏర్పాటు చేయనున్న స్థలంలో 26 నుండి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులు రద్దీ ఉన్నట్లయితే 12 రోజులకు పొడిగింపు - నవరాత్రులు 10 రోజులు మరియు తదుపరి 2 రోజులకు కలిపి సుమారు 21 లక్షల లడ్లు తయారీ - నవరాత్రులలో అంతరాలయ దర్శనం ఉండదు. ఈ విషయమై వచ్చే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటాము. - ఎండోమెంట్ మినిస్టర్, మంత్రి, కలెక్టర్, సిపి తదితర అధికార సిబ్బందితో 2 లైన్ల క్యూ క్షేత్ర పరిశీలన అనంతరం నిర్ణయం - అనంతరం కో ఆర్డినేషన్ కమిటీ నిర్వహించి, కమిటీ సూచనలు మేరకు నిర్ణయం ఉంటుంది. - నవరాత్రుల్లో భక్తులకు వాటర్ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు దాతలుచే గాని లేదా దేవస్థానం గాని పంపిణీ - భక్తులకు ప్రసాదం ప్లేట్లలో పంపిణీ చేస్తాం. నిర్ణయాల మేరకు అవసరమైతే అన్నదానం కూడా ఏర్పాటు చేస్తాము అని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. - ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ ప్రసంగం అనంతరం మీడియాతో దసరా నవరాత్రుల గురించి తీసుకున్న ఏర్పాట్లను గురించి స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద శర్మ ఈ విధంగా ప్రసంగించారు. - 26 నుండి ప్రారంభమగు నవరాత్రుల్లో ఉదయం 2.30 గంటలకు అమ్మవారి తీర్థసేవ, స్నపనాభిషేకం తదితర సేవల అనంతరం స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా ఉదయం 9.30 గంటలకు దర్శనం మొదలవుతుంది. ఆ రోజున 6వ అంతస్థులో ఉభయ దాతల కుంకుమార్చన పూజలు ఒక దఫా మాత్రమే సాగుతుంది. 27 నుండి నవరాత్రులు పూర్తిగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు 1 దఫా, 10 నుండి 12 వరకు ఒక దఫాగా ఉభయ దాతలు కుంకుమార్చన సేవలు రెండు దఫాలుగా నిర్వహించబడతాయి. - నవరాత్రులలో ప్రస్తుతం ఆలయంలో కుంకుమార్చన సేవలు సాగుతున్న ప్రదేశంలో శ్రీ చక్ర నవావరణార్చన సేవలు కొనసాగుతాయి. ఈ సేవలు ప్రత్యక్షంగాను, భక్తులు హాజరు కాలేని సందర్భములో పరోక్షంగాను నిర్వహించబడతాయి. - యాగశాలలో భక్తులకు ప్రత్యేక ప్రత్యక్ష, పరోక్ష చండీ హోమాలు - ప్రతి రోజు సాయంత్రం 5 గంటలకు మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణతో మహా రాజగోపురం నుండి ఘాట్ రోడ్డు, కెనాల్ రోడ్డు, వినాయకుడి గుడి వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని ఘాట్ రోడ్డు మీదుగా మహారాజ గోపురం ఆలయానికి చేరుకుంటుంది. - 3న దుర్గాదేవి అలంకారం రోజున ఆలయ ఇవో నిర్వహణలో చతుర్వేద స్వస్తి, వేద సభ - 4న అన్ని దేవాలయల అర్చక స్వాముల గౌరవ సత్కార సభ - 5న సాయంత్రం స్వామి అమ్మవార్లు తెప్పోత్సవం - 6న ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామి అమ్మవార్ల దర్శనం లభిస్తుందని ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద శర్మ తెలియచేశారు.



## ప్రభుత్వం తరపు పట్టువస్త్రాల బహూకరణ

**కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు మంత్రి పెద్దిరెడ్డి దంపతులు,ఎమ్మెల్యేలు ఎంఎస్.బాబు, ఆరణి శ్రీనివాసులుతో కలిసి పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వీటిని అర్చకులు స్వామి అమ్మవార్లకు అలంకరి ంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి దంపతులు, ఎమ్మెల్యేలు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో జరిగిన వినాయకవ్రతకల్పంలో వీరు పాల్గొనా న్నరు. పట్టువస్త్రాలను సమర్పించేందుకు వచ్చిన మంత్రి, ఎమ్మెల్యేలకు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబులు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.

## కాణిపాకంలో వైభవంగా ధ్వజారోహణం శాస్త్రోక్తంగా అంకురార్పణ



**కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ధ్వజారోహణం కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆలయంలో బుధవారం నుండి ఈనెల 20 వరకు 21 రోజులుపాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరిగింది. ఈమేరకు ఉదయం స్వాతినక్షత్రం, కన్యాలగ్నం నందు ఉదయం 8.15 గంటల నుండి 9.15 గంటల మధ్య ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాదిదేవతలను ఆహ్వానించేందుకు ధ్వజారోహణం చేయడం ఆనవాయితీ. దుష్ట శకునాలు తగలకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి అంకురార్పణ చేస్తారు. ఉదయం అర్చకస్వాములు ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ప్రధాన ఆలయంలలోని నూతన బంగారు ధ్వజస్థంభం వద్ద విఘ్నేశ్వరపూజ, అనుజ్ఞ, స్థలశుద్ధి, పుణ్యాహావాచనం, వాస్తుశాంతి, నవసంధిబలి, కలశపూజ, మూషికయాగం, ధ్వజపటపూజ, న్యాయాభిషేకం, భావనాభిషేకం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరగడానికి, ఉత్సవాలకు బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ బంగారు ధ్వజస్థంభంపై మూషికపటాన్ని ఎగురవేశారు. అనంతరం బంగారు ధ్వజస్థంభానికి పాలు, పెరుగు వంటి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు చతుర్వేద పారాయణం చేసి మరోమారు ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర గురుకుల్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, స్థానిక సర ్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు భక్తులు పాల్గొన్నారు. **ఆలయంలో శాస్త్రసోక్తంగా అంకురార్పణ:**బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఈమేరకు ఆర్చకులు గ్రామ సమీపంలో పుట్ట మన్ను సేకరించి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో అంకురార్పణ గావించారు.ఈ యాగశాలలో నవరాత్రి దీక్షాహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన అర్చకులు దర్మేశ్వరగురుకుల్‌ల ఆధ్వర్యంలో అర్చక స్వాములు అష్టోత్తర కలశాలను (108) ఏర్పాటు చేసి పూజలు చేసి కలశస్థాపన, అగ్నిప్రతిష్టహోమం నిర్వహించారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ముందుకు వస్తోంది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ బల్క్ డ్రగ్ పార్కును కేటాయించడం ద్వారా కేంద్ర రాష్ట్రాభివృద్ధికి ముందుకు వచ్చిందని భారతీయ జనతా పార్టీ ఏపీ విభాగం అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు.కేంద్రం ఇంత చొరవ చూపిస్తున్నా ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకు అవసరమన చర్యలు తీసుకోవడం లేదన్నారు.విజయవాడలో సోము వీర్రాజు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న హార్డ్‌వేర్ పార్కు, పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌లను ఎందుకు తీసుకోవడం లేదో ఏపీ సీం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.హార్డ్‌వేర్ పార్కు కోసం కేటాయించిన భూములను ఇళ్ళ స్థలాలకు కేటాయించడాన్ని సోము వీర్రాజు తీవ్రస్థాయిలో తప్పుబట్టారు.ఓటు బ్యాంకు రాజకీయాలకు ఇస్తున్న ప్రాధాన్యతను రాష్ట్రాభివృద్ధికి ఎందుకు ఇవ్వడం లేదని నిలదీసారు.హార్డ్‌వేర్డ్ పార్కు కాకినాడకచు వచ్చి ఉంటే చాలా అభివృద్ధి జరిగి ఉండేదన్నారు.పెట్రో కెమికల్ కాంప్లెక్స్ తీసుకుని వస్తే లక్షలాది మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడేవని చెప్పారు.వైద్య కళాశాలలు ఇచ్చేందుకు కేంద్రం ముందుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం అంతే వేగంగా స్పందించడం లేదన్నారు.జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. ప్రభుత్వ విధానాలప బిజెపి ఎప్పటికప్పుడు నిలదీస్తోందన్నారు.రాష్ట్రంలో బిజెపి బలీయమైన శక్తిగా ఎదిగిందన్నారు.ప్రభుత్వాన్ని నిక్కచ్చిగా నిలదీసే శక్తి బిజెపికి మాత్రమే ఉందన్నారు.

## శ్రీకాళహస్తి సమీపంలో సామూహిక అత్యాచారం

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి పదిహేను కిలోమీటర్ల దూరంలోని కెవిబిపురం మండలం ఎంఎ రాజులకండ్రిగలో చవితి సంబరాల్లో ఓమైనర్‌బాలికపై అత్యాచారానికి పాల్పడిన సంఘటన సంచలనం సృష్టించింది. బాధితురాలిని వైద్యపరీక్షల నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. ఎంఎ రాజులకండ్రిగ దళితవాడలో వినాయకచవితి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఉదయం నుంచి వినాయక విగ్రహానికి పూజలు జరిపిన రాత్రి విగ్రహం వద్ద సంబరాలు ఏర్పాటు చేసుకున్నారు. యువతీయువకులు కలసి ఆడారు..పాడారు. ఈసందర్భంగా అక్కడకు సమీప గ్రామానికి చెందిన బంధువులు కూడా చేరుకున్నారు. వారు కూడా ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా వాడకు చెందిన తొమ్మిదో తరగతి చదివే బాలిక కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుకు వెళ్ళగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న పెరిందేశంకు చెందిన యువకులు ఆబాలికను వెంబడించినట్లు కెవిబిపురం పోలీసులకు పిర్యాదు అందింది. ఆబాలికను పెరిందేశం దళితవాడకు చెందిన వారు ఆటోలో తీసుకెళ్ళి సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు పిర్యాదు అందింది. ఈసంఘటనలో బాలికను అపహరించిన యువకులు మత్తుమందుఇచ్చినట్లు కూడా చెబుతున్నారు. అయితే ఈ సంఘటన చుట్టుపక్కల సంచలనం సృష్టించింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అత్యాచారానికి పాల్పడినట్లు చెబుతున్న పెరిందేశంకు చెందిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈసంఘటనకు సంబందించి శ్రీకాళహస్తి ఎస్‌డిఓపి ధర్మవరపు విశ్వనాథ్‌ను వివరణ కోరగా తమకు పిర్యాదు అందిందని మైనర్ బాలిక కాబట్టి కేసు పూర్వాపరాలను, వాస్తవంగా ఏం జరిగిందనే అంశాలను విచారిస్తున్నామని తెలిపారు. అయితే పిర్యాదులో క్లారిటీ లేదని వివరణ ఇచ్చారు.



## నెల్లూరులో దంపతుల హత్య కేసును ఛేదించిన పోలీసులు

### క్యాంటిన్‌లో పనిచేసే వ్యక్తే నిందితుడు -హత్యకేసులో వీడిన మిస్టరీ - వివరాలను వెల్లడించిన ఎస్పీ విజయారావు


**నెల్లూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త-హారనాధపురం** నెల్లూరు నగరంలో సంచలనం సృష్టించిన దంపతుల జంట హత్యకేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించారు. హత్య కేసును చేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ విజయారావు హత్యకు పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్టుచేసి విలేకరుల ముందు హాజరుపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పడారుపల్లి, అశోక్‌నగర్‌లో నివాసముంటున్న వాసిరెడ్డి కృష్ణారావు, వాసిరెడ్డి సునీతలను గుర్తుతెలియని దుండగులు అతిదారుణంగా గొంతుకోసి హత్యకుపాల్పడ్డారన్నారు. కేసుపై ప్రత్యేక దృష్టి సారించి స్వయంగా తానే ఘటనా స్థలాన్ని క్షుణంగా పరిశీలించిన అనంతరం వేదాయపాళెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని చెప్పారు. స్థానిక సిసి టివి ఫుటేజ్ ఆదారంగా అనుమానితులను పట్టుకుని విచారంచామని, కృష్ణారావు నడిపే క్యాంటిన్‌లో పనిచేసే మన్నూరు శివకుమార్ ముద్దాయిగా తేలిందన్నారు. ఎంతో నమ్మకంగా హోటల్‌లో పనిచేస్తూ అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలన్న దురుద్దేశంతో హత్యకు పాల్పడాడని తెలిపారు. మంచిగా ఉంటూ తన స్నేహితుడు కాలగందల రామకృష్ణతో కలిసి పధకం ప్రకారం దంపతులను హత్య చేశడని వివరించారు. దోపిడికి గురయిన సోత్తును ఇద్దరు వాటాలుగా పంచుకున్నారని, వారి వద్దనుండి మూడు సెల్‌ఫోన్‌లు, రూ.83వేల నగదును స్వాదీనం చేసుకున్నామన్నారు. కేసును చేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, కేసు విచారణలో ప్రతిభ చూపిన ఏఎస్పీ చౌడేశ్వరి, డిఎస్పీ సుభాన్, వేదాయపాళెం ఇన్స్పెక్టర్ కె.నరశింహారావు, సిసిఎస్ సిబ్బందిని ఆయన అభినందించి రివార్డుల అందజేశారు.

## శాస్త్రోక్తంగా గోదావరి పున్నమి హారతి

**రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** గోదావరి పుష్కరాల సమయంలో గోదావరికి పున్నమిహారతి కార్యక్రమం అత్యంత కన్నుల పండువగా జరిగేవి. అయితే గోదావరికి పున్నమి హారతి కార్యక్రమం మళ్లీ కార్యరూపం దాల్చింది. వినాయక చవితి పర్వదినాన సాయంత్రం 6.30గంటలకు పునం ప్రారంభం అయ్యింది. ఈ హారతి కార్యక్రమ నిర్వహణకు పార్లమెంట్ సభ్యులు, వైఎస్సార్‌సిపి పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్‌రామ్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. విషయాన్ని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్నవరం దేవస్థానంకు బాధ్యతలు అప్పగిస్తూ జీఓ జారీ చేసినట్లు ఎంపి భరత్‌రామ్ తెలిపారు. నెలవారీ గోదావరి హారతి కొనుగోలు, ఇతర ఖర్చులు కోసం రూ.2,75,000 మంజూరు చేసినట్లు తెలిపారు. అప్పట్లో అన్నవరం దేవస్థానం బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగేవి. కోవిడ్ వైరస్, వరదల వల్ల ఈ కార్యక్రమ నిర్వహణ సాధ్యపడలేదు. కొన్ని కారణాల చేత హారతి కార్యక్రమంను నిలుపుదల చేశారు. విజయ దశమి నుండి గోదావరి హారతి కార్యక్రమంలో మరింత శోభయమానంగా నిర్వహిస్తున్నట్లు ఎంపి భరత్‌రామ్ పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినాన ఎంపి మార్గాని భరత్‌రామ్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలత, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ దినేష్‌కు మార్‌లతో కలిసి గోదావరి హారతి కార్య క్రమాన్ని పునం ప్రారంభించారు. రాజమహేంద్రవరం నుండి తొలిరోజు హారతిని తిలకించడానికి విచ్చేసినట్లు తెలిపారు.

## ఇంటికొచ్చి ఫించన్ ఇచ్చిన ఘనత వైఎస్సార్సీ ప్రభుత్వానిదే

### అవ్వ,తాతలకు పింఛన్‌లు పంపిణీ చేసిన మంత్రి సురేష్



**య ర్రగొండపాలెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు దూసుకెళుతుందని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గురువారం గ్రామ సచివాలయం-2 పరిధిలో త్రిపురాంతకంరోడ్డులో ఉన్న బిసి కాలనీ, అయప్పనగర్ కాలనీలో ఉన్న అవ్వ,తాతల పింఛన్ లబ్ధిదారుకు ఉదయం 6.40గంటలకే మంత్రి సురేష్ వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తు గుడ్‌మార్నింగ్ అంటు పింఛన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా పింఛన్‌దారులకు ప్రతి నెల 1వ తేదినే అందచేసే విధంగా వాలంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పింఛన్ పొందేందుకు కేవలం ఆర్హత మాత్రమే తమ ప్రభుత్వం చూస్తుందని, ఎటువంటి వత్తిడీలకు లోను కాకుండా అర్జీ దాఖలు చేసుకోవచ్చని ఆయన అన్నారు. నేడు ప్రజలు ఇబ్బందులు పడకుండ ఉండేందుకు తమకు సమీపంలోనే గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశామని ప్రజలకు సేవలు అందించేందుకు వాలంటీర్ల వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. బిసి కాలనీ లో 40మంది వరకు ప్రాథమిక పాఠశాలకు అర్హులైన పిల్లలు ఉన్నారని, వీరు చదువుకోవటానికి దూర ప్రాంతం వెళ్లాల్సి వస్తుందన్నారు.

## వంద మిలియన్లకు పైగా ప్రయాణికులను గమస్థానాలకు చేర్చిన ద.మ.రైల్వే

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ ఫరిధిలోని ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే వందకుపైగా మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాకలు చేర్చింది. దక్షణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల రంగంలో తన వృద్ధిని మరింత పరిష్ట పర్చుకుంటూ కొనసాగుతోంది. ఆగస్టు నెలలో ప్రయాణికుల ద్వారా రూ.422.33 కోట్ల ఆదాయాన్ని నమోదుచేసింది. ఇది ఏ సంవత్సరం ఆగస్టు నెలతో పోల్చినా మునుపెన్నడూ సాధించిన అత్యుత్తమ ఆదాయం. గతంలో అత్యుత్తమంగా 2019 ఆగస్టులో రూ.345.96 కోట్లను పొందింది. ఈ ఆగస్టు నెలలో పొందిన ప్రయాణికుల ఆధాయం ఏ సంవత్సరంలో అయినా నమోదైన రెండో అత్యుతత్తమ నెల ఆదాయం. మే 2022లో అత్యుత్తమ ఆదాయం నమోదైంది. జోన్ ప్రయాణికుల రంగంలో 2022 ఏప్రిల్ నుంచి ఆగస్టు నెల వరకు రూ.2039.33 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వేప్రయాణికుల నుంచి అత్యధిక డిమాండ్ గల (గమ్యస్థానాల ప్రకారం, ప్రత్యేక సందర్భాలలో కూడా) మార్గాలను గుర్తించి వాటిని పర్యవేక్షిస్తూప్రత్యేక రైళ్ల ఏర్పాటుకు పలు చర్యలు తీసుకుంది. తదనుగుణంగా, జోన్ 2022 ఆగస్టు నెలలో సెలవులు, పండుగల సీజన్‌ను పరిగణలోకి తీసుకుని అధిక ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 337 ప్రత్యేక రైళ్ల సర్వీసులను నడిపించడంతో 2.96 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. రూ.20.19 కోట్ల ఆదాయం వచ్చింది. అలాగే రెగ్యులర్ రైళ్లలో ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి జోన్ సాధ్యమైన చోట అదనపు కోచ్‌లను జతపరిచింది. ఆగస్టు 2022లో రెగ్యులర్ రైళ్లకు 1,089 అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయడంతో సుమారు 80వేల మంది ప్రయాణికులు అదనంగా ప్రయాణించడానికి తోడ్పడింది.

రూ.3.12 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ చర్యలన్నింటి ఫలితంగా జోన్ ఏ సంవత్సరంలోనైనా ఆగస్టు నెలలో అత్యధిక ఆదాయాన్ని నమోదు చేసింది. మొత్తం మీద దక్షిణ మధ్య రైల్వే వారిచే 2022 ఆగస్టులో 22.14 మంది మిలియన్ ప్రయాణికుల ప్రయాణం చేయడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 మంది మిలియన్ ప్రయాణికులు ప్రయాణించడంతో ప్రధానమైన మైలురాయిని జోన్ అధిగమించినట్లు అయ్యింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో 2022 ఏప్రిల్-ఆగస్టు నెలలో జోన్‌లో 100.7 మంది మిలియన్ ప్రయాణికులు ప్రయాణించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వేజనరల్ మేనేజర్ (ఇన్‌చార్జ్) శ్రీ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.. ప్రయాణికుల డిమాండ్ మేరకు వారి అవసరాలు తీర్చడానికి 100 శాతం మెయిల్ ఎక్స్‌ప్రెస్‌లను తిరిగి ప్రవేశ పెట్టిన వాటిలో జోన్ ఒకటన్నారు. రైలు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా డిమాండ్ ఉన్న ప్రముఖ మార్గాలను గుర్తించి సమన్వయంతో రైళ్లను నడిపించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగాన్ని ఆయన అభినందించారు. ఆర్థిక సంవత్సరం చివరిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు మిగిలిన ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే కృషిని కొనసాగించాలని జనరల్ మేనేజర్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.




## రాజకీయానికి రాజసం నేర్పిన వైఎస్సార్ ఆస్ట్రేలియాలో వైఎస్సార్ జయంతిసభలో మంత్రి రోజా

**బ్రిస్టేన్ (ఆస్ట్రేలియా), సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రాజకీయాలకు రాజసం నేర్పిటమే కాకుండా రాజనీతికి విశ్వసనీయతను నేర్పిన నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మంత్రి ఆర్కే రోజా అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలను ఆస్ట్రేలియాలో ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా బ్రిస్బేన్ నగరంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి రోజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్య, వైద్యంను ప్రజలకు చేరువ చేసి , రైతులకు ప్రజలందరికీ సంక్షేమాన్ని అందించిన మహానేత వైఎస్సార్ అని నివాళులర్పించారు. వైఎస్ సంక్షేమ పథకాలతో ఆయన ప్రజలందరి గుండెల్లో నిలిచిపోయారన్నారు. వైఎస్ మరకు దూరమై 13 సంవత్సరాలు అయ్యిందని, ఇప్పటికే ఆయన పేరు తలుచుకుంటే మనకళ్లు చెమర్చుతాయన్నారు.. ప్రతిఒక్కరూ కూడ ఏదోరకంగా ఆయన అందించిన సంక్షేమం, సహాయం పొందినవారే అన్నారు. వైఎస్సార్ అంటే పేరు కాదని, అది ఒక బ్రాండ్ అని అన్నారు.. అభివృద్ధి సంక్షేమం రెండూ తన రెండు కళ్లు అని చెబుతూ ఉండేవారన్నారు. 2009 సెప్టెంబర్ 2 వరకు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తూ, ప్రజల కోసం వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి మనకోసం రావటం అందరికీ తెలిసిందే అన్నారు.

## తండ్రి కొడుకుల ఆత్మహత్య

**నెల్లూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త-హారనాధపురం** భార్య ప్రవర్తన, బందువుల వేదింపులతో ఓ వ్యక్తి తన కుమారుడితో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ మండలం అంబాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. అంబాపురానికి చెందిన కృష్ణ రంగస్వామి (45), విజయలక్ష్మి దంపతులు నివాసముంటున్నారు. వారికి సంజయ్ కుమార్(14), ప్రేమ్‌కుమార్ సంతానంగా ఉన్నారు. ఈక్రమంలో రంగస్వామి అతని భార్యకు మద్య అనేక మనస్పర్ధలు ఉండడంతో పలుసార్లు ఆమె ఇంటినుండి వెళ్ళిపోయి యిబ్బందులకు గురిచేసేదని ఈనేపద్యంలో భార్య ప్రవర్తనకు విసిగిపోయిన రంగస్వామి తన ఇద్దరు కుమారులతో కలిసి సమీప పొలాల్లో ఉన్న నేల బావిలో దూకేందుకు సిద్దమయ్యారు. చిన్న కుమారుడు ప్రేమ్ తప్పించుకుని స్థానికులకు సమాచారం అందించగా అప్పటికే బావిలో దూకిన రంగస్వామి, అతని పెద్ద కుమారుడు సంజయ్‌లు ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది సహకారంతో మృతదేహాలను వెలికితీసిన వేదాయపాళెం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను జిజిహెచ్ మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు పాల్పడే ముందు సెల్‌ఫోన్ ద్వారా ఆడియో సమాచారాన్ని తన స్నేహితుడు సెల్వమణికి పంపంచాడని, కేసు విచారిస్తున్నామన్నారు.



# పెన్షన్ పొందడం ఉద్యోగుల హక్కు
## ఆర్‌జెయుపి రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ డిమాండ్

**తిరుపతి(విద్య), సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పెన్షన్ పొందడం ఉద్యోగులన హక్కని ఆర్‌జెయుపి రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 33 సంవత్సరాలు ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రభుత్వ యంత్రాంగంలో భాగమై పరిపాలకుల యొక్క పథకాలను అమలు పరచడంలో క్షేత్ర స్థాయిలో ఎన్నో వ్యయ ప్రయసల కోర్చి ఉద్యోగులు తమ విధి నిర్వహణని చేస్తూ మూడు దశాబ్దాల పాటు అంకితభావంతో ఉద్యోగం చేసి ప్రజాసంక్షేమానికి పునాదిరాలగామిగిలిన ఉద్యోగులకు రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ లేకుండా పోవడం వల్ల వారి కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతుందని జీవిత చరమాంకంలో ఒక ఉద్యోగి ప్రశాంతమైన జీవితం గడపాలంటే పెన్షన్ పొందడం ముఖ్యమని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు కోరుతూ పాత పెన్షన్ విధానాన్ని పనులుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తారీఖున తలపెట్టిన నిరసన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జేఏసి ఆధ్వర్యంలో జరపటంలో భాగంగా నేడు తిరుపతి జిల్లా కేంద్రంలో పెన్షనర్ల సంఘం జిల్లా కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులు అసోసియేషన్ తరపున పెద్ద ఎత్తున పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తికి జీవితాంతం పెన్షన్ ఇస్తున్నారని 33 సంవత్సరాలు పాటు పని చేసిన ఉద్యోగికి పెన్షన్ లేకుండా చేయడము దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలిస్తున్న పాలకులు ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేస్తామని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని అమలుపరచడంతో విఫలమైనారని వెంటనే సిపిఎస్ రద్దు పరిచి రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఉద్యోగులు ఉపాధ్యాయులు భవిష్యత్తుని కాపాడాలని డిమాండ్ చేసారు. అదే విధంగా పెన్షనర్లకు ట్రెజరీల ద్వారా విడుదల చేసిన మూడు విడదల డియర్ నెస్ రిలీఫ్ వెంటనే వారి వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు తాళ్లపాక సిద్ధయ్య, కేఆర్ శంకర్, వెంకటరమణ, సైదాపేట గోవిందస్వామి, మునికృష్ణ పెన్షన్ సంఘం సీనియర్ నాయకులు సురేష్ బాబు, జార్జి, అగ్రికల్చర్ ఆఫీసర్ల అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పెద్దపాలెం పాపయ్య రిటైర్డ్ సర్కిల్ ఇన్స్ఫెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జోగి, జయరాం, నాగరాజు, మునిచంద్ర నాయుడు, డాక్టర్ మమత, రమణప్ప, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో అర్ధరాత్రి జనసేన జెండా దిమ్మె కూల్చివేత
## జనసేన జిల్లా నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
## జెండా దిమ్మె కూల్చివేతపై కేసు నమోదు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం అర్ధరాత్రి జనసేన పార్టీ జెండా దిమ్మె కూల్చివేత సంఘటన సంచలనం కలిగించింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని నియోజకవర్గ మూలకేంద్రమైన జగ్గయ్యపేటలో కోదాడ రోడ్‌లోని గిడ్డంగుల వద్ద ప్రధాన రహదారి పక్కన జనసేన నాయకులు పార్టీ జెండా దిమ్మెను ఏర్పాటుచేశారు. అయితే బుధవారం రాత్రి జెసిబితో కూల్చివేయటం వివాదాస్పదం అయ్యింది. వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలే ఈకూల్చివేతకు కారకులని జనసేన నాయకులు ఆరోపించారు. గుర్తుతెలియని వైఎస్ఆర్‌సిపి అభిమానుల ఈపనిచేశారని ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ పోలీసులకు లిఃతపూర్వకంగా ఫిర్యాదుచేశారు. దీంతో ఐపిసి సెక్షన్ 427, 153ఎ, 506 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద పట్టణ ఎస్ఐ బివి రామారావు కేసు నమోదుచేశారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం కల్పిస్తూ ప్రధాన రహదారిపై రాస్తారోకో, ఆందోళన చేశారని జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, బొలియాశెట్టి శ్రీకాంత్, రావి సౌజన్య, ఈమని కిషోర్, బాడిస మురళీకృష్ణలపై పోలీసులు కేసు నమోదుచేశారు. అర్ధరాత్రి జరిగిన జెండా దిమ్మె కూల్చివేత విషయంలో అది అక్రమ కట్టడమని, దాని తొలగింపులో ఎలాంటి రాజకీయాలు లేవని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వ్యాఖ్యానించారు. బుధవారం రాత్రి జెండా దిమ్మె కూల్చినప్పటి నుండి మౌనంగావున్న స్థానిక జనసేన పార్టీ నాయకులు గురువారం ఉదయం జిల్లా పార్టీ నాయకులు వచ్చిన తర్వాత గళం విప్పారు. జెండా దిమ్మె కూల్చిన స్థలానికి చేరుకున్న ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్జి రామకృష్ణ, బొలియాశెట్టి శ్రీకాంత్, రీజనల్ కోఆర్డినేటర్ రావి సౌజన్య, స్థానిక నాయకులు ఈమని కిషోర్, బాడిస మురళీకృష్ణ తమ నిరసన తెలిపి జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేశారు. అనంతరం పాదయాత్రగా వెళ్ళూ రహదారిపై ప్రభుత్వానికి, వైఎస్ఆర్‌సికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుంటూ చెల్లా చెదురు చేసే ప్రయత్నంచేశారు. కోదాడ రోడ్ నుండి నడిపిస్తూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వైఖరిపై రావి సౌజన్య మండిపడ్డారు. తాము ఏమి నేరం చేశామని ఇలా ప్రవర్తిస్తున్నారంటూ ఆగ్రహించారు. కాగా జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్, అమ్మిశెట్టి వాసు, అక్కల గాంధీ, పిఆర్‌కె కిరణ్, గరికపాటి ప్రసాదు,

కాకాని లోకేష్, స్టాలిన్ శంకర్ జగ్గయ్యపేట జనసేన పార్టీశ్రేణులకు అండగా నిలిచారు. అధికారపార్టీ వారు పవన్‌కళ్యాణ్‌కు భయపడి తమ పార్టీ కార్యక్రమాలకు ఆటంకం కల్పిస్తున్నారని, పోలీసులను ఉపయోగించుకుంటూ ప్రజాస్వామ్యవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పార్టీ జెండా దిమ్మెను కూల్చివేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.



జగ్గయ్యపేట పోలీస్‌స్టేషన్‌లో సిఐ చంద్రశేఖర్‌కు జెండా దిమ్మె కూల్చివేతపై ఫిర్యాదుచేస్తున్న జనసేన నాయకులు.

# ఆర్థిక వనరుల వృద్ధికి చర్యలు

≫ 650 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పత్రాలతో పాటు అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు సిఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఈ గ్రామాల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టినట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. 14వేల మంది గ్రామ,వార్డు కార్యదర్శులకు రిజిస్ట్రేషన్‌పై శిక్షణను అందిస్తున్నట్లు వివరించారు.అయితే ఈ గ్రామాల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించాలని అధికారులకు సీఎం జగన్ ఈ సందర్భంగా వివరించారు.చుట్టామన్నారు. బిడ్డకు తల్లిపై మమకారం ఎలా ఉంటుందో భూమిపై రైతుకూ అలాగే ఉంటుందని, ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్తిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాకు గురైతే యజమాని ఎలాంటి నరకాన్ని అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు. రాబందుల్లాంటి మనుషులు అరాచకంతో భూములు, స్థలాలు కాజేస్తే న్యాయపోరాటం చేసే శక్తిలేని కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈపరిస్థితులు మార్చాలి, మన ఆస్తిపై ఎవరైనా చేయివేసే అవకాశం ఇవ్వకూడదు అనే సంకల్పంతో ఈరయజ్ఞాన్ని చేపట్టామన్నారు. వివాదాలు సృష్టించి, సరిహద్దురాళ్లు మార్చి తక్కువ రేటుకు భూములను కొట్టేయాలనుకునే పెద్దమనుషుల ఆటలు ఇక సాగవన్నారు. ఇక నుండి గ్రామ, వార్డు సచివాలయాల్లోనే భూముల, స్థలాల పూర్తిస్థాయి రికార్డులు, ఆస్థుల రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, ఎలాంటి అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా చేస్తున్నామన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హై బ్రిడ్ పద్ధతితో కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్స్ (కార్స్) డ్రోన్స్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్దిష్ట సమయంలో సర్వే ప్రక్రియ పూర్తిచేసేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవిన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 ఆగష్టు నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామని, ఇప్పటికే ఈసర్వే నిమిత్తం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్ఓ, ఒక విఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.పేదలకు కొత్తగా నిర్మించనున్న కాలనీల్లో ప్రతి ఇంటికి కుడా యూనిట్లు ఐడీ నంబరు ఇవ్వాలన్నారు.సర్వేకు గ్రామ సచివాలయ సిబ్బంది వెళ్తున్న సందర్భంలో ప్రతి రోజు కనీసం రెండు గంటల పాటు ప్రజలు ఫిర్యాదులు స్వీకరణ, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు.ఒక గ్రామంలో సమగ్ర సర్వే పూర్తయిన తరువాత సంబంధిత గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సర్వీసులు ప్రారంభం కావాలన్నారు.

సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభమైన తరువాత ఎప్పటికప్పుడు సిబ్బందికి వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి నిపుణులు సీనియర్ అధికారులతో కాల్‌సెంటరు ఏరాృటు చేయాలన్నారువెదురు పెంపకాన్ని పెంచాలని ఈ సమావేశంలో సీఎం జగన్‌అటవీశాఖకు ఆదేశించారు.

మైనర్ మినరల్‌కు సంబంధించి కార్యకలాపాలు నిర్వహించని క్వారీలు 2700పైగా ఉన్నట్లు అధికారులు ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.వీటిలో ఆగిపోయిన కార్యకలపాలు తిరిగి ఆరంభించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు,ఈ అంశంపై పూర్తి సారించాలన్నారు.తద్వారానే ప్రభుత్వానికి ఆదాయ వనరులు పెరుగుతాయని చెప్పారు.ఏపీఎండీసీ నిర్వహిస్తున్న సులియారీ బొగ్గగనుల నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు.జెన్‌కో తో సహా రాష్ట్రంలోని పలు పరిశ్రమలకు దీని నుంచి బొగ్గ సరఫరా అయ్యేలా చూసుకోవాలనా న్నరు.దీని వలన జెన్కోఓ ఆధ్వర్యంలోని విద్యుత్తు ప్రాజెక్టులకు మేలు జరుగుతుందని సీఎం జగన్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బొగ్గ ధరలు పెరుగుతున్న దృష్టా ్య,ఈ బొగ్గను మన అవసరాలకు వినియోగించుకునేలా చూడాలని సీఎం జగన్ అధికారులతో చెప్పారు.దీనిపై కార్యచరణ రూపొందించి తనకు నివేదికను ఇవ్వాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.తదుపరి కుడా బొగ్గగనుల వేలం ప్రక్రియలో పాల్గొనడంపై దృష్టి పెట్టాలన్నారు.వాణిజ్యపన్నుల శాఖ పునర్ నిర్మాణానికి ఈ సమావేశం సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా నిర్ణయం తీసుకున్నారు.ఇకపై ఈ శాఖలో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యతలపై స్పష్టతతో పాటు డాటా అనలిటిక్స్ విభాగం,లీగల్ సెల్ కుడా ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి జగన్ తెలిపారు,.

ఈ మాసాంతానికి కల్లా వాణిజ్య పన్నుల శాఖలో నూతన విభాగాల ఏర్పాటు పూర్తి కావాలన్నారు.అక్రమ మద్యం తయారీ,రవాణాదారులను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు.మత్తు పదార్థాల వినియోగాన్ని కఠినంగా నియంత్రించాలన్నారు ఉపముఖ్యమం త్రి కె.నారాయణస్వామి.

రెవెన్యూశాఖా మంత్రి ధరా ్మన ప్రసాదరావు,ఇందన అటవీశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రవాణాశాఖా మంత్రి పినిపి విశ్వరూప్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ,డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, అడిషినల్ డీజీ ఏ .రవిశంకర్,అటవీ,పర్యావరణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్, పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ,ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ్, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ బాబు,హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీష్‌కుమార్, ఆర్దిక శాఖ కార్యదర్శి గుల్జార్,ఏపీసీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసు

≫ తదితరులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం, విచారణలు కొనసాగుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్ బుధవారం అనంతపురం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జిల్లాఎస్పీ, ఎఆర్ అడిషనల్‌ఎస్పీ, సిసిఎస్ డిఎస్పీలపైన ఫిర్యాదు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అనంతరం బయటికి వచ్చి జిల్లా ఎస్పీ పక్కీరప్ప అక్రమ మద్యాన్ని కర్ణాటక నుంచి అనంతపురంకు తరలిస్తున్నారని, కోట్లల్లో చేతులు మారుతున్నాయని ఆరోపణలు చేశారు. అదే విధంగా కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో 3 కోట్లు పెట్టి ఇల్లు నిర్మించుకుంటున్నారని, ఇంటికి అవసరమయ్యే ఇతర సామాగ్రిని అనంతపురం పోలీసు అధికారులు, పోలీస్ సంఘం ద్వారా తరలిస్తున్నారని కూడా ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి.

**విచారణ అధికారిగా పలమనేరు డిఎస్పీ గంగయ్య :**

ఈ సంఘటనపై ఏఆర్ కానిస్టేబుల్ రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ అధికారిగా పలమనేరు డిఎస్పీ సీఎం గంగయ్యను నియమించారు. సీఎం గంగయ్య గురువారం అనంతపురంకు వచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విలేకర్లతో గంగయ్య మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కేసులను డిఎస్పీనే విచారణ చేస్తాడని, అందులో భాగంగా తనను విచారణ అధికారిగా నియమించారన్నారు. విచారణలో భాగంగా ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ వాంగ్మూలం తీసుకునేందుకు వాళ్ల ఇంటి వద్దకు వెళ్లి వచ్చానని, అతను ఇంటిలో లేరన్నారు. ఆ తర్వాత ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని, ఎస్ఎంఎస్ చేస్తే స్పందించడం లేదని, వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపినా స్పందించడం లేదని వివరించారు. పోలీస్‌గెస్ట్‌హౌస్‌లో తాను ఉన్నానని, స్వయంగా వస్తే వాంగ్మూలం తీసుకుంటానని, ప్రకాష్ వాంగ్మూలాన్ని పక్కాగా వీడియో రికార్డు చేస్తానని డిఎస్పీ గంగయ్య వెల్లడించారు. మరోసారి నోటీస్ పంపి ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ వాంగ్మూలాన్ని తీసుకుంటామన్నారు.

**ప్రకాష్ ఆరోపణల్లో వాస్తం లేదు : అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు**


డిస్మిస్ అయిన అనంతపురం ఎఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్ ఫిర్యాదుల్లో ఎలాంటి వాస్తవం లేదని అతనిపై ఎన్నో కేసులు ఉన్నాయన్నారు. ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్పీ పక్కీరప్ప, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, సిసిఎస్ డిఎస్పీ మహబూబ్ బాషాలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు విచారణ అధికారిగా డిఎస్పీ గంగయ్యను నియమించినట్లు ఆయన వెల్లడించారు. విచారణ అధికారి అడిగిన మేరకు ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ సంబంధించిన రికార్డులను పక్కాగా అందజేస్తున్నామన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్‌కు సంబంధించిపలు వివరాలను అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు ఇలా వివరించారు.. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం గుడ్డాలపల్లి గ్రామానికి చెందిన బి.లక్ష్మి అనే మహిళ జిల్లా ఎస్పీకి క్రమంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. తన భర్త వేణుగోపాల్‌రెడ్డి అత్తవారింటి వేదింపులపై ఫిర్యాదు చేసేందుకు వస్తే ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్ పరిచయమయ్యాడు. ఆ తర్వాత క్రమంలో తను మాయమాటలు చెప్పి లోబరుచుకున్నాడు. తననుంచి 30 తులాల బంగారం, 10 లక్షల డబ్బు వాడుకుని పెళ్లి చేసుకోమని అడిగితే నిరాకరించినట్లు జిల్లాఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై 2019 సంవత్సరం జులై 22వ తేదిన గార్లదిన్నె పోలీస్ స్టేషన్‌లో ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్‌పై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి శాఖ పారమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి నివేదిక పంపారు. ఈ నివేదిక ఆధారంగా 2019 నవంబర్ 19వ తేదిన ఎ.ప్రకాష్‌ను సస్పెండ్ చేశారు. పూర్తి స్థాయిలో ఎఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్‌పై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని 2019 నవంబర్ 19తేదిన ధర్మవరం డిఎస్పీ రమాకాంత్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓరల్ ఎంక్వైరీ ఆఫీసర్‌గా సిసిఎస్ డిఎస్పీ మహబూబ్ బాషాను నియమిస్తూ 2022 సంవత్సరం జనవరి 29వ తేదిన ఉత్తర్వులు జారీ చేశారు. ఓరల్ ఎంక్వైరీలో భాగంగా 8మంది సాక్షులను విచారించి వాంగ్మూలం కూడా నమోదు చేశారు. 2022 సంవత్సరం మార్చి 1వ తేదిన పిటీషనర్ బి.లక్ష్మి డిఎస్పీ మహబూబ్ బాషా ముందు హాజరై తతను ఏ విధంగా ఎఆర్ కానిస్టేబుల్ ఇబ్బందికి గురిచేసింది తెలిపింది. ఈ విధంగా 8 మంది సాక్షులను వాంగ్మూలం తీసుకున్న తర్వాత 2022 జూన్ 23వ తేదిన సంజాయిషీ ఇవ్వాలని కె.రామకృష్ణను ఆదేశించారు. ఓరల్ ఎంకై ్వరీ రిపోర్టును 2022 సంవత్సరం జూన్ 23 వేతేదిన జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ రిపోర్టులపై మూడు సార్లు ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్‌కు సంజాయిషీ అడిగినా వివరణ ఇవ్వలేదని అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు వెల్లడించారు. 2000 సంవత్సరంలో ఒక కేసులు అరెస్టు అయి ప్రకాష్‌ను రిమాండ్‌కు పంపామని 2006లో ఒక హోటల్ అతన్ని బెదిరించాడని కేసు నమోదైందని, వాహనాల దొంగతనం కేసులో కూడా 2009, 2014లో కేసులు నమోదయ్యాయని ఆయన ఏఆర్ కానిస్టేబుల్ కె.ప్రకాష్ గురించి వివరించారు.

# రూ. 100 కోట్లు

≫ బస్సులో న్యూమాటిక్ కంట్రోల్ డోర్ ప్రవేశ పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పాత బస్సులన్నిటికీ రెట్రో-ఫిట్ న్యూమాటిక్ డోర్‌లను దశల వారిగా ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క పల్లె వెలుగు బస్సులకు రూ.15 వేలు, ఇతర బస్సులకు రూ.10 వేల చప్పున మొత్తం దాదాపు రూ.10 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. గత సంవత్సరం రూ.15 కోట్ల వ్యయంతో 1285 పల్లె వెలుగు బస్సులు, ఈ సంవత్సరం రూ.25 కోట్లతో ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులతో కలిపి మొత్తం 1100 బస్సులను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. కొత్తగా 62 నాన్ ఏసి స్లీపర్ బస్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ 2340 ప్రత్యేక బస్సులను నడిపిందని, ఈ సంవత్సరం 4 వేల ప్రత్యేక బస్సులను నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేసిన్నట్లు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా నడిపే ఈ ప్రత్యేక బస్సులన్నీ సాధారణ ఛార్జీలతోనే నడపబడుతాయన్నారు. ఖాళీ స్థలాలను 15 ఏళ్ల పాటు లీజుకు, మండల స్థాయిలో టెండర్ల నిర్వహించడం జరుగుతుందన్నారు. బిఓటి పథకం కింద ఆటోనగర్ మరియు కర్నూలు రాజ్ విహార్ బస్ స్టేషన్ల అభివృద్ధికి సంస్థ టెండర్లను ఆహ్వానిస్తుందన్నారు. తిరుపతి బస్సు స్టేషన్‌ను ఇంటర్ మోడల్ బస్ స్టేషన్‌గా అభివృద్ధి చేయడం కొరకు నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్‌తో అవగాహన ఒప్పందం జరిగిందన్నారు. నిర్మాణం కోసం స్థలం పరిశీలన కూడా చేశామన్నారు. అలాగే నరసరావుపేట, ఏలూరులలో టెండర్లను ఆహ్వానించగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చారన్నారు. 102 చోట్ల లీజుకు బిఎస్ఎన్ఎల్ రూఫ్ టాప్ పోల్స్ ఏర్పాటుకు ప్రణాళికలు. రూ.100 కోట్లతో పులివెందుల, రాయచోటి, ప్రొద్దుటూరు, కడప, గుడివాడ, హనుమాన్ జంక్షన్, నర్సాపురం, ఆత్మకూరు (కె), డోన్, బేతంచర్ల, ప్యాపిలి, సింగరాయకొండ బస్ స్టేషన్‌ల అభివృద్ధితో పాటు రాజాం బస్ స్టేషన్, తగరపువలస బస్ డిపో నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు మరియు తిరుపతిలో 24 గంటలు కార్గో బుకింగ్ సౌకర్యం ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా ఏపిఎస్‌ఆర్టీసీ యూనిఫైడ్ టిక్కెట్ సొల్యూషన్ విధానాన్ని ప్రవేశపెడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న టిమ్ మెషీన్లకు బదులు ఈ పాస్ మిషన్ల ద్వారా టిక్కెట్లు జారీ చేయడంతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డు మరియు యుపిఐ విధానం ద్వారా చెల్లింపులు జరిపే అవకాశాన్ని ఆర్టీసీ కల్పిస్తుందన్నారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు-1 డిపోలలో యుటిఎస్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు జరిపి విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం చివరకు మొత్తం 129 డిపోలలో యుటిఎస్ విధానాన్ని అమలు చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. 100 ఏసి ఎలక్ట్రిక్ బస్సులు తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్డు మరియు తిరుపతి-నెల్లూరు, మదనపల్లి మరియు కడప ఇంటర్ సిటీ రూట్లలో నడపబడతాయన్నారు. జనతా గ్యారేజ్ పథకం కింద డిపో గ్యారేజీలు మరియు జోనల్ వర్క్ షాపు, టైర్ రీట్రేడింగ్‌ల ద్వారా ఇప్పటికే ఉన్న ప్లాంట్ మరియు మెషనరీ యొక్క స్పేర్ కెపాసిటితో పాటు అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాల్ని ఉపయోగించుకొంటూ అదనపు ఆదాయాన్ని ఆర్జించే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేయబడుతుందన్నారు. ప్రవేటు బస్సులు మరియు ట్రక్కుల టైర్లను రీ క్యాపింగ్ చేయడం, ఇంజన్లు, గేర్ బాక్స్‌లు మరియు ఇతర ప్రధాన యూనిట్ల మరమ్మతు_లు, బస్ ,ట్రక్ బాడీ మరమ్మత్తులు తదితర నాణ ్యమైన సేవలు మరియు ఉత ్పత్తులు అత్యంత తక్కువ ధరలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం పోరాడాల్సిందే
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** 75 వసంతరాల స్వాతంత్ర్య భారతావనిలో ఇప్పటికీ పేదలకు కూడు, గూడులతోపాటు విద్య, ఉపాధి, ఉపాధి సౌకరాలు కల్పించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయని, బ్రిటీష్ వలస పాలకులు దేశాన్ని ఆక్రమించుకున్న తర్వాత గిరిజనుల హక్కులు, సంప్రదాయాలు, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధానాలు చేపట్టి దౌర్జన్యంగా అమలు చేశారని, ఆనాడు వారి దాష్టీకాన్ని సిపిఐ నిరసించి ఆదివాసీ, గిరిజనులకు అండగా నిలిచి వారి హక్కుల పరిరక్షణకు పోరాటాలు చేసిందని గుర్తుచేస్తూ నేటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే కాలరాయబడుతున్న హక్కుల కోసం గిరిజనులు సంఘటితంగా పోరాడాల్సిందేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. హిమాయత్‌నగర్ మఖ్దూమ్‌భవన్ నుండి సత్యనారాయణరెడ్డి భవన్ వరకు తెలంగాణ గిరిజన సమాఖ్య 2వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని వందలాది గిరిజనులతో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ నేతృత్వంలో భారీప్రదర్శనానంతరం సమాఖ్య సీనియర్ నాయకులు ఆర్.శంకర్‌నాయక్ సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించగా సత్యనారాయణరెడ్డి భవన్‌లోని కామ్రేడ్ గొడ్డేటి దేముడు వేదికలో గురువారం తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు జువారి రమేష్, భూక్య శ్రీనివాస్, స్వరూప, కుటుంబరావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధిని విస్మరించడంవల్లే పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక వెనుకబాటుతనం వారిలో పెరిగిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణలతో ఉద్యోగ, వైద్యం పేద దళిత, గిరిజనులకు దూరం చేస్తున్నారని దుయ్యబడుతూ ఉపాధి, ఉద్యోగ, విద్యారంగాల్లో ఆదివాసీ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వాగ్దానం ప్రకారం వెంటనే పోడుభూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజనుల హక్కులను, జీవనోపాధిని హరింపజేస్తూ ఊరుకునేదిలేదని స్పష్టం చేస్తూ గిరిజన హక్కుల కోసం పోరాడుతూ వారికి అండగా నిలబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధిచెబుతామని వెంకటరెడ్డి హెచ్చరించారు. ఈ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేష్, కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, ఏసురత్నం, యు.సృజన, పాండురంగాచారి, సమాఖ్య రాష్ట్ర నేతలు విజయభాయి, రాంచందర్ నాయక్, శివ, దేవీలాల్ తదితరు లతోపాటు అన్ని జిల్లాల్లోని ప్రతినిదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న చాడ వెంకటరెడ్డి, రమేష్, శ్రీనివాస్, స్వరూప, రమావత్‌నాయక్, ఆర్.శంకర్‌నాయక్ తదితరులు

## మెగా ఫ్యాన్స్‌కు థాంక్స్: వైష్ణవ్‌తేజ్



యంగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పైబాపినీడు.బి సమర్పణలో గిరీశాయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం రంగ రంగ వైభవంగా... ప్రముఖ సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు.. కేతికశర్మ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం ఈనెల 2న విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..కార్యక్రమంలో సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, వరుణ్‌తేజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైష్ణవ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మకు, ఇక్కడకు వచ్చిన మెగా ఫ్యాన్స్‌కు అందరికీ థాంక్స్ అన్నారు. మా ఇద్దరు అన్నయ్యలకు థాంక్స్ అంటూ పేర్కొన్నారు.. మా దర్శకుడు గిరి గారికి ఎన్ని సార్లు ఛేంజస్ చెప్పినా కూడ చేశారన్నారు. మిమ్మల్ని బాగా ఇబ్బంది పెట్టాను సారీ అన్నారు. నటనలో నాకు ఎంతో సాయం చేశారు అని అన్నారు. గిరి డైరెక్షన్ టీం నాకు ఎంతో సాయంగా నిలిచిందన్నారు. ఉప్పెన తర్వాత డిఎస్పీగారు మళ్లీ ఈసినిమాకు సంగీతం అందించటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు గిరిశాయ, హీరోయిన్‌కేతిక శర్మ, తదితరులు మాట్లాడారు.

## 'ప్రాజెక్టు కే..' క్రేజీ హింట్



హీరో ప్రభాస్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొనే జంటగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం ప్రాజెక్టు కె.. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ పాన్‌ఇండియా నుంచి పాన్ వరల్డ్‌మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం విషయంలో నిర్మాత చూపుతున్న ఆసక్తి ఆశ్చర్యపరుస్తోందని అంటున్నారు. సినిమాకు సంబంధించి ఏ చిన్న విజువల్‌బయటకు రాకున్నా,, కచ్చితంగా ప్రపంచ స్థాయిలో ఈసినిమా ప్రభావం చూపు తుందని అంటున్నారు. ఒక సైన్స్‌ఫిక్షన్ కం ఫాంటసీ డ్రామాగా ప్లాన్ చేస్తున్నారు.. ఈసినిమాలో ఇండియ న్ హిస్టరీకి సంబంధించి కూడ కథ ఉంటుందని తెలిసింది. వినాయక చవితి సందర్భంగా చేసిన పోస్ట్‌లో ఒకపుడు భారతానికి సాయం చేసావు ..ఈసారి మా భారతానికి కూడ ఆశీర్వాదం కావాలని పోస్ట్ చేశారు..దీంతో సినిమా స్టోరీ లైన్‌పై అందరికీ ఓ హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది.. ఈ ప్రాజెక్టుకే లో..కే అంటే కర్ణ అని కూడ టాక్ విన్పిస్తోంది.. పూర్తి అధికారిక సమాచారం కోసం వెయిట్ చేయాల్సిందే మరి.

## 'మంచు' హీరోకు గాయాలు



మంచు కుటుంబం యంగ్ హీరో, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తాజాగా పలు చిత్రాల్లో నటిస్తున్నారు. ఈచిత్రాల్లో సూర్యతో చేస్తున్న సాలిడ్ ఎంటర్‌టైనర్ జిన్నా. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. కాగా తాజాగా విష్ణు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ సినిమా షూట్‌లో గాయపడినట్టు ఒక షాకింగ్ పిక్‌ను షేర్‌చేశారు. డాన్స్ సెషన్‌లో ఉన్నపుడు ఈ గాయం అయినట్టు తెలిపారు. అయితే దీన్ని కూడ ఎంజాయ్ చేస్తున్నట్టు తెలిపారు. రెండు వారాలు విశ్రాంతి తీసుకోనున్నారని తెలిసింది.

## యుఎస్‌లో మరో రేర్ ఫీట్



హీరో నిఖిల్ సిద్ధార్ధ్ హీరోగా నటించిన తాజా చిత్రం కార్తికేయ2. ఈచిత్రంలో అనుపరమా పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించారు.. అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కి ప్రేక్షకుల ఆదరణ చూరగొంటోంది.. ఈచిత్రాన్ని హిందీ సహా తెలుగు రాష్ట్రాలతోపాటు యుఎస్‌లో కూడ మంచి స్పందన వస్తోంది.. ఇదిలా ఉంటే యుఎస్ బాక్సాఫీసు వద్ద మొదటి రెండు వారాల్లో కూడ అత్యధిక వసూళ్ల నమోదు చేసుకున్న సినిమా నిలిచింది. విడుదలై నాలుగోవారంలోకి వచ్చినా కూడ 90కి పైగా లొకేషన్స్‌లో కంటిన్యూ కావటం ఒక ఇండియన్ సినిమాగా మొదటిసారిగా, అలాగే హిందీలో అయితే మరిన్ని స్క్రీన్స్ దక్కుతుండటం విశేషం.. 1.5 మిలియన్ డాలర్ మార్క్ దిశగా ఈచిత్రం దూసుకుపోతోంది.. ఈ నేపథ్యంలో హీరో నిఖిల్ తన ఆనందం వ్యక్తం చేస్తూ ట్వీట్ పోస్ట్‌చేశారు.









## దూసుకొస్తుంది వీరమల్లు విజయరథం...

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, సృజనాత్మక దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొంది స్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'.. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సూర్యా ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎఎం రత్నం సమర్పణలో నిర్మాత దయాకర్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. కాగా సెప్టెంబర్ 2వ తేదీ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రం ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. ఈ ప్రచార చిత్రంలో స్వాగతిస్తుంది సమరపథం.. దూసుకొస్తుం ది.. వీరమల్లు విజయరథం.. అన్నట్టుగా కన్పిస్తున్నారు పవన్‌కల్యాణ్.. కాగా ఈనెల2వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు పవర్ గ్లాన్స్ పేరుతో ఓ పవర్‌ఫుల్ వీడియోను విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించటంతో అభిమానుల ఆనంద సంబరాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి.. వారి ఆనందాన్ని మరింత ఉచ్చస్థితికి వెళ్లేలా .. ఆ వీడియో ఉండబో తోందని తెలుస్తోంది.. 17వ శతాబ్దం నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాల శకం నేపథ్యంలో జరిగే కథతో , అత్యద్భుతమైన విజువల్ ఫీస్ట్‌గా ఈ హరిహరవీరమల్లు సినిమా రూపొందు తోంది.. ఇది ఒక లెజండరీ బందిపోటు వీరోచిత్ర గాథ... ఇది భారతీయ సినిమాలో ఇప్పటిదాకా చెప్పని కథ.. కచ్చితంగా ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మరపురాని అనుభవాన్ని ఇస్తుంది.. ఏ విషయంలోనూ రాజీపడని ఉన్నతస్థాయి నిర్మాణ విలువలతో భారీ వ్యయంతో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలో నూతన షెడ్యూల్ ప్రారంభం అవుతుందని నిర్మాత ఎ.దయాకర్‌రావు తెలిపారు.. అంతర్జాతీయస్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా హరిహర వీరమల్లు చిత్ర రూపుదిద్దుకుంటోంది.. ఎంఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు..

## 'బుట్టబొమ్మ' రిలీజ్ డేట్



వరుస చిత్రాల నిర్మాణంలోనే కాకుండా, వైవిధ్యమైన చిత్రాల నిర్మాణ సంస్థగా బాలీవుడ్‌లో ప్రఖ్యాతిగాంచిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం బుట్టబొమ్మ. అనిక సురేంద్రన్, అర్జున్ దాస్, సూర్య వశిష్ట నాయిక, నాయికలుగా నటిసున్నారు.. వినాయక చవివి సందర్భంగా టైటిల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. నాగవంశీఎస్, సాయిసౌజన్య ఈచిత్రానికి నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విడుదలైన ప్రచార చిత్రంలో నాయిక అనిక సురేంద్రన్ బుట్టబొమ్మగా ఎంతో అందంగా ఒదిగిపోయిన వైనం చూడముచ్చటగా ఉంది.. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమన్నారు. సహజంగా ఉంటుందన్నారు. ప్రేమలోని పలు సున్నితమైన పార్శ్వాలను సృశిస్తూ చిత్ర కథ ఉంటుందన్నారు సెప్టెంబర్‌లో జరిగే షూటింగ్‌తో చిత్ర నిర్మాణం పూర్తవుతుందన్నారు. నవంబర్‌లో ఈచిత్రం విడుదల అవుతుందని, మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

## 'నేచర్' నుంచి సాంగ్ రిలీజ్

ప్రకృతిని ఇష్టపడే కుర్రాడు ప్రేమలో పడితే ఎలా ఉంటుంది. ఆ ప్రేమ వల్ల తన ఎన్నికష్టాలు పడ్డాడు.. చివరకు ప్రేమించిన అమ్మాయిని ఎలా దక్కించుకున్నాడు.. అనేదే నేచర్. చిత్ర కథాంశం.. శ్రీ సప్తమ్ క్రియేటివ్ ప్రొడక్షన్స్ పతాకంపై కృష్ణ, ముస్కాన్ రాజేందర్ జంటగా అశ్విన్ కామరాజు కొప్పల దర్శకత్వంలో పి.యశోదమ్మ, టి.చేతన్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. వినాయకచవితి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం నుంచి నిన్నేచూడందే.. అనే లిరికల్




సాంగ్‌న విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు ఆలీ, నటుడు కృష్ణుడు, దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్, కమెడియన్ గౌతమ్ రాజు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఆలీ మాట్లాడుతూ టైటిల్ చాలా వెరైటీగా ఉందన్నారు.. హీరోహీరోయిన్లుగా సాంగ్‌లో చాలా బాగా నటించారని అభినందించారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. కథా రచయితలు సుధాకర్ తుపాలకు, రవి చల్ల, చిత్ర దర్శకుడు అశ్విన్ రాజు, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజా, హీరో కృష్ణ, హీరోయిన్ ముస్కాన్‌రాజేందర్ మాట్లాడారు.

## వైజాగ్ నుంచి 'అల్లూరి' యాత్ర



హీరో శ్రీవిష్ణు నటిస్తునన పోలీసు ఆఫీసర్ ఫిక్ష్ బయోపిక్ అల్లూరి.. ప్రదీప్ వర్మ దర్శకత్వంలో లక్కీమీడియా బ్యానర్‌పై బెక్కెం వేణుగోపాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బెక్కెం బబిత సమర్పిస్తున్నారు. ఇందులో శ్రీవిష్ణు నిజాయితీగల పోలీస్ అధికారి అల్లూరి సీతారామరాజుగా కన్పించనున్నారు.. సెప్టెంబర్ 23న ఈచిత్రం విడుదలకాబోతోంది.. కాగా ఈనెల 3న నుంచి అల్లూరి టీం యాత్ర ప్రారంభించనున్నట్టు నిర్మాత తెలిపారు. సంస్థ స్థాపించి 15ఏళ్లు అయ్యిందని, అందరి సహకారంతో విజయాలు సాధిస్తూ వస్తున్నామని తెలిపారు. ఫ్యామిలీ చిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అల్లూరి చిత్రం షూటింగ్ పూర్తయిందని, సెప్టెంబర్ 23న విడుదల చేయనున్నట్టు తెలిపారు. అలాగే ఈనెల 3వ తేదీ నుంచి యూనిట్‌యాత్ర సాగుతుందన్నారు. తొలిరోజు వైజాగ్‌లో అల్లూరి సమాధి వద్దనుంచి యూనిట్ అంతా కలిసి యాత్రను ప్రారంభిస్తారని అన్నారు.. శ్రీవిష్ణు కెరీర్‌లో ఇది బెస్ట్‌మూవీ అవుతుందన్నారు.

## 'తమ్ముడు'కు 'అన్నయ్య' బర్త్‌డే విషెస్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈనెల 2వ తేదీన తన పుట్టిన రోజును జరుపుకోనున్నారు.. ఇదిలా ఉండగా ఇప్పటికే సోషల్‌మీడియా, ఆఫ్‌లైన్‌లో కూడ భారీఎత్తున హంగామా నడుస్తోంది. అంతేకాదు పవన్ నటించినపలు సినిమాలుకూడ రికార్డుస్థాయిలో షోలు కూడ ప్లాన్ చేస్తున్నారు. కాగా మెగాస్టార్ చిరంజీవి ఇపుడు తమ్ముడు పవన్‌కల్యాణ్‌కు ముందుగానే బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా ఆయన ఫస్ట్‌డే ఫస్ట్‌షో సినిమా ప్రీరిలీజ్ వేడుకకు కూడ హాజరయ్యారు. ఈసందర్భంగా పవన్‌కు బర్త్‌డేరోజునే ఈసినిమా రిలీజ్ అవుతుందని గుర్తుచేస్తూ పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. మెగాస్టార్ ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పటం వైరల్ అయ్యింది.

## కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారు: చిరంజీవి

పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న కొత్త చిత్రం 'ఫస్ట్‌డే ఫస్ట్‌షో'.. యూత్‌ఫుల్ కామెడీ, ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది..అనుదీప్ కెవి ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బషు జంటగా నటిస్తున్నారు.. ఏడిద శ్రీరామ్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏడిద నాగేశ్వరరావు గారి ఆశీస్సులు మనందరిపై ఉంటాయన్నారు.. వారితో కుటుంబపరమైన అనుబంధం ఉందన్నారు. సినిమా అనేది గొప్ప పరిశ్రమ అన్నారు..ప్రతిభ ఉండి కష్టపడితే ప్రతిఒక్కరినీ అక్కున చేర్చుకునే పరిశ్రమ ఇది అన్నారు..పరిశ్రమలో ఉన్నందుకు నా జన్మసార్ధకమైందని భావిస్తానని అన్నారు. ఈ పరిశ్రమలో బాగమవ్వటం ఆ భగవంతుడు నాకు ఇచ్చిన వరం అన్నారు.. కష్టపడి పనిచేస్తూ ఒక దీక్ష పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ ఇక్కడ సక్సెస్ అవుతారని అన్నారు.. కొత్తవారిని ప్రోత్సహించటానికి నేను ఎపుడూ ముందుటాను అన్నారు. కొత్తవారిని ప్రోత్సహించటం తనకు ఎనలేని ఎనర్జీ ఇస్తుందన్నారు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని అన్నారు. మంచి కథలు, కంటెంట్‌పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత దర్శకులపై ఉందనారు. కార్యక్రమంలో అనుదీప్, శ్రీకాంత్, సంచిత , శ్రీజ, ఏడిద శ్రీరామ్, రథన్, లక్ష్మీనారాయణ, వంశీధర్‌గౌడన, శ్రీకాంత్, ఆలీ పలువురు మాట్లాడారు.

## గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా:

**కోవి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్‌పతాకంపై యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, సంజన ఆనంద్, సిద్ధార్థ్ మీనన్, ఎస్వీకృష్ణారెడ్డి, బాబా బాస్కర్ సోను ఠాగూర్,భరత్ నటీనటులుగా శ్రీధర్ గాదె దర్శకత్వంలో రాబోతున్నచిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని.. కోడి దివ్య దీప్తి నిర్మిస్తున్నారు. ఈనెల 9న ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ సోను ఠాగూర్ మీడియాతో మాట్లాడింది. వివరాలు ఆమె మాటల్లోనే..**



చిన్నప్పటి నుంచి నాకు సినిమా అంటే ఎంతో ఇంట్రెస్ట్.. ఆ తర్వాత నేను మోడల్‌గా కెరీర్ ప్రారంభించా.. మోడలింగ్ చేస్తున్న సమయంలోనే జోరుగా హుషారుగా సిఇమాలో ఒక మంచి సాంగ్ చేసే అవకాశం వచ్చింది.. అందులో పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. మొదట మంచి బ్యానర్‌గానీ, లేక మంచి కాస్ట్‌గానీ, మంచి స్క్రిప్ట ఉండే సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది.. అనుకున్నట్టే ఎన్నో హిట్స్ ఇచ్చిన దర్శకుడు కోడి రామకృష్ణగారి బ్యానర్‌లో అందులో తన కూతురు కోడి దివ్య దీప్తి నిర్మాతగా చేస్తున్న సినిమాలో హీరో కిరణ్‌తో యాక్ట్ చేయాలి అనగానే చాలా సంతోషం వేసింది.. మోడల్‌గా ఎక్స్‌పీరియన్స్ ఉండటం వలన సినిమాలో నటించటం చాలా ఈజీగా అయింది.. ఇందులో డ్యాన్స్‌కు ఎక్కువ స్కోప్ ఉండటంతో ఈసినిమాలో లాయర్ పాప సాంగ్ చేశాను. ఈపాటకు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాలకు నాకు రన్‌టైమ్ తక్కువ ఉన్నా ఫుల్ ఫన్ ఉంటుంది. బాబా భాస్కర్‌తో నాకు సీన్స్ ఉన్నా తనతో వర్క్ చేయటం చాలా హ్యాపీగా ఉంది. తను ఆన్‌స్క్రీన్‌పై ఎలా ఉంటాడో. ఆఫ్ స్క్రీన్‌లో కూడ అలాగే ఉంటాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్‌గారు ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశారు..తనతో వర్క్‌చేయటం చాలా సంతోషంగా ఉంది.. నిర్మాతదీప్తిగారు మమ్మల్ని బాగా చూసుకున్నారు. కోస్టార్ కిరణ్ చాలా కూల్ పర్సన్ తనతో కలిసి డ్యాన్స్ చేయటం హ్యాపీగా ఉంది.. మెలొడీ బ్రహ్మ మణిశర్మగారి పాటలు ఈసినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.. ఈనెల 9న వస్తున్న ఈచిత్రాన్ని అందరూ ఆశీర్వదించి హిట్ చేయాలని కోరుకుంటున్నా.

## సైబర్ క్రైమ్ థ్రిల్లర్ 'ఓటిపి'



జెఆర్ పిక్చర్స్, మిధున ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నందిత శ్వేత, రామ్ జంటగా సూర్యతేజ్, డిజె టిల్లు ఫేం లడ్డు, సోనాక్షి వర్మ, సదన్ నటీనటులుగా రూపొందుతున్న చిత్రం ఓటిపి.. కల్యాణ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్.గురుప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. సైబర్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోఘనంగా జరిగాయి.. స్టార్ కమెడియన్ ఆలీ ముఖ్యఅతిథిగా పాల్గొని స్క్రిప్టును అందించారు. ఇండియన్‌ఐడిల్ విన్నర్ శ్రీరామచంద్ర చిత్ర హీరోహీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్‌న ఇచ్చారు.. చిత్ర నిర్మాత కూతురు బేబీ జీవాన్సీ రెడ్డి కెమెరా స్విచ్చాన్‌చేశారు..

## 'ఆకాశ వీధుల్లో' ప్రీరిలీజ్ వేడుక



గౌతమ్‌కృష్ణ, పూజిత పొన్నాడ జంటగా జికె ఫిలిం ఫ్యాక్టరీ మనోజ్ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్లపై గౌతమ్‌కృష్ణను దర్శకుడిగా తెరకెక్కిన చిత్రం ఆకాశ వీధుల్లో.. మనోజ్ డి.జె, డాక్టర్ మణికంఠ చిత్రాన్ని నిర్మించారు.. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, నిర్మాత సతీష్, గోపి ఆచంట, రామసత్యనారాయణ , ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్, దర్శకుడు నరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.. గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, పక్కా యూత్‌ఫుల్ డ్రామా మూవీ అన్నారు. కేవలం యువత కోసం తీసిన సినిమా అన్నారు యూత్ ఈచిత్రానికి కనెక్ట్ అవుతుందన్నారు.ఈసినిమాపై చాలా నమ్మకం ఉందన్నారు. నిజజీవితం నుంచి పుట్టిన కథ అన్నారు.. లైఫ్‌లో కోల్పోయిన ఆనందాన్ని ఈసినిమా కచ్చితంగా మీకు తిరిగి ఇస్తుందని నమ్ముతున్నానని అన్నారు..

# పట్టుచీరపై మరకా?



పట్టుచీరలు కట్టుకున్నప్పుడు హుందాగా ఉన్నా.. వీటి జాగ్రత్త విషయంలో తెలియని భయం, పూజలోనో, వంట చేసేప్పుడు నూనె పడటం, కూర, టీ, కాఫీ మరకలు.. ఎంత జాగ్రత్తగా ఉన్నా పలకరిస్తుంటాయి. తొందరపడి ఏదైనా చేస్తే చీరే పాడవ్వొచ్చు. అలా కాకుండా ఉండాలంటే.

- పట్టుచీరల్ని నీటిలో నానబెట్టడం, వాషింగ్ మెషిన్‌లో ఉతకడం వంటివి వద్దు. డ్రైక్లీనింగ్‌కే ఇవ్వాలి. నూనె మరకలేమైనా పడితే డిటర్జెంట్‌తో ఉతికేయొద్దు. ముందు దనిపై కాస్త పౌడర్ చల్లండి. పౌడర్ నూనెను పీల్చుకున్నాక చల్లటి నీటిలో ముంచిన దూదితో రుద్దితే సరిపోతుంది. అయినా మరక ఇంకా కనిపిస్తోంటే.. అర మగ్గు నీటిలో పిల్లల షాంపూ కలిపి ఆ నీటిలో ముంచిన వస్త్రం లేదా దూదితో రుద్ది చూడండి.
- కూర లాంటి మరకలు పడి ఎండిపోతే ఓ పట్టాన వదలవు. ముందు చల్లటి నీటిలో ముంచి పిండిన స్పాంజితో నెమ్మదిగా అద్దండి. మరక ఆనవాళ్లు చనిపిస్తోంటే సమపాళ్లలో నీరు, వెనిగర్ తీసుకోండి. దానిలో ముంచిన దూదితో అద్దండి కానీ దీంతో కొన్ని చీరలు రంగుపోయే ప్రమాదముంది. అందుకే కట్టు చెంగు దగ్గర కొద్ది అద్ది 5-10 నిమిషాలు వేచి చూడండి. సమస్య లేదన్నాకే ప్రయత్నించండి.
- కొన్ని మొండి మరకలకు వెనిగర్ మిశ్రమం సరిపోదు. అలాంటప్పుడు గ్లాసు నీళ్లలో స్పూను డిష్ వాషింగ్ సొల్యూషన్‌ను కలిపి దాంతో రుద్ది చూడొచ్చు.
- చీర విప్పేయగానే కుర్చీలో కుప్పగా పడేయొద్దు. జరీదెబ్బతింటుంది. మెటల్ కాకుండా తాడు లాంటి దానిపై ఆరేయండి.కట్టిన ప్రతిసారీ డ్రైక్లీనింగ్‌కి ఇవ్వొద్దు. మూడు, నాలుగుసార్లు కట్టాకే ఇవ్వడం మేలు.

నేరుగా ఎండ పడే ఓటా పట్టుచీరల్ని ఆరేయొద్దు. రంగును కోల్పోయే ప్రమాదవం ఉంది. అందుకే నీడలోనే అరబెట్టాలి. ఆపై రోలింగ్‌కి ఇచ్చి పేపర్‌లేదా వస్త్రంలో ఉంచి భద్రపరిస్తే సరిపోతుంది. నేరుగా ఇస్త్రీ చేయడమూ మంచిది కాదు. చీరమీద ఏదైనా వస్త్రం వేసి, దాని మీద రుద్దాలి. ❑

# స్వయంకృషితో విదేశాలకూ సేవలు



**సంప్రదాయ నృత్యాన్ని పిల్లలకు నేర్పుతూ, భర్త సంపాదనకు తనూ కాస్త జోడిస్తున్నాననుకునే సగటు గృహిణి జయలక్ష్మి. కానీ ఇంటి ఆర్థిక పరిస్థితులు దిగజారినప్పుడు చక్కదిద్దడానికి ధైర్యంగా తనే రంగంలోకి దిగింది. వ్యాపారవేత్తగా మారింది. యూపిఎస్, బ్యాటరీలు, స్టెబిలైజర్లు, డిజిల్ జనరేటర్లు పంపిణీ చేస్తూ ఎన్నో బహుళ జాతి సంస్థలకు డీలర్‌గా ఎదిగింది. పాతికేళ్లలో దేశవ్యాప్తంగా 6 వేల మంది ఖాతాదారులకు సేవలందించే స్థాయికి సంస్థను చేర్చిన జయలక్ష్మి ప్రస్థానాన్ని తెలుసుకుందాం..**

శాస్త్రీయ నృత్యంలో చిన్నప్పటి నుంచి శిక్షణ తీసుకున్న జయలక్ష్మి దాన్నే పిల్లలకు నేర్పుతూ ఉండేది. అదో ఆదాయ మార్గం కూడా తనకు. వీళ్లది బెంగళూరు. భర్త వెంకట నారాయణన్ ఓ గ్రానైటు సంస్థలో ఉద్యోగి. ఐఐటిలో చదవాలన్న తన కల ఎలాగూ తీరలేదు. కనీసం పిల్లలనైనా బాగా చదివించాలని అనుకునేది తను. ఇంటి అవసరాలతోపాటు ఇద్దరమ్మాయిల చదువులకు, ఇతరత్రా ఖర్చులు పెరగడం సంసారాన్ని ఆర్థిక ఇబ్బందులోకి నెట్టింది. తమిళనాడులోని సొంతూరు వెళ్లిపోదామన్నాడు భర్త. ఉన్న చోటే ఏదైనా సాధించాలి అనుకుందామె. ఇక తనే రంగంలోకి దిగాలనుకుంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్‌లో ఇంజినీరింగ్ చదివింది ఆవిడ. అంతకు ముందు ఉద్యోగానికి కానీ వ్యాపారానికి కానీ కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. కానీ పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్న సమయంలో ఇక ఆ అభ్యంతరాలేవీ లెక్కపెట్ట దలచుకోలేదు ఆవిడ. తను చదివిన ఎలక్ట్రికల్ రంగాన్నే ఎంచుకుంది. వ్యాపారంలో ఓనమాలు తెలియకపోయినా, మొండి ధైర్యంతో 1997లో 'యూనిర్స్ పవర్ సిస్టమ్స్' ప్రారంభించింది. యూపిఎస్ బ్యాటరీలు పంపిణీతో మొదలుపెట్టింది. ప్రయత్నిస్తే తప్పేముంది అనుకుంటూ.. భారీ సంస్థల డీలర్‌షిప్‌ల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది.

**ధైర్యంగానే....** మా సంస్థ సేవల గురించి పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు ధైర్యంగా ఫోన్ చేసే దాన్ని అని గుర్తు చేసుకుంటారు జయలక్ష్మి. 'కేబుల్స్, వైర్లు ఇన్‌స్టాల్ చేస్తామని, బ్యాటరీలు అందిస్తామని అడిగే దాన్ని. వాళ్లు ఓకె అంటే నేను కూడా వెళ్లేదాన్ని. పని అయ్యాక మా సేవలు నచ్చితే వారి అభిప్రాయాన్ని రాసి ఇవ్వమనే దాన్ని. వాటిని మరో సంస్థకు వెళ్లినప్పుడు చూపించే దాన్ని. అలా మా సంస్థపై నమ్మకాన్ని పెంపొందించుకుని, మరిన్ని ఆర్డర్లు సంపాదించడానికి ఆ ప్రశంసా పత్రాలు పనికొచ్చేవి. నాకు రతన్ టాటా అంటే చాలా ఇష్టం. చాలా పెద్దది అని తెలిసి కూడా టాటా గ్రూపు సంస్థ 'వెర్టివ్'కు వెళ్లా. అక్కడ చాలా ప్రశ్నలెదుర్కొన్నా. మీకు పెద్దగా వ్యాపార అనుభవం లేదు. దేన్ని చూసి అవకాశాన్నివ్వాలని ప్రశ్నించారు. నా దగ్గర ఉన్నది ఆత్మవిశ్వాసం. వేరే సంస్థలిచ్చిన ప్రశంసాపత్రాలు మాత్రమే. వాటినే చూపించి మాకు ఒక్క అవకాశం ఇమ్మన్నా. ఆ సంస్థ అంగీకరించదనే అనుకున్నా. ఊహించని విధంగా మమ్మల్ని డీలర్‌గా ఆ సంస్థ ఎంచుకుంది. అదే ఏడాది ఎల్జీ నుంచి కూడా ఆర్డర్లు అందుకోగలిగాం. అలా ఒక్కొక్క సంస్థకు వెళ్లి వాళ్లకు పవర్ సొల్యూషన్స్ సేవలను అందించడానికి ఆర్డర్ల కోసం ప్రయత్నించే దాన్ని. బ్యాటరీలతో ప్రారంభమైన మా సేవలు ఆన్‌లైన్ యూపిఎస్, స్టెబిలైజర్లు, హోం ఇన్‌వెర్టర్లు, డిజిల్ జనరేటర్లు, సర్వర్ ర్యాక్స్, డేటా సెంటర్ ప్రాజెక్ట్స్, ఎయిర్ కండిషనింగ్ సిస్టిమ్స్ వరకు విస్తరించుకోగలిగాం. ఎలక్ట్రానిక్ సంస్థల నుంచి మొదలై, ఆసుపత్రులు, హోటళ్లు, కార్పొరేట్ సంస్థలు, అపార్టుమెంట్స్ వరకు సేవలు అందించే స్థాయికెదిగాం. ఇప్పుడు కమ్మిన్స్, కిర్లోస్కర్, అమరాన్, ల్యూమినరస్ ప్రాడక్ట్స్ వంటి బహుళ జాతి సంస్థలకూ డీలర్‌గా ఉన్నాం. టాటా గ్రూపులోని అంతర్జాతీయ సంస్థ వెర్టివ్‌తో బిజినెస్ పార్ట్‌నర్‌గా దేశంలో మేం మాత్రమే ఉన్నాం బీఎస్‌ఎన్‌ఐ, ప్రభుత్వ ఆసుపత్రులు, పలు ప్రభుత్వ విభాగాలకూ డీలర్‌గా ఉన్నాం' అని చెప్పుకొచ్చిందామె.

**ప్రపంచవ్యాప్తంగా..** ప్రస్తుతం 'యూనివర్స్' పేరుతో వైఫై రౌటర్లకు యూపిఎస్‌ను విడుదల చేయడానికి 'యూనివర్స్ పవర్ సిస్టమ్స్'గా సిద్ధంగా ఉంది. ఈ తరహా యూపిఎస్ అందిస్తున్న తొలి సంస్థగా ఇది పేటెంట్ తీసుకుంది. దీన్ని అమర్చుకుంటే విద్యుత్‌కు అంతరాయం కలిగినా దీని బ్యాక్‌అప్‌తో మరో మూడు గంటలు వైఫై పనిచేస్తుంది. అలాగే ఒక బటన్‌తోనే ఇంట్లో నీళ్ల లేదా కరెంట్ వినియోగాన్ని తెలిపే ఐఓటి పరికరాన్ని జయలక్ష్మి రూపొందించింది. త్వరలోనే ఇదీ మార్కెట్‌లోకి రానుంది. 'సంస్థ అభివృద్ధిలో ఎన్నో అడ్డంకులు, ఛాలెంజ్‌లను ఎదుర్కొన్నాం. వాటినే అవకాశాలుగా మలచుకుని పెద్దస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాం' అనే జయలక్ష్మి ఎంత పని ఒత్తిడిలో ఉన్నా నృత్యాన్ని వదల్లేదు. ఎన్నో నృత్య కార్యక్రమాలకు కొరియోగ్రఫీ చేయడమే కాదు. 'యూనివర్స్ ఆర్ట్ ఫౌండేషన్' పేరుతో కళాకారులకు చేయూతనూ అందిస్తోంది. 'యూనివర్స్ పవర్ సిస్టమ్స్'ను విదేశాలకు విస్తరించడమే లక్ష్యమంటున్న 62 ఏళ్ల జయలక్ష్మి తనలాంటి మరెందరికో స్ఫూర్తిదాయకం. ❑


# ఆరోగ్యానికి నేతి కాఫీ



**బ్లాక్,చాక్లెట్, కోల్డ్.. అంటూ బోలెడు కాఫీలు తాగుంటారు. మరి.. ఘీ కాఫీ? కాఫీలో నెయ్యేంటీ అని ఆశ్చర్యపోకండి. ఆరోగ్యానికి ఇది చాలా మంచిది అంటున్నారు నిపుణులు.**

- అమ్మాయిలు, మహిళల్లో హార్మోనుల్లో అసమతౌల్యత పెద్ద సమస్య. ఘీ కాఫీ ఆ సమస్యను అదుపులోకి తేవడంలో సాయపడుతుంది అంటున్నారు నిపుణులు. ఆరోగ్యం బాగుండాలి, బరువు తగ్గాలి అనుకునే వారికి ఘీ కాఫీ ఉత్తమ ఎంపిక. కప్పు కాఫీలో టేబుల్ స్పూను నెయ్యి కలిపి పరగడుపునే తీసుకోమంటున్నారు. దీనివల్ల తర్వాత ఏం తీసుకున్నా శరీరంలో ఇన్సులిన్ శాతం పెరగకుండా చూసుకుంటుందట. మధు మేహం, మెటబాలిజం సమస్యలున్న వారు దీనిని ప్రయత్నించవచ్చు. కెఫిన్‌తో కొందరిలో ఆందోళన లాంటివి పెరుగుతాయట. అలాంటి వాటిని నెయ్యి తగ్గిస్తుంది.
- . నెయ్యి ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేయడమే కాదు. త్వరగా శక్తి నిస్తుంది. దీన్నో కొవ్వు పదార్థంగా చూస్తాం కానీ.. జీర్ణక్రియను మెరుగుపరుస్తూ శరీరంలో పేరుకున్న కొవ్వును తగ్గిస్తుంది. అలా బరువును అదుపు చేయడంలోనూ సాయపడుతుంది. పాలు, నెయ్యి పడని వారు మాత్రం డైటీషియన్ సలహా తీసుకోడం మంచిది.
- మెటబాలిజం మెరుగు పడాలంటే ఉదయాలను కొవ్వు, ప్రొటీన్లతో కూడిన ఆహారంతో మొదలు పెట్టాలటారు. అలాంటివారూ ఘీ కాఫీని పరగడుపున ఎంచుకోవచ్చుట. వ్యాయామానికి ముందు దీన్ని తీసుకుంఏట శరీరానికి ఇంధనంగా పనిచేస్తుంది. అయితే రోజులో రెండుసార్లకు మించి మాత్రం ఈ కాఫీ వద్దు. ముఖ్యంగా సాయంత్రం 5 తర్వాత దీన్ని తీసుకోవద్దు. నిద్రలేమికి కారణమవుతుంది. ❑

# అనుమానం ఏర్పడితే..



**దంపతుల మధ్య అనుమానం ఏర్పడితే ఆ బంధం ఎంతోకాలం నిలవదు. ఆత్మన్యూనత చోటు చేసుకున్నప్పుడు ఎదుటి వారిపై అనుమానం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో చెబుతున్నారిలా..**

అన్యోన్యంగా సాగే దాంపత్యాన్ని కూడా బీటలువార్చే శక్తి అనుమానానికి ఉంది. ఏ ఆధారమూ లేకుండా ప్రతీ క్షణం అనుమానించే భాగస్వామితో సంతోషంగా కలిసి జీవించలేరు. అనుమానం ఇరువురి మధ్య దూరాన్ని పెంచి, సాగుతుంది. సమస్య వచ్చినప్పుడు దంపతులిద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలి. అవతలి వారితో ఏర్పడుతున్న సమస్యను ధైర్యంగా వారెదుటే చెప్పగలగాలి. అందులో ఎంత నిజం ఉందోఅడిగి తెలుసుకోవాలి. అనుమానానికి గురైన వారు తమపై ఏర్పడిన అభిప్రాయం తప్పు అయితే, దాన్ని వివరంగా చెప్పడానికి ప్రయత్నించాలి.

**మూడోవ్యక్తికి..** ఇతరులను అనుమానించేముందు దానికి కారణాలను ఆలోచించాలి. ఎవరో ఏదో చెబితే అనుమానిస్తున్నామా అనేది గుర్తించాలి. అలాగైతే మూడో వ్యక్తికి మాట్లాడే అవకాశం దంపతులివ్వకూడదు.

నిజమేంటో తెలుసుకోకుండా తీవ్ర పదజాలంతో అవతలి వ్యక్తిని బాధ పెట్టకూడదు. ఇది భార్యాభర్తల బంధాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. ఏ సమస్య అయినా కలిసి చర్చించుకుంటే చాలు. పరిష్కారం దొరుకుతుంది.

**ఆత్మవిశ్వాసం..** అనుమానానికి గురైనవారు లేదా అనుమానించేవారు.. ఇద్దరూ తమ ఆత్మ విశ్వాసాన్ని పంపొందించుకోవడానికి ప్రయత్నించాలి. అపార్థం చోటు చేసుకున్నప్పుడు ఇరువురి మానసికారోగ్యాన్ని ప్రభావితం చేసి, మనసు, మెదడు సరైనరీతిలో ఆలోచించే గుణాన్ని కోల్పోయేలా చేస్తుంది. అటువంటి సమయంలో తీసుకునే నిర్ణయాలు సరైనవి కావు. అనుమానం పెను భూతమని గ్రహించి, దానికి దూరంగా ఉండటానికి కృషి చేయాలి. మనసు నిడా ఎదుటివారిపై అనుమానాన్ని నింపుకోకుండా, అవతలివారు చెప్పేది పూర్తిగా విని దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలి. లేదంటే మనసు సానుకూల ఆలోచనలతో నిండిపోయే ప్రమాదం ఉంది. ❑

# ఉండ్రాళ్లు మేకర్



బొజ్జ గణపయ్యకి ఇష్టమైన ఉండ్రాళ్లని రుచిగానే కాదు.. అందంగా కూడా తయారు చేయాల నుకుంటున్నారా? అయితే ఈ మోదక్ మేకర్లు మీ దగ్గరుంటే మీ పని సులవుతుంది. మేకర్ వెలుపలి భాగంలో కాసత్త నూనె రాసి.. సిద్ధం చేసుకున్న ఉండ్రాళ్ల పిండిని మేకర్‌లో ఒత్తితే చాలు.. ముచ్చటైన ఉండ్రాళ్లు సిద్ధం.



## చెలి చిట్కా

బాదంలో విటమిన్-ఇ, మాంసకృతులు సమృద్ధిగా ఉంటాయి. ఇతర పోషకాలు కూడా ఎక్కువే. బరువు తగ్గాలను కు నేవారు రోజుకు నాలుగైదు బాదం నానబెట్టి పొట్టు తీసి తినాలి. ఇవి నాలుగు తిన్నా. పొట్ట నిండిన భావన కలుగుతుంది. శక్తి కూడా అందుతుంది. ❑

# అరటి పూరీ

**కావలసినవి :** అరటిపండ్లు : రెండు, పంచదార: 4 టేబుల్‌స్పూన్లు, జీలకర్రపొడి: అరటీస్పూను, గోధుమపిండి : ఒకటిన్నర కప్పులు, పెరుగు : టేబుల్‌స్పూను, బేకింగ్‌సోడా : పావుటీస్పూను, ఉప్పు : చిటికెడు, నెయ్యి : టేబుల్‌స్పూను, నూనె : వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం :** ఓ గిన్నెలో అరటిపండ్ల గుజ్జు వేయాలి. అందులోనే పంచదార, జీలకర్రపొడి, ఉప్పువేసి కలపాలి. ఇప్పుడు దీన్ని ఓ గరిటెతో మెత్తగా అయ్యేలా కలపాలి. అందులోనే గోధుమపిండి, పెరుగు, నెయ్యి



బేకింగ్‌సోడా వేసి కలపాలి. పిండిముద్ద మరి గట్టిగా ఉంటే మరికాస్త పెరుగువేసి కలపాలి. చేతులకి కాస్త నెయ్యి రాసుకుని పిండిని మెత్తగా కలిపి మూతపెట్టి సుమారు ఎనిమిది గంటలపాటు నాననివ్వాలి. ఇందులో నీళ్లు అసలు పోయకూడదు.


- తరువాత ముద్దను చిన్న ఉండల్లా చేసి మందపాటి పూర్లీల్లా చేసి కాగిన నూనెలో వేయించి తీయాలి. వేడిగానేకాదు, చల్లారినా కూడా బాగుంటాయివి. ❑

# మనసు పెట్టి ఆలోచనలు..

**ఇంటి పనులు, ఆఫీసు పనులు.. ఇవి చాలవన్నట్టుగా బుర్రనిండుగాఏవో ఆలోచనలు. దీంతో మనసు పెట్టి ఏ పనీ చేయలేని పరిస్థితి. దీన్నుంచి తప్పించుకోవడానికి కొన్ని దారులున్నాయట అవేంటో చూద్దాం..**

- చామంతి, లావెండర్, రోజ్‌మేరి.. లాంటి టీలను ఆదరాబాదరాగా కాకుండా మీకు బాగా ఇష్టమైన ఓ మంచి కప్పులో తాగుతూ అస్వాదించి చూడండి. ఓ పదినిమిషాలు కళ్లు మూసుకుని ధ్యానం చేసిన ఫలితం ఉంటుందట. దాంతో అంతవరకూ చికాకు పెట్టిన ఆలోచనలు ఒక్కొక్కటిగా తప్పుకొని మనసుని తేలిక పరుస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
- కొన్నిసార్లు ఏదో పనిలో ఉండి స్నేహితురాలి ఫోన్ తీయకపోవచ్చు. లేదా ఎవరైనా అప్పగించిన పనిని పూర్తిచేయలేకపోవచ్చు. ఇక అక్కడనుంచి ' నా గురించి వాళ్లు ఏమనుకుంటారో' అని వాళ్ల కంటే మనమే ఎక్కువగా ఊహించుకుని అపరాధ భావనతో బుర్రంతా పాడు చేసుకుంటాం. బదులుగా ఫోన్ చేసి మీ పరిస్థితి చెప్పేస్తే సరిపోతుంది. ఆ భారం మనసులోంచి తొలగిపోతుంది. కానీ అతలివారికి మీ ఒక్కరి గురించి మాత్రమే ఆలోచించేంత తీరిక ఉంటుందని అనుకోవద్దు.

**ఒక కాగితంలో..** గతంలో మీరు విజయవంతంగా పరిష్కరించుకున్న ఒక పనిని రాసి పెట్టండి. దాని కింద ఇప్పుడు మీరు పరిష్కరించలేక సతమతమవుతున్న సమస్యను గురించి రాయండి. అప్పటికప్పుడు కాకపోయినా ఈ జఠిలమైన సమస్యకు పరిష్కారం సాధించుకోవడానికి కావాల్సిన ఆత్మవిశ్వాసం మీలో పెరుగుతుంది.



- ఆలోచనలతో నిండిన మనసు యథాస్థానానికి రావాలంటే నడకకు మించిన పరిష్కారం లేదంటారు నిపుణులు. నచ్చిన పాడ్‌కాస్టో, పాటలో వింటూ నాలుగు అడుగులు వేయండి. మనసు, మెదడు రెండూ తేలిక పడతాయి.
- సోషల్ మీడియా వార్తలు కూడా మన అకారణ కోపానికీ, చికాకుకి కారణాలే. అందుకే వీలైనంత వరకూ వాటికి దూరంగా ఉన్నప్పుడు కూడా చికాకులు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ❑

# శుభాలందించే వినాయకుడు

**విఘ్నేశ్వరుడు అంటే** విఘ్నాలకు నాయకుడు. విఘ్నగణాలను ఆయన తన ఆధీనంలో వుంచుకొని భక్తుల ఆవిఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదిస్తూ ఉంటాడు. త్రిమూర్తుల తరువాత విశేషంగా పూజా లందుకునే దైవం వినాయకుడు. ఏ కార్యక్రమమైనా, ఏ పూజా అయినా నిర్విఘ్నంగా పూర్తి కావడానికి విఘేశ్వర పూజాతోనే ఆరంభమవుతుంది. ప్రతి శుభకార్యంలో తొలిసారిగా ఆరాధింపబడే దైవమైన వినాయకుడు భాద్రపద శుక్ల పక్షంలోని నాలుగో రోజున చతుర్థినాడు జన్మించినట్లు పురాణాలు చెబుతునడంతో ఆరోజును వినాయక చవితిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గణపతి వాహనం మూషికం. ఈ వాహనానికి ఒక ప్రత్యేకత ఉంది. మన ఇళ్లలో వున్న పదార్థాలను ముషికం ఎలా కాజేస్తుందో, అలాగే విఘేశ్వరుడి వాహనమైన ఎలుక జీవుల హృదయంలో వున్న అజ్ఞానాన్ని అపహరిస్తుంది కాబట్టి ముషికాన్ని ఆయన తన వాహనంగా చేసుకున్నటు పురాణాలు చెబుతున్నాయి. గణపతికి సర్వాంతర్యామి అయిన శివుడి మూషికరూపం ధరించాడని చెబుతారు. వినాయకుడుకి గజవదనం, చాటల్లాంటి చెవులు, చిన్న కళ్ళు కల్గిన ఆయన సర్పాలను ఆభరణాలుగా కల్గి ఉంటాడు. గణనాధుని చిరు నేత్రాలు సూక్ష్మబుద్ధికి సూచకంగా చెప్పారు. ఏదిక్కు నుండి పిలిచినా వారి మొరవిని ఆదుకునే వినాయకుడిని పూజిస్తే సర్వవిఘ్నాలు తొలగి సకల విద్యలు, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. దేవతలలో అగ్రగణ్యుడైన గణపతిని అర్చించి నట్లయితే, వారికి ఆస్వామి అనుగ్రహం లభించి ఆత్మజ్ఞానం సిద్ధిస్తుందంటారు. ఇక వినాయక చవితినాడు ప్రతి వీధిలోనూ వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, తొమ్మిది రోజులు పాటు పూజించి ఆ తరువాత నిమజ్జన చేస్తారు. ఈ నిమజ్జనానికి ఒక కారణం ఉంది. యంత్ర ప్రతిష్ట జరగనందున తాత్కాలికంగా ప్రతిష్ఠించిన విగ్రహాల రూపురేఖల్లో మార్పులు వచ్చి దోషం ఏర్పడుతుంది. కాబట్టి నిమజ్జన చేయాలని శాస్త్రం చెబుతోంది. అప్పటివరకు తొమ్మిదిరోజులపాటు ఎంతో వైభంగా పూజలందుకున్న వినాయక విగ్రహాలు నీటిలో వదలగానే రూపురేఖలు కోల్పోయి నీటిలో కలిసిపోతాయి.

**- కాయల నాగేంద్ర.**

ఆధ్యాత్మికం




# హాంకాంగ్‌పై గెలుపుతో సూపర్‌ఫోర్‌లోకి భారత్

## 40 పరుగుల తేడాతో హాంకాంగ్ జట్టు ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్ యాదవ్

**దుబాయి:** ఆసియాకప్ 2022 సూపర్‌ఫోర్‌లోకి భారత్ ఎంట్రీ ఇచ్చింది. హాంకాంగ్‌తో దుబాయ్‌వేదికగా ముందు రోజు రాత్రిజరిగిన మ్యాచ్‌లో 40 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ జట్టు గ్రూప్‌ఎలో టాప్‌లో నిలిచింది. తద్వారా సూపర్‌ఫోర్‌లోకి ప్రవేశించింది. ఈ గ్రూప్‌లోనే ఉన్న పాకిస్థాన్, హాంకాంగ్ టీమ్స్ ఇక మిగిలిన ఒక్క సూపర్‌ఫోర్ బెర్త్‌కోసంశుక్రవారం పోటీపడుతున్నాయి. గ్రూప్‌బినుంచి ఆఫ్ఘనిస్తాన్ ఇప్పటికే సూపర్‌ఫోర్‌లో అడుగుపెట్టగా ఆ గ్రూప్‌లో మిగిలిన ఒక బెర్త్‌కోసం శ్రీలంక, బంగ్లాదేశ్‌లు గురువారం ఢీకొడుతున్నాయి. ఈమ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ 68 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 26 బంతుల్లో ఆరుఫోర్లు, ఆరుసిక్స్‌లు సాధించాడు. విరాట్‌కోహ్లి 59 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 44 బంతుల్లో ఒకఫోర్, మూడుసిక్స్‌లు కూడా సాధించి మెరుపు అర్ధసెంచరీలు సాధించారు. దీనితో సూర్యకుమార్‌యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 192 పరుగులు భారీ స్కోరుచేసింది. కోహ్లి, సూర్య జోడి మూడో వికెట్‌కి అజేయంగా 42 బంతుల్లోనే 98 పసరుగులు భాగస్వామ్యం చేసారు. చివరి ఓవర్‌వేసిన హాంకాంగ్ బౌలర్ హరూన్ బౌలింగ్‌లో సూర్యకుమార్‌యాదవ్ వరుసగా ఆరు, ఆరు, ఆరు, జీరో, ఆరు రెండు బాది 26 పరుగులు సాధించాడు. 193 పరుగుల లక్ష్యఛేదనలో హాంకాంగ్ ఓపెనర్లు నిజాఖత్‌ఖాన్ పది, యాసిమ్ తొమ్మిది, తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. మూడో నెంబరులో వచ్చిన బాబర్ హయత్ 41పరుగులుచేసాడు.

రవీంద్రజడేజా ఔట్‌చేయడంతో హాంకాంగ్ ఒత్తిడికి లోనయింది. కాసేపు క్రీజులో నిలిచినకించిత్షఆ 30 పరుగులు, జీషన్ 26 పరుగులతో నిలిచారు. స్కాట్ నాటౌట్‌గా ఎనిమిది బంతుల్లో రెండుఫోర్లు, ఒక సిక్స్ సాధించాడు. జట్టుస్కోరును అనూహ్యంగా 150 దాటించారు. చివరకు హాంకాంగ్ టీమ్ 152,/5కేపరిమితం అయింది. భారత బౌలర్లలో భువనేశ్వర్, అర్షదీప్‌సింగ్, జడేజా, ఆవేశ్‌ఖాన్‌చొరో వికెట్‌తీసారు. నిజాఖత్‌ని రవీంద్రజడేజా ఫస్ట్‌లోనే రనౌట్‌చేసాడు.




# హిట్‌మ్యాన్ ప్రపంచరికార్డ్

**దుబాయి:** భారత కెప్టెన్ రోహిత్‌శర్మ అంతర్జాతీయ టి20ల్లో అరుదైన రికార్డుసాధించాడు. ఆసియాకప్‌లోభాగంగా హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌లో 13 బంతుల్లోనే 21 పరుగులుచేసిన రోహిత్‌శర్మ అంతర్జాతీయ టి20ల్లో 3500 పరుగుల మార్క్‌ని అందుకున్న తొలిక్రికెటర్‌గా నిలిచాడు. 2007నుంచి అంతర్జాతీయ టి20లకు ప్రాచుర్యం లభించగా ఇప్పటివరకూ ఏక్రికెటర్ ఈమార్కు అందుకోలేదు. ఇంటర్నేషనల్ టి20ల్లో ఇప్పటికే అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్‌గా రోహిత్‌శర్మ 3520 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. 2007నుంచి బుధవారం వరకూ 134 మ్యాచ్‌లు ఆడిన హిట్‌మ్యాన్ 139.84 స్ట్రైక్‌రేట్‌తో 32.00 సగటుతో ఈ రికార్డుసాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 27 అర్థశతకాలున్నాయి.

రోహిత్‌శర్మ తర్వాత అత్యధికపరుగులుచేసిన బ్యాటర్లుగా మార్టిన్ గప్తిల్ 3497, విరాట్‌కోహ్లి 3402 టాప్ మూడుస్థానాల్లో ఉన్నారు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చిన రోహిత్‌శర్మ 45 టెస్టుల్లో 3137 పరుగులు, 233 వన్డేల్లో 9376 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు డబుల్‌సెంచరీలు ఉండగా 37 సెంచరీలు, 59 అర్థశతకాలున్నాయి.




# కిశోర్‌కుమార్ బంగ్లాలో కోహ్లి రెస్టారెంట్

**ముంబయి:** ఆసియాకప్ 2022లో బిజీగా ఉన్న టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లి త్వరలోనే రెస్టారెంట్ ఒకటి ప్రారంభిస్తున్నాడు. ముంబై ప్రాంతంలో బాలివుడ్ లెజెండరీ సింగర్‌కిషోర్‌కుమార్‌కు చెందిన భవనంలో ఈరెస్టారెంట్ ఏర్పాటుచేస్తున్నాడు. కిశోర్‌కుమార్‌కు చెందిన బంగ్లాలోని గౌరీకుంజ్‌పోర్షన్‌ను విరుష్క దంపతులు ఐదేళ్లపాటు లీజుకు తీసుకుంటున్నారు. విరాట్‌కోహ్లి తన జెర్సీ నెంబర్18ను వన్8 కమ్యూన్‌పేరిట తన స్వస్థలం ఢిల్లీతోపాటు కోల్‌కత్తా, పూణెల్లో రెస్ట్రోబార్స్ ఏర్పాటుచేసాడు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో జుహు, ముంబై, కమింగ్‌సూన్ అంటూ హ్యాష్‌ట్యాగ్‌జతచేసాడు. రెస్టారెంట్ ఏర్పాటుకు సంబంధించి లీజు, ఇతర పనులను కోహ్లి లీగల్ అతారిటీ సెల్ దగ్గరుండి పర్యవేక్షిస్తోంది. కోహ్లిప్రారంభించే రెస్టారెంట్‌పై మరింత అప్‌డేట్ ఇస్తామని చెపుతున్నాడు. వన్8 బ్రాండ్‌పేరిట ఇప్పటికే క్లాత్‌షూస్ ఆతిథ్యరంగాల్లో పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు తీస్తున్నాడు. ఇటీవలే వ్రాంగ్ బ్రాండెడ్‌కంపెనీ క్లోతింగ్ యాక్సెసరీలపలు బ్రాండ్లలోకోహ్లి పెట్టుబడులుపెట్టాడు. కిశోర్‌కుమార్ బంగ్లాలో రెస్టారెంట్‌ప్రారంభించాలన్న కోహ్లి ఆలోచనను కొందరుప్రశంసించారు. ఇప్పటికే ఈ బంగ్లాకు ఐకానిక్ బంగ్లా అనిపేరుంది.

కిశోర్‌కుమార్ ఇక్కడి చెట్లకు పలుపేర్లుకూడా పెట్టానని ఆయనే స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన వాడిన వింటేజ్ కార్లు, వుస్తువులు ఇక్కడిమ్యూజియంలో ఉన్నాయి. ఆయన కుమారుడు అమిత్‌కుమార్ తన కుటుంబంతో ఇక్కడే ఉంటున్నాడు.



# మళ్లీ బెంచ్‌కే రిషబ్‌పంత్ పరిమితం!

**న్యూఢిల్లీ:** టీమిండియాయువకిశోరం రిషబ్‌పంత్ ఆసియాకప్ 2022 టోర్నీకి రెగ్యులర్ వికెట్‌కీపర్‌గా వచ్చినా జట్టు సమతూకంకోసం షినిషర్‌కోటాలో వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్‌కు మేనేజ్‌మెంట్ వరుస ఛాన్స్‌లు ఇస్తోంది. ఈకారణంతోనే పాక్‌తో మ్యాచ్‌కు పంత్‌ను పక్కనపెట్టినట్లు తేలింది. తర్వాత హాంకాంగ్‌మ్యాచ్‌కు ఛాన్స్ ఇచ్చినా ఆతడికి బ్యాటింగ్ అవకాశం రాలేదు. సూపర్‌ఫోర్‌దశ మ్యాచ్‌లకు ముందు హార్థిక్ పాండ్యా గాయాలబారిన పడకూడదనే లక్ష్యంతో హాంకాంగ్‌పై పంత్‌కు అవకాశం ఇచ్చిటన్లు జట్టుకెప్టెన్ రోహిత్‌వర్మ చెప్పాడు. ఈతరుణంలో సూపర్‌ఫోర్ మ్యాచ్‌లకు ముఖ్యంగా పాక్‌లాంటి జట్టుతో మళ్లీ తలపడాల్సివేస్తే పంత్‌కు ఛాన్స్ ఇస్తారా లేక హార్థిక్ ఎంట్రీతో ఆతడిని మళ్లీ బెంచ్‌కేపరిమితంచేస్తారా అన్న చర్చ ప్రస్తుతం దుబాయిక్రికెట్‌వర్గాల్లో ఎడతెగనిచర్చగా కొనసాగుతోంది. పంత్‌కు తప్పక ఛాన్స్ ఇవ్వాల్సిందేనని కొందరు వాదిస్తుంటే లేదు డికెను కొనసాగించడమే మంచిదని నెట్‌లో ఇలా పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌ఫోర్‌లో టీమిండియా దెబ్బతిన్న దాయాది పాక్‌ను మరోసారి ఢీకొట్టాల్సి ఉంటుంది. బంగ్లాదేశ్, శ్రీలంకలాంటిజట్లకు షాకిచ్చిన ఆఫ్ఘనిస్తాన్‌తోకూడా తలపడాలి. ఈపరిస్థితుల్లో డీకెను పక్కనపెట్టి పంత్‌కకు ఛాన్స్ ఇచ్చే సాహసం టీమిండియా మేనేజ్‌మెంట్ చేయబోదని అంచనా. ఇద్దరినీ జట్టులోకి తీసుకుంటే బౌలింగ్‌పై ప్రభావం ఉంటుంది. దీనితో మరోసారి పంత్ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది.

# ఇర్ఫాన్‌పఠాన్ రికార్డు బ్రేక్‌చేసిన జడేజా

దుబాయి: భారత్ జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా అరుదైన ఘనత సాధించాడు. మాజీ పేసర్ ఇర్ఫాన్‌పఠాన్‌రికార్డుబ్రేక్‌చేసాడు. ఆసియాకప్ టోర్నీ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఆసియాకప్ దుబాయ్‌లో హాంకాంగ్‌తో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో జడేజా ఈ రికార్డుసాధించాడు.




ఇర్ఫాన్‌పఠాన్ ఆసియాకప్ టోర్నీలో 22 వికెట్లు తీయగా జడేజా 23 వికెట్లు తీసి ఆతడిని దాటేశాడు. ఇకూపోతే జడేజా 2010లో తన తొలి ఆసియాకప్‌టోర్నీ ఆడాడు. ఆ ఎడిషన్‌లో నాలుగు వికెట్లు తీసాడు. 2012లో ఒక వికెట్, 2014 ఎడిషన్‌టోర్నమెంట్‌లో ఏడు వికెట్లుతీసాడు. ఆ తర్వాత 2016 ఎడిషన్‌లో టి20 ఫార్మాట్‌లోజరిగితే అక్కడ కూడా మూడు వికెట్లుతీసాడు. తర్వాత 2018 లో ఏడు వికెట్లుతీసాడు. ప్రస్తుతంజరుగుతున్న ఆసియాకప్‌లో ఆతను ఇప్పటివరకూ ఒక్క వికెట్‌తీసాడు. ఇక వన్డేఫార్మాట్‌లోపఠాన్ వికెట్లు ఎక్కువ ఉంటే జడేజా, వన్డే, టి20 ఫార్మాట్లలో ఆసియాకప్‌టోర్నీలో అత్యధిక వికెట్లు తీయడం గమనార్హం. శ్రీలంకకకు చెందినమత్తయ్య మురధరన్ 30వికెట్లతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నాడు. అదేదేశానికి చెందిన లసిత్ మలింగ 29, రెండోస్థానంలోను, అజంతా మెండిస్ 26 వికెట్లతో మూడోస్థానంలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌కు చెందిన సయీద్ అజ్మల్ 25వికెట్లతో నాలుగోస్థానంలో ఉన్నాడు. 2010నుంచి 2022వరకూ జరిగిన ఆరు ఆసియాకప్ టోర్నీల్లో జడేజా 23 వికెట్లు తీసి ఐదో స్థానంలో ఉన్నాడు. ఆసియాకప్‌లో టీమిండియా రెండోమ్యాచ్‌లోకూడా గెలిచిన సంగతి తెలిసిందే.

# సూర్యకుమార్‌కు కోహ్లి వంగి వంగి సలామ్!

**దుబాయి:** ఆసియాకప్‌లో హాంకాంగ్ భారత్ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సూర్యక్రీజులోకవచ్చే సమయానికి 13 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 94 పరుగులుచేసిన భారత్ 20 ఓవర్లు ముగిసేసమయానికి 192/2గా నిలిచింది. వస్తూనే రెండుఫోర్లతో తన లక్ష్యం చాటిన సూర్య 22 బంతుల్లోనే అర్థసెంచరీ బాదాడు. చివరి ఓవర్లలో నాలుగుసిక్స్‌లు బాదాడు. దీనితోభారత్ భారీ స్కోరుసాధించింది డెత్ ఓవర్లలో కోహ్లి, యాదవ్‌లుకలిసి 78 పరుగులు రాబట్టారు. సూర్యబ్యాటింగ్‌ను నాన్‌స్ట్రైకర్ ఎండ్‌నుంచి చూసిన కోహ్లి ఆతడి ఆటతీరుకు ఫిదా అయ్యాడు. దీనితో ఆతడికి వంగి సలాంచేసాడు. ఇపుడు ఈఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఐపిఎల్ 2021లో మాత్రమే ఇలాంటి సంఘటన ఎదురయింది. ఆ తర్వాత మళ్లీ హాంకాంగ్‌జట్టుతో ఆసియాకప్‌లోనే జరిగింది. హాంకాంగ్‌పై కోహ్లితోకలిసి 98 పరుగుల అజేయ భాగస్వామ్యం చేసాడు. 44 బంతుల్లో 55 పరగులుచేసిన కోహ్లిని డామినేట్‌చేసి సూర్య ఆడాడు. మంచి ఆట తీరుచూపిన క్రికెటర్లను అభినందించడంలోముందుండే కోహ్లి సూర్యకు వంగి నమస్కరించాడు. అబ్బా ఏం ఆడాడూ అన్నట్లుగా కోహ్లి అభినందించాడు మ్యాచ్ తర్వాత కోహ్లి బౌడాన్‌పై సూర్యకుమార్ స్పందించాడు.కోహ్లితోకలిసి బ్యాటింగ్‌చేయడం ఎంతో ఆస్వాదించానని, ఇన్నింగ్స్‌ముగిసాక అదే మాటకూడా చెప్పానన్నాడు. ఇద్దరం ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ గేమ్‌ప్లాన్‌క్లియర్‌గా అమలుచేసామని, నావరకూ అనుభవం ఎంతోముఖ్యమని, కోహ్లిలా నేను ఎక్కువ టి20 మ్యాచ్‌లు కూడా ఆడలేదని, దీనితో ఆతడితో కలిసి ఆడటం ఎంతో సంతోషంగా ఉందన్నాడు.

# యూపిఐ పేమెంట్స్ రూ.10.73 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతోంది. ఈ టెక్నాలజీని ఉపయోగించి ప్రజల జీవన స్థితి గతుల్లో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రజా ధనం వృధాకాకుండా ఉండడానికి డిజిటల్ ఇండియా పేరిట ఓ క్యాంపెయిన్‌కు శ్రీకాం చుట్టింది. దీని ద్వారా దేశంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిని నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో జమ చేస్తుంది. ఈ పథకం విజయవంతం అవ్వడంతో పాటు, దీని ద్వారా ప్రతి రూపాయి పక్కదారి పట్టకుండా నేరుగా లబ్ధిదారుడికి చేరుతుంది. అయితే పక్కా ప్రణాళిక ప్రకారం చేయడం ద్వారానే ఈ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విజయవంతమైంది. ముందుగా దేశంలో ప్రతి ఒక్కరికి ప్రధాన మంత్రి జన్‌ధనన యోజన పేరుతో ఒక రూపాయి కూడా లేకుండా ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతా తెరిచే పథకానికి శ్రీకారం చుట్టింది. దీంతో దేశంలో బ్యాంకు ఖాతాలేని గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా బ్యాంకింగ్ రంగం సేవలకు దగ్గరయ్యారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకం విజయవంతమవ్వడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఒక కారణంగా చెప్పుకోవచ్చు. తర్వాత కీలకపాత్ర పోషించింది యునిఫైడ్ పేమెంట్స్ సర్వీసెస్ (యుపిఐ). 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో ప్రభుత్వ పథకాల లబ్ధిని లబ్ధిదారుల ఖాతాల్లో క్షణాల్లో జమచేస్తుంటే 8 కోట్ల మంది జనాభా ఉన్న జర్మనీలో ఏదైనా ఒక పథకానికి సంబంధించిన లబ్ధిని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా బదిలీ చేయడానికి 18 నెలల సమయం పడుతుంది. రోజుకు కేవలం లక్ష మందికి మాత్రమే ఈ పథకాన్ని చేరవేయగలుగుతున్నారు. లబ్ధిదారుల అకౌంట్ నంబర్‌ను గుర్తించి దీనిని వెరీఫై చేసుకోవడం వల్ల ఎంతో సమయం వృధా అవుతుంది. కానీ 130 కోట్ల మంది జనాభా ఉన్న భారత్‌లో విజయవంతమైన ఈ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకాన్ని ఎన్నో దేశాలు ఎడాప్ట్ చేసుకుంటున్నాయి. నగదు రహిత లావాదేవీల వైపు దేశం పయనిస్తోంది. ఈ విధానాన్ని భారత్ నుంచి ఇతర దేశాలు అలవాటుచేసుకుంటున్నాయి. డిజిటల్‌ఇండియా ద్వారా దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో సమూలమార్పు రాగలిగాయి.

# భారత్ ఆర్థిక వృద్ధి 13.5%

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్ కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే 13.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే సమయానికి జిడిపి 20.1గా నమోదైంది. అయితే గడచిన జనవరి నుంచి మార్చి త్రైమాసికంతో పోలిస్తే 4.1 శాతం మేర వృద్ధి చెందింది. అయితే ఆర్థికవేత్తలు, విశ్లేషకులు, భారతీయ రిజర్వ్ బ్యాంకు విస్తృతంగా అంచనా వేసిన దానికంటే వాస్తవ గణాంకాలు తక్కువగా నమోదయ్యాయి. దేశ జిడిపిపై అనేక సంస్థలు అందించిన అంచనాల గణాంకాలు ఇలా ఉన్నాయి. రేటింగ్ సంస్థ ఇక్రా వృద్ధిరేటును 13శాతంగా అంచనా వేసింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 15.7 శాతం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 16.2శాతం, రాయిటర్స్ వార్తా సంస్థ 15.2శాతం, బ్లూమ్‌బెర్గ్ 15.3శాతంగా వృద్ధి ఉండవచ్చని గతంలో అంచనా వేశాయి. ఇదే క్రమంలో పొరుగున ఉన్న చైనా దేశం వృద్ధి కేవలం 0.4శాతంగా ఉంది. కరోనాతో అనేక రంగాలు కొంత నెమ్మదించాయి. అయితే మొదటి త్రైమాసికంలో




ముఖ్యంగా సేవల రంగంలో డిమాండ్ పుంజుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వినియోగం పెరుగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ప్రజలు ఖర్చు చేసేందుకు బయటకు రావడం, దీనికి తోడు రానున్న మాసాల్లో పండుగలు ఉండడం కారణంగా డిమాండ్ మరింతగా ఊపందుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం దేశంలోని తయారీ రంగంలో వృద్ధి 4.8శాతానికి దిగజారడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఎగుమతుల కంటే దిగుమతులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. మరోపక్క రూపాయి విలువ పడిపోవడం డాలర్ పుంజుకోవడం దిగుమతులకు మరింత ఖరీదుగా మారుస్తోంది. ఈ క్రమంలో రిజర్వ్ బ్యాంకు వద్ద విదేశీ నిల్వలు క్రమంగా తగ్గుతున్నాయి. జిడిపి మెరుగుపడడంతో రిజర్వ్ బ్యాంకు ద్రవ్యోల్బణ నియంత్రణపై దృష్టిపెట్టగలదు. ప్రస్తుతం దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ సంతృప్తికరమైన స్థాయి ఆరు శాతానికి ఎగువన కొనసాగుతోంది.

# వడ్డీరేట్లు పెంచిన ఐసిఐసిఐ బ్యాంకు

**ముంబై, సెప్టెంబరు 1:** ప్రైవేట్ రంగ బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు మరోసారి తన ఖాతా దారులకు షాకిచ్చింది. రుణలపై వసూలు చేసే మార్జినల్ కాస్ట్ బేస్ట్ లెండింగ్ రేటు (ఎంసిఎల్‌ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెంపు వాహన, గృహఅన్ని రకాల రుణాలపై వర్తిస్తుంది. ఈ రేట్లు సెప్టెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. తాజా వడ్డీరేట్ల సవరణలో రుణ గ్రహీతలపై ఇఎంఐపై భారం మరింత పెరగనుంది. తాజాగా పెంచిన పెంపుతో ఓవర్‌నైట్, ఒక నెల ఎంసిఎల్‌ఆర్ రేటును 7.65 శాతం నుంచి 7.75శాతానికి పెంచినట్లు బ్యాంకు వెబ్‌సైట్ తెలిపింది. దీని ప్రకారం మూడు నెలల కాల పరిమితి రుణాలపై 7.80శాతం గానూ, ఆరు నెలలకు 7.95 శాతంగా ఉండనుంది. ఇక వార్షికరుణాలపై ఎంసిఎల్‌ఆర్ రేటు 8.00 శాతంగా ఉంటుంది. ధరలు పెంచడం నాలుగు నెలల్లో వడ్డీరేట్లను పెంచడం ఇది నాలుగోసారి. ఇంతకుముందు జూన్, జులై, ఆగస్టులలో ధరలను సవరించింది. ఆగస్టులో బ్యాంకు తన రేట్లను 15బేసిస్ పాయింట్ల మేర పెంచింది. గతయేడాదిలో ఐసిఐసిఐబ్యాంకు వడ్డీరేట్లను రెండుసార్లు సవరించింది.




**ముంబై, సెప్టెంబరు 1:** వ్యాపార విస్తరణలో ముఖేష్ అంబానీ రోజురోజుకు దూసుకుపోతున్నారు. ఎందుకంటే రానున్న రోజుల్లో కోలా మార్కెట్లో ప్రవేశించేందుకు ముఖేష్ సిద్ధమవుతున్నారు. శీతాల పానీయాల బ్రాండ్ కాంపా ఒకప్పుడు దాని కాంపా కోలాతో మార్కెట్లో అగ్రస్థానంలో ఉంది. ఈ

# కోకాకోలాకు కాంపాకోలా పోటీ

యేడాది అక్టోబర్‌లో ఇది మార్కెట్లోకి మళ్లీ తిరిగి రానుంది. ఎందుకంటే ఢిల్లీకి చెందిన ప్యూర్ డ్రింక్ గ్రూప్‌తో సుమారు రూ.22 కోట్లకు రిలయన్స్ ఈ బ్రాండ్‌నలు కొనుగోలు చేసింది. దీంతో 1977లో కోకాకోలా ఇండియా నుంచి వెళ్లిపోవడంతో ఆ కొరతను తీర్చిన కాంపా కోలా ఇప్పుడు మళ్లీ మార్కెట్లోకి వచ్చేందుకు సిద్ధమైంది. 1949లో కోకాకోలాను భారత శీతల పానీయాల మార్కెట్‌కు తీసుకొచ్చిన ప్యూర్ డ్రింక్స్ గ్రూప్, 1970లో కాంపా కోలాను ప్రారంభించింది. దీపావళికి దీన్ని భారత మార్కెట్లో తిరిగి లాంచ్ చేసేందుకు రిలయన్స్ సన్నాహాలు చేస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఎఫ్‌ఎంసిజి వ్యాపారాన్ని మరింతగా పెంచేందుకు ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ శీతల పానీయాల బ్రాండ్ కాంపా కోలాను కొనుగోలు చేసింది. బ్రాండ్ ఒకప్పుడు దాని కోతా వేరియంట్ కాంపా కోలాతో మార్కెట్ లీడర్‌గా ఉండేది. ఇప్పుడు రిలయన్స్ దానిని తిరిగి మార్కెట్లోకి తీసుకురావడం ద్వారా మళ్లీ మార్కెట్లో వాటాను హస్తగతం చేసుకోవాలని నిర్ణయించుకుంది. కాంపా కోలా రాకతో మార్కెట్లో పెద్ద మార్పులు రానున్నాయి. రిలయన్స్ ఇప్పుడు ఈ డీల్‌తో కోలా మార్కెట్లోని కోకా-కోలా, పెప్సీ కోలకు పోటీ ఇవ్వనుంది. లెమన్, ఆరెంజ్, కోలా అనే మూడు ఫ్లేవర్లలో కాంపా కోలాను విడుదల చేసేందుకు రిలయన్స్ సన్నాహాలు చేస్తోంది.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.40 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశంలో వస్తు సేవల పన్ను వసూళ్ల జిఎస్‌టి మరోసారి రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఆగస్టు నెలకుగానూ రూ.1,42,612 కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. గతేడాదితో పోలిస్తే 28శాతం వృద్ధి నమోదు కాగా, జులై నెలతో పోలిస్తే 4శాతం వృద్ధి కనిపించింది. గతేడాది ఆగస్టులో జిఎస్‌టి వసూళ్లు రూ.1,12,020 కోట్లుగా నమోదయ్యాయి. జిఎస్‌టి వసూళ్లు రూ.1.40లక్షల కోట్లపైన నమోదు అవ్వడం వరుసగా ఇది ఆరోసారి కావడం విశేషం. ఆగస్టు నెల జిఎస్‌టి వసూళ్లలో రూ.24,710 కోట్లు సిజిఎస్‌టి కాగా, రూ.30,951 కోట్లు ఎస్‌జిఎస్‌టి రూపంలో వచ్చాయి. రూ.77,782 కోట్లు ఐజిఎస్‌టి రూపంలో వసూలు కాగా, సెస్సుల రూపంలో మరో రూ.10,168 కోట్లు సమకూరినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.




కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఐదు నెలల్లో రూ.7.46 లక్షల కోట్ల జిఎస్‌టి వసూలైంది. గతేడాది తొలి ఐదు నెలలతో పోలిస్తే ఈ మొత్తం 33శాతం అధికం. ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుందని చెప్పడానికి ఈ అంకెలు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న పలు చర్యలు, ఆర్థికవ్యవస్థ పుంజుకోవడం, భారీస్థాయిలో జిఎస్‌టి వసూళ్లకు దోహదం చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

# డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులపై పెరిగిన టాక్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఇంధన ఎగుమతులపై విధిస్తున్న 'విండ్‌ఫాల్ ప్రాఫిట్ టాక్స్'ను ప్రభుత్వం వరుసగా నాలుగోసారి సవరించింది. లీటరు డీజిల్‌పై ఎగుమతి పన్నును రూ.7 నుంచి రూ.13.5కు పెంచింది. విమాన ఇంధనం ఎటిఎఫ్ ఎగుమతిపై రూ.2 నుంచి రూ.9కి సవరించింది. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న ప్రత్యేక పన్నును టన్నుపై రూ.13వేల నుంచి రూ.13,300కు పెంచింది. ఎగుమతులపై లాభాలు పెరిగిన కారణంగానే పన్నును సవరించామని ప్రభుత్వం తెలిపింది. అలాగే ఒపెక్ చమురు ఉత్పత్తి తగ్గించే అవకాశం ఉందన్న సంకేతాల నేపథ్యంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగే అవకాశం ఉందని, అందుకే దేశీయ చమురు ఉత్పత్తిపై కూడా పన్నును పెంచామని తెలిపింది. అంతర్జాతీయంగా పెరిగిన ధరల కారణంగా చమురు శుద్ధి కంపెనీలు పొందుతున్న లాభాల నుంచి ఆదాయం సమకూర్చుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం జులై 1న తొలిసారి విండ్‌ఫాల్ ప్రాఫిట్ పన్నును ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ధరలు దిగిరావడంతో ప్రతి 15 రోజుల కొకసారి సవరిస్తూ వస్తోంది.



గురువారం ఉదయంనాటికి అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 105 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలకు రోజంతా నష్టాలే

**ముంబై, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సెప్టెంబరు నెలను భారీ నష్టాలతో మొదలు పెట్టాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య భారీగా క్షీణించిన సూచీలు రోజంతా అదే తీరును కనబరచాయి. దీంతో గురువారం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. అయితే ఇన్వెస్టర్లలో వడ్డీరేట్ల పెంపు భయాలు, ద్రవ్యోల్బణం మార్కెట్లను వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో ఐరోపా, ఆసియా ప్రాంతంలో తయారీ కార్యకలాపాలు నెమ్మదించాయన్న నివేదికలు జత కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. ఏప్రిల్-జులై త్రైమాసికంలో వృద్ధిరేటు 16.5శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేయగా, అది 13.5 శాతానికి పరిమితమైంది. మరోవైపు ప్రముఖ రేటింగ్స్ సంస్థ మూడీస్ ఈయేడాది



భారత వృద్ధిరేటును 8.8శాతం నుంచి 7.7 శాతానికి సవరించింది. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 58,522.57 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 770.48 పాయింట్లు క్షీణించి 58,766.59 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 216.50 పాయింట్లు నష్టపోయి 17,542.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.58 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 90 |
| డ్రెస్డ్ | (Dressed) | 112 |
| విత్ స్కిన్ | (with skin) | 162 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 185 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.